ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

12-2-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 12, పేజీలు : 10+4 వెల : 8.00


25 వేలకు చేరిన భూకంపం మృతులు 5లో

పాత పద్ధతిలోనే అమెరికా వీసాల పునరుద్ధరణ

## 5 వైద్య కళాశాలలు



# అతి త్వరలోనే

## నెలాఖరులోగా అన్ని వసతులు పూర్తి

## మెడికల్ పిజి సీట్లు 1249కి పెంపు

## మరో 637 సీట్లకోసం ప్రయత్నం: సిఎం జగన్

**విజయవాడ,ఫిబ్రవరి11,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నూతనంగా నిర్మిస్తున్న 16 వైద్య కళాశాలల్లో అయిదు ఈ విద్యాసంవత్సరం నుంచే ప్రారంభమయ్యే విధంగా కార్యచరణను ప్రభుత్వం చేపట్టింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలకు అనుగుణంగా మచిలీపట్టణం, ఏలూరు, విజయనగరం,నంద్యాల, రాజమండ్రి ప్రాంతాల్లో కచ్చితంగా వైద్యకళాశాలల ప్రారంభానికి చర్యలు తీసుకుంటున్నారు. వైద్యమండలి నిబంధనలను అనుసరించి ఈ వైద్య కళాశాలల్లో కావాల్సిన అన్ని వసతులను ఈ నెలాఖరులోగా ఏర్పాటు చేసేందుకు ప్రణాళికయుతంగా వ్యవహరించాలని సిఎం జగన్ అధికారులను ఆదేశించారు. ఈ కళాశాలలన్నింటిలోను బోధనా సిబ్బందితో పాటుగా బోధనేతర సిబ్బంది, పారామెడికల్ సిబ్బందిని అధికారులకు సూచించారు. ఈ కళాశాలకు సంబంధించిన నిర్మాణపనులు, ఇతర సివిల్ వర్కులు మార్చిలోగా పూర్తి చేయాలని ఎపిఎంఎస్ ఇడిసి అధికారులను ముఖ్యమంత్రి జగన్ ఆదేశించారు. నూతన కళాశాలలకు సంబంధించి లైబ్రరీల నిర్మాణం,వాటికి కావాల్సిన ఫర్నిచర్, పుస్తకాలు, కళాశాలకు కావాల్సిన వైద్య పరికరాలు,వాటి కొనుగోలు వంటి ప్రతి అంశంలోను అధికారులు అప్రమత్తంగా ఉండాలని సిఎం జగన్ ఆదేశించారు. వైద్య కళాశాలల నిర్మాణ పనులకు సంబంధించి నిత్య సమీక్షలు,వీలును బట్టి క్షేత్రస్థాయిలో పర్యవేక్షణను సాగించాలని ముఖ్యమంత్రి జగన్ వైద్యఆరోగ్యశాఖా మంత్రి విడదల రజనికి సైతం ఆదేశాలు జారీ చేసారు.రాష్ట్రంలో 2019 నాటి వైద్య కళాశాలల్లో 911 పిజి సీట్లు ఉండేవన్నారు. ఇప్పుడు ఈ సీట్ల ≫2



ఢిల్లీ లిక్కర్ 'స్కాం'లో

# రాఘవ అరెస్టు

## ఎంపి మాగుంట తనయుడైన రాఘవరెడ్డికి 10 రోజుల ఇడి కస్టడీ

### రిమాండ్ రిపోర్టులో మరోసారి కవిత పేరును చేర్చిన ఇడి

### గోరంట్ల బుచ్చిబాబుకు రెండు వారాలు రిమాండ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో శనివారం నాడు మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించి వైఎస్సార్సీ ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి తనయుడు మాగుంట రాఘవ రెడ్డిని కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఇడి) అరెస్టు చేసింది. శుక్రవారం రాత్రి వరకు ఆయనను ఢిల్లీలో పలు అంశాలపై విచారించిన ఇడి అధికారులు శనివారం ఉదయం నాటకీయ పక్కీలో అరెస్టు చేశారు. అనంతరం ఇడి అధికారులు రాఘవ రెడ్డిని ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో హాజరు పరిచి ఈ కేసులో మరింత విచారణ చేసేందుకుగానూ పది రోజుల కస్టడీ కోరగా అందుకు న్యాయమూర్తి అంగీకరించారు. ఇదే సమయంలో ఈ కేసులో తెలంగాణ సిఎం కెసిఆర్ తనయ ఎంఎల్‌సి కవిత పేరును ఇడి ప్రస్తావించింది. రాఘవ రెడ్డి రిమాండు రిపోర్టులో కవిత పేరును ప్రస్తావించిన ఇడి అధికారులు ఆమె ప్రతినిధిగా అరుణ్ పిళ్లై వ్యవహరించాడని పేర్కొన్నారు. మరోవైపు రాఘవ రెడ్డి అరెస్టుతో లిక్కర్ స్కాం కేసులో అరెస్టుల పర్వం ఎపిని కూడా తాకింది. ఇప్పటి వరకు ఢిల్లీలో పాటు తెలంగాణ, పంజాబ్‌ల వరకే అరెస్టుల పర్వం వుండగా రాఘవ రెడ్డి అరెస్టుతో ఎపి కూడా ఈ జాబితాలో చేరింది. మరోవైపు ఇదే కేసులో మూడు రోజుల పాటు ఇడి కస్టడీలో వున్న హైదరాబాద్‌కు చెందిన చార్టెడ్ అకౌంటంట్ గోరంట్ల బుచ్చిబాబుకు ≫2





శనివారం హైదరాబాద్‌లో జరిగిన ఇ కార్‌రేస్ దృశ్యం. విజేత జీన్

# ఇ-రేస్‌లో విజేత 'జీన్'

## గంటకు 322 కి.మీ. వేగంతో దూసుకెళ్లిన రేసర్లు

## 'సాగర్' తీరాన గంటన్నరపాటు అత్యంత ఉత్కంఠ

## పెద్ద సంఖ్యలో హాజరైన రాజకీయ, సినీ, క్రీడారంగ ప్రముఖులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** వరల్డ్ ఛాంపియన్ షిప్ ఫార్ములా-ఈ రేస్‌లో భాగంగా సాగరతీరాన నిర్వహించినరేసు విజయవంతంగా ముగిశాయి. శనివారం మధ్యాహ్నం జరిగిన ఈ రేసులో ఎలక్ట్రిక్ కార్లు ఒకదానికి మించి మరొకటి పోటీపడ్డాయి.ఈ-రేస్ వరల్డ్ చాంపియన్‌షిప్ విజేతగా జీన్ ఎరిన్ వెర్గ్ నే నిలిచాడు. కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ ట్రోఫీని అందించి అభినందించారు. రెండోస్థానంలో నిక్ క్యాసిడీ, మూడో స్థానంలో సెబాస్టియన్ బ్యూమీ నిలిచారు.కాగా జీన్ ఎరిక్ ఇప్పటికే రెండుసార్లు ఫార్ములా-ఈ ఛాంపియన్ కావడం విశేషం. తాజా విజయంతో అతను మూడోసారి ఛాంపియన్‌గా అవతరించాడు. హైదరాబాద్ వేదికగా తొలిసారి జరిగిన రేసింగ్‌లో పాల్గొన్న ప్రపంచస్థాయి రేసర్లు అదరగొట్టారు. మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో ప్రారంభమైన రేసు గంటన్నర పాటు కొనసాగింది. గంటకు 322 కిలోమీటర్లవేగంతో రేసర్లు దూసుకెళ్లారు. భారత్‌లో తొలిసారి జరుగుతున్న రేసింగ్‌లో ప్రపంచస్థాయి రేసర్లు పాల్గొని అదరగొట్టారు.రేసింగ్‌లో తొలిసారి ప్రవేశపెట్టిన అత్యాధునిక జెన్ 3 కార్లతో రేసర్లు దుమ్ములేపారు. 2.8 కిలోమీటర్ల ట్రాక్‌పై 11 జట్లు, 22 మంది రేసర్లు కార్లను పరుగులు పెట్టించారు. 2013లతో భారత్‌లో ఫార్ములా-1 రేస్ ≫2

## కొత్త పన్ను విధానంతో మధ్యతరగతికి మేలు

### కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి11:** కొత్త ఆదాయపు పన్ను విధానంవల్ల మధ్య తరగతికి మేలు చేకూరుతుందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. చేతిలో డబ్బులు మిగిల్చే ఉద్దేశంతోనే తీసుకొచ్చినట్లు చెప్పారు. వ్యక్తులు ప్రభుత్వ పథకాల్లోనే పెట్టుబడి పెట్టాలని చెప్పడం లేదని, పెట్టుబడి విషయంలో వ్యక్తులకు స్వేచ్ఛ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు బడ్జెట్ అనంతరం ఆర్‌బిఐ బోర్డుతో నిర్వహించిన సమావేశం అనంతరం ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా అదానీ గ్రూప్ గురించి విలేకరులు ప్రశ్నించారు. భారత నియంత్రణ సంస్థల్లో అనుభవజ్ఞులైన వ్యక్తులు, నిపుణులు ఉన్నారని, ఎప్పటిలానే వాటిపని అవి చేస్తున్నాయని చెప్పారు. క్రిప్టో విషయంలో కామన్ ఫ్రేమ్‌వర్క్ రూపొందించేందుకు జి20 దేశాలతో చర్చిస్తున్నామని తెలిపారు. ధరల పెరుగుదల గురించి విలేకరులు లేవనెత్తిన ప్రశ్నలపై ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ సమాధానం ఇచ్చారు. ముడి చమురు ధరలు స్థిరంగా ఉంటే 2023,24లో ద్రవ్యోల్బణం 5.3 శాతానికి చేరనుందని అంచనావేశారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో బ్యారెల్ చమురు 95 డాలర్లు ఉంటుందని ఆర్‌బిఐ అంచనావేస్తోంది. రుణాలు, డిపాజిట్లపై వడ్డీరేట్లు అనేవి పోటీ మార్కెట్ నిర్ణయిస్తుందని చెప్పారు. ఇటీవలి బడ్జెట్‌లో కొత్త పన్ను విధానంలో రూ.3లక్షల వరకు ఎలాంటి పన్ను ఉండబోదని ప్రకటించింది. రూ.3,6లక్షలు ఆదాయంపై 5 శాతం, రూ.6,9 లక్షలపై 10 శాతం రూ.9,12 లక్షలపై 15 శాతం, రూ.12,15 లక్షలపై 20 శాతం రూ.15 లక్షలపై 30 శాతం పన్ను విధిస్తామని తెలిపింది.



గాయపడిన వారిని ఆసుపత్రికి తరలిస్తున్న దృశ్యం

# స్టీల్‌ప్లాంట్‌లో అగ్నిప్రమాదం

## 9మంది కార్మికులకు గాయాలు

## నలుగురి పరిస్థితి విషమం?

### సిఒ 37ఏ కన్వేయర్‌కు కింద ఉండే పుల్లీషెల్ విడిపోవడంతో చెలరేగిన మంటలు

**విశాఖ క్రైం - ప్రభాతవార్త :** విశాఖ ఉక్కు కర్మాగారంలో శనివారం అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో తొమ్మిదిమంది కార్మికులకు గాయాలయ్యాయి. స్టీల్‌ప్లాంట్ ఆర్‌ఎంహెచ్‌పిలో జరిగిన ప్రమాదంలో రెండు కన్వేయర్లు కొంతమేర దగ్ధమయ్యాయి. కార్మికుల నాయకుల సమాచారం మేరకు కర్మాగారంలోని సెంటర్ ప్లాంట్-2 విభాగానికి రా మెటీరియల్ సరఫరా చేస్తుండగా సీవో 37ఏ కన్వెయర్ కింద ఉండే పుల్లీషెల్ విడిపోవడంతో మంటలు చెలరేగాయి. ఈ మండల ఓఎస్ కన్వేయర్ -1 వరకు వ్యాపించాయి. ఈ సంఘటనలో సీవో 37 ఎ కన్వెయర్ సుమారు 80 మీటర్లు, ఓఎస్-1 కన్వేయర్ 40 మీటర్లు దగ్ధమైనట్లు తెలిసింది. ప్రమాదం జరిగిన వెంటనే సిఐఎస్ఎఫ్ సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకుని మంటలను అదుపు చేశారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు.
స్టీల్‌ప్లాంట్‌లో జరిగిన ప్రమాదంలో 9 మంది కార్మికులు గాయపడ్డారు. వీరిలో జె.జయకుమార్ (34), బి.ఈశ్వర్ నాయక్ (36) అనిల్ దహివాల్ (55), సూరిబాబు (36), సిహెచ్ అప్పలరాజు (37) కె. శ్రీను (34), పోతయ్య (44), బంగారయ్య (30)లు గాయపడ్డారు. వీరిలో ఒక డిజిఎం, ఒక సీనియర్ మేనేజర్, ఇద్దరు టెక్నీషియన్స్, 5 గురు కాంట్రాక్ట్ కార్మికులుగా వివిధ హోదాల్లో పనిచేస్తున్నారు. క్షతగాత్రులలో ఇద్దరు 80శాతం, ఇద్దరికి90శాతం, ఒకరికి 60శాతం గాయాలైనట్లు వైద్యులు పేర్కొన్నారు.

## 'కటాఫ్' తగ్గింపు కోసం

# కానిస్టేబుల్ అభ్యర్థుల నిరసన

## సిఎం నివాసం వద్దకు అనుమతి నిరాకరణ

## పోలీసుల అదుపులో పలువురు అభ్యర్థులు

**అమరావతి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త ప్రతినిధి:** గత నెల 22న జరిగిన ఆంధ్రప్రదేశ్ పోలీసు కానిస్టేబుల్ రిక్రూట్‌మెంట్‌లో పరీక్షలు అర్హత మార్కుల పర్సంటేజ్‌ను తగ్గంచాలని కోరుతూ శనివారం ఎపిఎస్‌ఎల్ పీఆర్బీ అభ్యర్థులు 'ఛలో విజయవాడ' సిఎం నివాసానికి కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఈ మేరకు అభ్యర్థులు నిరసన చేపట్టారు. దీంతో తాడేపల్లి సిఎం క్యాంపు కార్యాలయం, నివాసానికి వెళ్లే మార్గంలో భారీ భద్రత ఏర్పాటుచేశారు. ఈ మార్గంలో వాహనాల రాకపోకలపై తనిఖీలు చేపట్టారు. సిఎం జగన్ నివాసప్రాంతంలో పోలీసులు భారీగా మోహరించారు. అంతేకాకుండా పాతటోల్ గేట్, సిఎం క్యాంపు కార్యాలయం వెళ్లే మార్గాల్లో పోలీసులు తనిఖీలు చేపట్టిఆరు.. వివిధ జిల్లాల నుంచి సుమారు వెయ్యిమంది కానిస్టేబుల్ అభ్యర్థులు వస్తున్నారనే సమాచారం అందటంతో వీరిని తాడేపల్లికి చేరుకోకుండా పోలీసులు ఎక్కడికక్కడ అదుపులోకి తీసుకున్నారు.

**సిఎంకు చెప్పుకోనివ్వకుండా చేశారు: అభ్యర్థుల ఆవేదన**

ఈసందర్భంగా పలువురు అభ్యర్థులు మాట్లాడుతూ, రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం వచ్చిన మూడున్నరేళ్ల తర్వాత కానిస్టేబుల్స్ భర్తీ నోటిషికేషన్ జారీ చేసిందని దీంతో లక్షలాది మంది నిరుద్యోగ యువత ఎంతోఆశతో దరఖాస్తు చేసుకుని పరీక్షకలు హాజరైందన్నారు. పరీక్ష ప్రశ్నాప్రత్నం సివిల్స్‌స్థాయిలో ఉంటూ చాలా మందిని నిరాశకు గురిచేసిందన్నారు.
కానిస్టేబుల్ ప్రిలిమ్స్ పరీక్షలో కటాఫ్ మార్కులు తగ్గించాలనే డిమాండ్‌తో కొన్ని రోజులుగా నిరసన వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే అన్నారు. ప్రిలిమ్స్‌లో అర్హత సాధించని అభ్యర్థులకు 5 మార్కుల కలిపితే దాదాపు 30శాతం మంది అభ్యర్థులు ఫిట్నెస్ పరీక్షకు అర్హత సాధిస్తారని అన్నారు. రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్ విడుదల చేసిన 50 రోజులకే పరీక్ష నిర్వహించటం వల్ల చాలా మంది అర్హత సాధించాలేకపోయారని వాపోయారు.. తమ బాధలను సిఎంకు చెప్పి వినతి పత్రం అందించేందుకు వచ్చిన తమపై కేసులు నమోదు చేసి అన్యాయం అరెస్టు చేయటం దారుణమని అన్నారు.

# గ్లోబల్ సమ్మిట్‌కు రండి

## కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను ఆహ్వానించిన రాష్ట్ర మంత్రి బుగ్గన



గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్ కార్యక్రమానికి హాజరుకావాలని నిర్మలాసీతారామన్‌ను ఆహ్వానిస్తున్న బుగ్గన

**విజయవాడ,ఫిబ్రవరి11,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో జీఎస్టీ వృద్ధి రేటు పెరిగే దిశలో సహకరిస్తున్నందుకు కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌కు ఏపీ ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను బుగ్గన రాష్ట్రంలో వచ్చే నెల 3,4తేదిలో విశాఖలో జరిగే గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్ కార్యక్రమానికి హాజరుకావాలని శనివారం స్వయంగా ఆమె ఇంటికి వెళ్లికలుసుకుని ఆహ్వానించారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్రానికి పెట్టుబడులను ఆహ్వానించే దిశలో ఈ సమ్మిట్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంలో ఆర్థిక మంత్రి బుగ్గన నిర్మలాసీతారామన్‌తో పలు అంశాలపై చర్చించారు.పోలవరం ప్రాజెక్టుకు సవరించిన అంచనాను అనుసరించి నిధుల విడుదల చేయాలని కోరారు.రాష్ట్రానికి ఈ ప్రాజెక్టు జీవనది అని,ఇది త్వరగా నిర్దేశిత లక్ష్యానికి వీలుగా పూర్తి చేసేందుకు సహకరించాలని కోరారు. ఉత్తరభద్ర ప్రాజెక్టు వలన ఏపీకి కలిగే నష్టాలను వివరించారు.రాష్ట్రానికి మిగులు బడ్జెట్‌ను అనుసరించి రావాల్సిన నిధులు,పోలవరం రీఎంబర్సుమెంటు నిధులు విడుదల చేయడం వంటి తదితర అంశాలను బుగ్గన నిర్మలా సీతారామన్ వద్ద ప్రస్తావించారు.
రాష్ట్రానికి నైపుణ్యాభివృద్ధి కేంద్రం జాతీయ స్థాయిలో ఏర్పాటుకు సముఖతను తెలిపినందుకు కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్రానికి సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయించాలని కోరారు. ఆమె బుగ్గన విజ్ఞప్తికి సానుకూలరీతిలో స్పందించారు.నిర్మలా సీతారామన్‌ను బుగ్గన రాష్ట్ర ప్రభుత్వం తరపున సముచితరీతిన సత్కరించారు. కేంద్ర నైపుణ్యాభివృద్ధి శాఖా మంత్రి రాజీవ్ చంద్రశేఖర్‌ను బుగ్గన రాజేంద్రనాద్ స్వయంగా కలుసుకుని గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్ కార్యక్రమానికి హాజరుకావాలని ఆహ్వానించారు. సమ్మిట్ విజయవంతం కావడానికి అన్ని విధాలుగా సహకరించాలని విజ్ఞప్తి చేసారు.



## బిసిలకు జగన్ వెన్నుపోటు

### తెలుగుదేశం హయాంలోనే యాదవులకు సముచిత స్థానం

### ఉద్యోగులకు జీతాలు సైతం సకాలంలో ఇవ్వని ప్రభుత్వం: నారా లోకేష్ ధ్వజం

**చిత్తూరు, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బిసిలకు వెన్నుపోటు పొడిచారని జాతీయ తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ధ్వజమెత్తారు. యువగళం పాదయాత్రలో భాగంగా శనివారం జాతీయ తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఎస్ఆర్ పురం మండలం పుల్లూరు క్రాస్ వద్ద యాదవ సామాజిక వర్గ ప్రజలతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారాలోకేష్ మాట్లాడుతూ అధికారంలోకివస్తే అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తానని మాట ఇచ్చిన ముఖ్యమంత్రి పీఠం ఎక్కిన అనంతరం ఇచ్చిన మాటను విస్మరించాడని ధ్వజమెత్తారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో బీసీలకు ఆదరణ పథకం కింద పనిముట్లు పంపిణీ చేస్తే ఈ ≫2



తెలంగాణ మంత్రి కెటిఆర్ విజేతలను అభినందిస్తున్న దృశ్యం

# ఇ-రేస్‌లో విజేత 'జీన్'

≫జరిగింది. అయితే, మొదటిసారి జరుగుతున్న ఈ రేసింగ్‌కు హైదరాబాద్ వేదికవ్వడం విశేషం. దీంతో ఫార్ములా ఈ రేసుకు అతిథ్యమిచ్చిన 27వ నగరంగా హైదరాబాద్ నిలిచింది. భారత్ నుంచి మహీంద్ర రేసింగ్, టీసీఎస్ జాగ్వార్ బరిలోకి దిగారు. సాగరతీరాన జరిగిన ఫార్ములా ఈ రేసు చూసేందుకు పెద్ద సంఖ్యలో ప్రేక్షకులు సినీ ప్రముఖులు హాజరయ్యారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు కెటిఆర్,పువ్వాడ అజయ్‌కుమార్‌తో పాటు సినీ ప్రముఖులు రామ్‌చరణ్, నాగార్జున, నాగచైతన్య, అఖిల్, సిద్ధూ జొన్నలగడ్డ, ప్రముఖ క్రీడాకారులు సచిన్, చాహల్, ధావన్,పుల్లెల గోపిచంద్ తదితరులు ఫార్ములా ఈ రేసు వీక్షించారు. కాగా కార్ల వేగం ప్రేక్షకుల కేరింతలతో సాగరతీరం హోరెత్తిపోయింది.

**ఫార్ములా ఈ రేస్‌కు హాజరైన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి..**

నెక్లెస్ రోడ్‌లో జరిగిన ఫార్ములా ఈ రేస్‌కు కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈవీ వెహికల్స్ ఉత్పత్తి పెంచేందుకు భారత ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఫార్ములా ఈ రేస్ కార్యక్రమాల ద్వారా దేశ బ్రాండింగ్ టూరిజం పెరుగుతుందని చెప్పారు. ప్రపంచంలోనే అనేక దేశాలు గ్రీన్ ఎనర్జీకి షిఫ్ట్ అవుతున్నాయని వెల్లడించారు. పర్యావరణాన్ని కాపాడడం కోసం ప్రజలను మోటివేట్ చేయడానికి ఇలాంటి కార్యక్రమాలు చాలా ఉపయోగపడతాయని కిషన్‌రెడ్డి ఈ సందర్భంగా చెప్పారు. రాబోయే నాలుగైదు సంవత్సరాల్లో ఎలక్ట్రికల్ వెహికల్స్ వినియోగం భారీగా పెరుగుతుందని..భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు కూడా దేశవ్యాప్తంగా జరుగుతాయని ఆయన తెలిపారు.

**హైదరాబాద్‌లో ఈ రేస్ జరగడం చాలా గర్వంగా ఉంది: మంత్రి కెటిఆర్**

ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ ప్రపంచంలోనే ప్రతిష్టాత్మకమైన ఫార్ములా ఈ రేసు హైదరాబాద్ వేదికగా జరగడం ఆనందకరమని అన్నారు. నెక్లెస్ రోడ్డులో ఫార్ములా ఈకార్లు వేగంగా దూసుకుపోతుంటే చూడటానికి ఎంతో బాగుందన్నారు. ఈ కార్యక్రమంతో హైదరాబాద్‌కు అంతర్జాతీయ గుర్తింపు లభిస్తుందని ఆకాంక్షించారు. రేసు కారణంగా నగరవాసులకు కలుగుతున్న అసౌకర్యానికి మన్నించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం తర్వాత ఈ వెహికల్ అమ్మకాలు పెరుగుతాయని ఆశిస్తున్నామన్నారు. ఇటీవల ప్రవేశపెట్టిన మూడు డబుల్ డెక్కర్ బస్సుల సంఖ్యను రానున్న రోజుల్లో 30కి తీసుకెళ్లేలా చూస్తున్నామని కెటిఆర్ తెలిపారు.హైదరాబాద్‌లో ఈ రేస్ జరగడం చాలా గర్వంగా ఉందని ఐటీ శాఖ ముఖ్యకార్యదర్శి జయేశ్ రంజన్ తెలిపారు. రాబోయే నాలుగైదు ఏళ్లలో కూడా ఇక్కడ రేస్ జరిగేలా చూస్తామన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఈ రేస్ నిర్వహించేందుకు అన్ని విధాలుగా ఫెడరేషన్‌తో కలిసి పని చేసిందన్నారు. ఫార్ములా ఈ భారతదేశంలో నిర్వహించేందుకు ఆలోచించినప్పుడు ఆరు ప్రాంతాలను గుర్తించిందని తెలిపారు. మౌలిక వసతులు, సదుపాయాలు, ప్రభుత్వం నుంచి సహకారం, వాతావరణం, స్పాన్సర్లు ఇలా అన్ని విధాలుగా అనుకూలంగా ఉన్న హైదరాబాద్‌ను ఎంపిక చేశారని వివరించారు.

# అతి త్వరలోనే

≫ సంఖ్య ఏకంగా 1249కి పెంచుకున్నామన్నారు. ఇవన్నీ మనం పెట్టిన సంస్కరణ వలనే జరిగాయన్నారు.ఈ ఏడాది మరో 637 సీట్ల పెంపుదలకు ప్రయత్నం జరుగుతుందని తెలిపారు. దాదాపు 13వేల గ్రామీణ/పట్టణ ప్రాంత క్లినిక్‌లు అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు.ఈ విలేజీ/అర్బన్ క్లినిక్ ప్రతి ఇంటికి కూతవేటు దూరంలో ఉంటాయన్నారు.అవసరమైన అన్ని వైద్యపరీక్షలు జరుగుతాయన్నారు. 24గంటలు పాటు పనిచేసే ఈ క్లినిక్‌లో అత్యవసర మందులు అందుబాటులో ఉంటాయన్నారు.అత్యవసర సమయాల్లో సైతం ముందస్తు ప్రాథమిక వైద్యం లభించడమే కాకుండా ఇవి రిఫరల్ ఆస్పత్రులుగా ఉంటాయన్నారు.సమీప ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు (పిహెచ్‌సి) వైద్యులు నిరంతరం వీటిని పర్యవేక్షిస్తారన్నారు. ఆరోగ్యశ్రీలో మరింత సులువుగా వైద్య సేవలు పొందడం గురించి ఎక్కడిక్కడ సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలని సిఎం జగన్ అధికారులను ఆదేశించారు.ఆరోగ్యశ్రీ కింద చికిత్సల సంఖ్యను గణనీయంగా పెంచామన్నారు.ప్రభుత్వ ఆస్పత్రుల్లో జీఎంసీ, డబ్ల్యూహెచ్ఓ ప్రమాణాలున్న మందులు ఇస్తున్నామన్నారు.భారీ మార్పులను ఆశించి,దానికి అనుగుణంగా లక్ష్యాలు పెట్టుకున్నామన్నారు. అందుకే విద్య,వైద్య సహా కీలకరంగాలను అత్యంత సీరియస్‌గా తీసుకుంటున్నారు. అనుభవం. సమర్థత ఉన్న అధికారులకు ఆయా శాఖలను అప్పగించామన్నారు.

ఒక ముఖ్యమంత్రిగా తాను లక్ష్యాలను నిర్దేశిస్తానన్నారు. వాటిని సీరియస్‌గా తీసుకుని ఆ లక్ష్యాలను అందుకునేందుకు యజ్ఞంలా అధికారులు పనిచేయాలన్నారు. శాఖాధిపతులు వారి కింద పనిచేస్తున్న సిబ్బంది లక్ష్యాలను సవాళ్లుగా స్వీకరించాలన్నారు. ఆశించిన మార్పుల సాధనకు లక్ష్యాలు చేరుకోవడానికి అధికారులతో పాటు సిబ్బంది సీరియస్‌గా పనిచేయాలన్నారు.ఆస్పత్రుల్లో నాడు,నేడు కార్యక్రమం కింద మనం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా పూర్తి కావాలన్నారు. రూ.16000 కోట్లుతో చేపట్టిన ఈ పనులన్ని వేగవంతంగా ముందుకు సాగాలన్నారు. రాష్ట్రంలో విలేజీ క్లినిక్కులన్ని నిర్మాణం పూర్తి చేసుకుని అందుబాటులోకి రావాలన్నారు..వైఎస్సార్ హెల్త్ క్లినిక్కుల వైపు చూడగానే ఇది ఆస్పత్రి అనే భావన కలగాలన్నారు.ఈ క్లినిక్కులకు అవసరమైన నిధులన్నింటిని వెంటనే విడుదల చేయాలన్నారు.గతంలో ప్రభుత్వాస్పత్రుల్లో మందులు తీసుకోవాలంటే భయంగా ఉండేదని సిఎం జగన్ అన్నారు.అవి నాసిరకంగా ఉండేవన్నారు.గత ప్రభుత్వ హయంలో అన్ని తక్కువ రకం మందులు ఉండేవన్నారు. తమ ప్రభుత్వ హయంలో గుడ్ మాను ఫాక్చరింగ్ ప్రాక్టీస్ ప్రపంచ ఆరోగ్య సంస్ద ప్రమాణాలకు అనుగుణంగా ఖరీదైన మందులు అందుబాటులో ఉంచామన్నారు.నాకే కాదు,ప్రధాని స్థానంలో ఉన్న వారు సైతం మన ప్రభుత్వాస్పత్రికి వస్తే మంచి మందులు దొరుకుతాయని గర్వంగా చెబుతానన్నారు.ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రజలు ధైర్యంగా ప్రభుత్వాస్పత్రికి వెళ్ళవచ్చునన్నారు. ఇప్పుడున్న ఎన్ఈబీఎల్ ల్యాబులు నాలుగు నుంచి ఆరుకు పెంచామన్నారు,.మూడు ప్రాంతీయ డ్రగ్‌స్టోర్ల ఏర్పాటుకు నిధులు మంజూరు చేసామన్నారు. ప్రస్తుతం అవి నిర్మాణంలో ఉన్నాయన్నారు. ఆరోగ్యశ్రీ పరిధిలో అర్హులైన ప్రతి కుటుంబానికి ఆరోగ్యశ్రీ కార్డులను క్యూఆర్ కోడ్‌తో అందిస్తున్నామని సిఎం జగన్ తెలిపారు,అందులో ఆ వ్యక్తికి సంబంధించిన అన్ని రిపోర్టులు ఉంటాయన్నారు. కాబట్టి ఆస్పత్రులు వారి రిపోర్టులను ప్రత్యేకంగా తీసుకోవాల్సిన పనిలేదన్నారు.రాష్ట్రంలో 1.42 కోట్లు కుటుంబాలకుపైగా ఈ కార్డులు ఇస్తున్నామన్నారు. నాడు,నేడు పరిధిలో ఏరియా ఆస్పత్రులు, కమ్యూనిటి హెల్త్ సెంటరుల్లో పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. జాతీయ స్థాయి ప్రమాణాలతో ఆస్పత్రులను నడపాలన్నారు. దేశ చరిత్రలోనే ఒక విప్లవాత్మకమైన పథకంగా వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలులోకి తీసుకుని వచ్చామని ముఖ్యమంత్రి జగన్ తెలిపారు.

ఆరోగ్యశ్రీలో వైద్యం చేయించుకున్న రోగికి, వైద్యులు సూచించినంత కాలం రోజుకు రూ.225 చొప్పున,నెలకు రూ.అయిదువేలు గరిష్టంగా ప్రభుత్వం ఆర్థిక చేయూతను అందిస్తుందన్నారు. గతంలో ఎవ్వరికైనా చేయివిరిగితే భయం ఉండేదన్నారు.ఇప్పుడా భయంలేదన్నారు.జగనన్న మాతో ఉన్నాడు, ఆరోగ్యశ్రీ, ఆరోగ్య ఆసరాలో సాయం అందుతుందనే నమ్మకం ప్రజల్లో ఎర్పడిందన్నారు. తొమ్మిది రకాల దీర్ఘకాల వ్యాధులతో బాధపడే వారికి నెలకు రూ.మూడు నుంచి రూ.10వేలు ఆర్థిక చేయూతను అందిస్తున్నట్లు తెలిపారు.వైద్య ఆరోగ్య వసతులు విస్తృతంగా అందుబాటులోకి తీసుకుని రావడంతో పాటుగా వైద్య విద్యను అభివృద్ధి చేస్తున్నామన్నారు.మన పిల్లలకు వైద్యవిద్య అందుబాటులో ఉండాలన్నారు. వైద్యకళాశాలు, బోధనాస్పత్రుల వలన వైద్యసేవలు విస్తారంగా లభిస్తాయని తెలిపారు.



లక్నోలో జరిగిన అఖిలభారత వైశ్య మహాసమ్మేళన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో డా॥ గిరీష్ కుమార్ సంఘీని ఘనంగా సన్మానించిన దృశ్యం

# రాజకీయాల్లో వైశ్యులు కీలక పాత్ర పోషించాలి

## అగర్వాల్ శిక్షణ్ సంస్థాన్ జాతీయ అధ్యక్షుడు డా॥గిరీష్ కుమార్ సంఘీ

**లక్నో, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** రాజకీయాల్లో వైశ్యులు కీలక పాత్ర పోషించాలని, అన్ని రాజకీయ పార్టీలు వైశ్యులకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని మాజీ పార్లమెంటు సభ్యుడు, అగర్వాల్ శిక్షణ్ సంస్థాన్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ గిరీష్‌కుమార్ సంఘీ అన్నారు. లక్నో శనివారం జరిగిన అఖిల భారత వైశ్య మహా సమ్మేళన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో గిరీష్ కుమార్ సంఘీ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. వైశ్య సమాజం బలంగా ఉందని, సామాజిక ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించడంలో ముఖ్య పాత్రను వైశ్యులు పోషిస్తున్నారని ఆయన అన్నారు. రాజకీయాల్లో వైశ్య సమాజం ప్రత్యేక భాగస్వామ్యాన్ని కలిగి ఉండాలని ఆయన ఆశించారు. రాజకీయ పార్టీ వైశ్యులకు ప్రాధాన్యత కల్పిస్తూ ఎన్నికల్లో పోటీ చేయడానికి టికెట్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రాజకీయాల్లో పాల్గొన్నాలన్న ఆసక్తిఉన్న వైశ్యులు మహా సమ్మేళన్ రాష్ట్ర కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవవాలని కోరారు. ప్రభుత్వం కులగణన చేయాలనుకుంటే బ్రాహ్మణులు, క్షత్రియులు, శూద్రులు మిగిలిన వారు అందరు వైశ్యులుగు పరిగణించాలని ఆయన సూచించారు. మహాసమ్మేళనం జాతీయ ప్రధాన కార్యదర్శి గోపాల్‌మోర్ మాట్లాడుతూ సమాజ శ్రేయస్సులో వైశ్యులు ఎప్పుడూ ముందుంటారని అన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు సుధీర్ ఎస్ హల్వాషియా మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం గ్లోబల్ ఇన్వెస్టర్ల సదస్సు నిర్వహిస్తున్నామని, ఇందులో 33 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయని అన్నారు. వైశ్య సమాజం ఇందులో ముఖ్యమైన సహకారం ఉంటుందని అన్నారు.

ఈ సమావేశంలో మనీష్ అగర్వాల్‌ను లక్నో మెట్రో పాలిటన్ అధ్యక్షుడుగా. ఎక్తా అగర్వాల్‌ను మెట్రో పాలిటన్ మహిళా విభాగంఅధ్యక్షురాలిగా నియమించారు. ఓవర్ బ్రిడ్జి నామకరణం మహారాజా అగ్రసేన్ ఉపరిగామి సేతుగా నామకరణం చేయడం పట్ల అందరూ గిరీష్ సంఘీని అభినందించారు. ఈ సమావేశంలో మహా సమ్మేళన్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఉమేష్ అగర్వాల్, జాతీయ ఉపాధ్యక్షుడు నట్వర్ గోయల్, జాతీయ ప్రతినిధి గిరీష్ బన్సాల్, రీటా మిట్టల్, మాజీ డిజీపీ కేఎల్ గుప్తా. అజయ్ జైశ్వాల్, పుష్పలత అగర్వాల్, అరవింద్ విక్రమ్, రామ్‌కిశోర్ గుప్తా, కె.మనోజ్ జైశ్వాల్, విదూప్ అగ్రహారీ, అరుణ్ జైశ్వాల్, నరేందర్ గుప్తా, భరత్ భూషణ్ గుప్తా పాల్గొన్నారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:11/02/23

DAY - SINGAM SERIES Dr No:173
1st Prize Rs.100000/- 734272
2nd Prize Rs.7000/- 73888
3rd Prize Rs.3500/-
06547 28264 28824 56382 82506
82530 90483 93282 96253 99411
4th Prize Rs.200/-
0029 1425 1917 2091 3709 7312 7937
9060 9515 9986
5th Prize Rs.100/-
0853 1126 2370 2377 2476 2568 3580
5757 7983 9343
6th Prize Rs.50/-
0303 2452 3251 4946 6435 8185 9316
0345 2465 3298 5295 6456 8220 9352
0466 2579 3602 5336 6502 8246 9494
0886 2667 3685 5450 6612 8266 9498
1043 2876 3707 5583 6753 8284 9633
1066 2879 3913 5659 7396 8421 9724
1223 2892 3950 5783 7572 8572 9786
1475 2961 4104 6009 7629 8589 9806
1551 2967 4362 6044 7746 8714 9962
1642 3003 4418 6064 7779 8787 9993
1721 3033 4502 6072 7811 9002
1790 3041 4508 6158 7968 9027
2075 3059 4672 6178 8005 9146
2238 3065 4711 6183 8039 9171
2252 3236 4712 6332 8055 9220

DAY - KUIL SERIES Dr No:173
1st Prize Rs.100000/- 295364
2nd Prize Rs.7000/- 17200
3rd Prize Rs.3500/-
02262 02695 12742 13380 27919
30876 72809 83866 90623 94926
4th Prize Rs.200/-
0148 0888 3006 4418 7335 7769 8683
8798 8952 9761
5th Prize Rs.100/-
1684 1877 3203 5603 5672 6802 8727
8913 9264 9840
6th Prize Rs.50/-
0103 2215 3770 5634 7089 7872 9368
0363 2330 3879 5677 7132 7953 9411
0731 2468 3883 5692 7181 8063 9535
0891 2584 3890 5914 7189 8066 9603
0997 2629 3900 6054 7217 8274 9673
1088 2728 3942 6250 7281 8375 9746
1269 2750 4096 6304 7394 8601 9762
1336 2839 4125 6552 7421 8745 9779
1642 3029 4391 6781 7474 8832 9849
1677 3050 4484 6816 7491 8880 9893
1772 3189 4511 6930 7634 8963
2003 3287 4810 6946 7730 8989
2006 3436 5095 6998 7744 9133
2068 3511 5512 7050 7781 9140
2207 3657 5530 7065 7841 9210

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:11/02/23

DAY - ROSA SERIES Dr No:173
1st Prize Rs.100000/- 452689
2nd Prize Rs.7000/- 56831
3rd Prize Rs.3500/-
13851 15403 17491 18678 43168
43935 49809 64082 67231 69053
4th Prize Rs.200/-
1640 2423 2622 3825 4054 4967 4971
8760 8934 9364
5th Prize Rs.100/-
0012 0107 0653 2403 3826 5106 6262
6711 6745 8182
6th Prize Rs.50/-
0013 2067 3660 5140 6179 7423 8968
0124 2078 3838 5168 6335 7567 9021
0239 2100 3961 5191 6379 7685 9074
0392 2417 4062 5311 6381 7691 9278
0514 2449 4071 5379 6477 7978 9361
0686 2554 4194 5504 6543 8228 9510
0848 2707 4409 5510 6641 8414 9562
0915 2748 4471 5519 6690 8474 9590
1109 2922 4556 5534 6697 8662 9842
1248 3109 4662 5728 6862 8734 9857
1611 3118 4885 5816 6888 8756
1692 3457 4913 5825 6948 8824
1781 3500 4964 5948 6968 8896
1893 3597 4999 6082 7105 8908
2031 3606 5066 6120 7293 8924

DAY - DEAR SERIES Dr No:173
1st Prize Rs.100000/- 519437
2nd Prize Rs.7000/- 53561
3rd Prize Rs.3500/-
27713 42098 49467 54708 60246
63524 70588 70663 93352 98564
4th Prize Rs.200/-
1621 2355 3474 5224 5862 6177 6561
7316 7870 9062
5th Prize Rs.100/-
2456 3931 4447 5188 7205 7926 7981
8533 8829 9206
6th Prize Rs.50/-
0181 1054 2187 3928 5556 7888 9039
0206 1089 2221 4063 5608 7929 9072
0284 1099 2300 4115 5735 7968 9117
0323 1102 2473 4296 5857 7995 9144
0383 1106 2616 4311 5890 8011 9310
0413 1199 2657 4368 6340 8106 9445
0434 1393 2815 4408 6420 8124 9488
0474 1537 2857 4416 6465 8438 9762
0514 1585 2943 4567 6714 8439 9860
0520 1708 3185 4741 7075 8518 9872
0541 1710 3233 4753 7116 8549
0764 1926 3266 4759 7266 8707
0854 1934 3444 4858 7274 8827
0966 1964 3448 5023 7582 8836
1029 2010 3545 5048 7690 8858

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:11/02/23

DAY - THANGAM SERIES Dr No:173
1st Prize Rs.100000/- 322432
2nd Prize Rs.7000/- 69078
3rd Prize Rs.3500/-
07772 18314 24957 32117 40462
42859 45110 56719 59996 97077
4th Prize Rs.200/-
1642 2218 2760 2784 3203 5300 6042
6794 8367 8551
5th Prize Rs.100/-
0878 1411 2166 3155 4063 6117 6852
7445 7585 8992
6th Prize Rs.50/-
0188 1586 2693 3708 5104 7150 8555
0217 1707 2769 3835 5376 7169 8595
0225 1846 2943 3993 5386 7246 8685
0237 1896 2955 4059 5493 7267 8921
0271 1932 3005 4098 5806 7359 9437
0396 2029 3013 4115 5923 7377 9459
0504 2043 3095 4255 5968 7378 9466
0581 2139 3196 4293 5972 7460 9472
0845 2212 3242 4367 6062 7628 9760
1170 2213 3301 4489 6187 7995 9832
1199 2227 3388 4557 6614 8024
1282 2318 3402 4559 6754 8087
1297 2337 3596 4697 6897 8092
1457 2437 3623 4747 7034 8181
1512 2480 3672 4768 7051 8288

DAY - VAIRAM SERIES Dr No:32
1st Prize Rs.50000/- 158695
2nd Prize Rs.7000/- 35033
3rd Prize Rs.3500/-
01281 03354 05181 07500 18552
29679 34857 42085 76180 91764
4th Prize Rs.200/-
0570 1143 2964 4361 5435 6352 7355
8430 9193 9524
5th Prize Rs.100/-
2186 2356 4762 6239 6768 7616 8268
8471 9417 9475
6th Prize Rs.50/-
0044 1529 2412 3662 5296 7965 8872
0292 1588 2524 3801 5342 7971 9010
0385 1730 2596 3824 5527 7973 9012
0423 1860 2649 3879 5604 8070 9137
0513 1934 2852 4077 5889 8088 9275
0537 1973 2933 4145 6010 8270 9390
0601 2032 2958 4201 6032 8282 9457
0750 2048 2980 4213 6150 8342 9660
0799 2194 3070 4262 6298 8478 9873
0825 2226 3216 4338 6700 8571 9955
0954 2269 3228 4440 6701 8633
1098 2273 3480 4715 6809 8710
1261 2284 3515 4799 7231 8713
1263 2308 3521 5026 7723 8716
1308 2373 3529 5138 7819 8845

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:11/02/23

DAY - NALLANERAM SERIES Dr No:173
1st Prize Rs.50000/- 168906
2nd Prize Rs.7000/- 54357
3rd Prize Rs.3500/-
04198 10713 17763 19572 31406
36401 56976 79919 98100 99932
4th Prize Rs.200/-
0157 0399 1195 1364 2650 3796 5355
5500 7537 9816
5th Prize Rs.100/-
0555 1106 2391 3398 5490 5744 5856
6840 7849 9755
6th Prize Rs.50/-
0172 1660 2758 3867 5945 7496 8766
0264 1725 2903 3968 6163 7509 8803
0378 1750 2958 4084 6207 7584 8863
0484 1828 3048 4086 6212 7609 8880
0498 1834 3167 4179 6280 7641 8933
0530 1854 3187 4224 6290 7783 9002
0716 1981 3245 4356 6328 8073 9169
0745 2028 3296 4451 6887 8098 9600
0812 2276 3304 4514 6991 8221 9604
0835 2355 3322 4560 7029 8449 9690
1071 2441 3619 4789 7032 8543
1155 2468 3642 5051 7109 8564
1219 2552 3692 5150 7242 8632
1317 2623 3790 5683 7341 8707
1549 2655 3856 5701 7492 8732

DAY - MANI SERIES Dr No:32
1st Prize Rs.50000/- 692597
2nd Prize Rs.7000/- 97811
3rd Prize Rs.3500/-
30453 35694 41043 48611 48859
59407 63652 74040 81219 85102
4th Prize Rs.200/-
0016 0739 1061 1979 5431 5808 7503
8537 9106 9473
5th Prize Rs.100/-
0674 1312 1641 2107 4918 5151 6490
8675 9222 9740
6th Prize Rs.50/-
0101 1241 2274 3446 6206 7318 9066
0132 1273 2301 3686 6219 7500 9218
0259 1501 2328 3733 6243 7521 9256
0444 1518 2433 4339 6340 7638 9343
0446 1522 2461 4423 6394 7853 9450
0624 1587 2564 4864 6502 7915 9559
0628 1593 2644 4981 6596 7938 9660
0704 1602 2655 5180 6818 7951 9823
0705 1664 2736 5188 6822 8191 9862
0720 1714 2880 5243 6898 8265 9950
0915 1754 2983 5252 6972 8267
1048 1761 2993 5286 6989 8375
1084 1951 3093 5637 7160 8380
1160 2074 3122 5927 7248 8555
1163 2155 3151 6044 7265 8867

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:11/02/23

DAY - KUMARAN SERIES Dr No:173
1st Prize Rs.50000/- 635461
2nd Prize Rs.7000/- 56729
3rd Prize Rs.3500/-
00170 07463 27705 28235 41028
58576 73075 91218 93074 93738
4th Prize Rs.200/-
0978 2023 2855 3116 3546 4203 5140
5231 6112 7020
5th Prize Rs.100/-
0737 1531 2214 4139 5516 7089 8639
8827 8865 9895
6th Prize Rs.50/-
0099 1832 3098 4619 5840 7446 9107
0703 1858 3275 4694 5987 7503 9228
0730 2003 3427 4722 6114 7704 9325
0934 2007 3579 4796 6322 7759 9404
1004 2018 3671 4904 6438 7843 9610
1010 2250 3758 4982 6541 7881 9636
1233 2334 3762 5002 6615 8157 9653
1234 2336 3866 5018 6711 8446 9681
1327 2347 3873 5022 6725 8876 9835
1354 2371 4015 5166 6960 8970 9976
1358 2399 4102 5214 6988 9002
1380 2473 4179 5229 7121 9009
1492 2690 4300 5390 7268 9022
1523 2798 4537 5748 7298 9055
1740 2908 4606 5759 7303 9079

DAY - VISHNU SERIES Dr No:173
1st Prize Rs.50000/- 247367
2nd Prize Rs.7000/- 75487
3rd Prize Rs.3500/-
08496 18117 40443 44536 45357
50258 57874 73075 76851 90811
4th Prize Rs.200/-
0079 0340 1770 2197 2470 3943 5366
7867 8628 8828
5th Prize Rs.100/-
0762 2308 3647 5663 6447 6830 7311
7626 8042 9881
6th Prize Rs.50/-
0145 1876 3215 5275 6700 7846 9241
0457 1917 3217 5442 6874 7918 9467
0644 1952 3303 5753 6995 8188 9512
0755 2128 3462 5823 7087 8198 9548
0817 2142 3802 5860 7246 8231 9709
1144 2248 3897 5983 7250 8283 9732
1200 2384 3954 6067 7384 8334 9744
1231 2575 4320 6075 7459 8411 9866
1237 2638 4335 6418 7460 8482 9893
1460 2673 4470 6444 7485 8486 9923
1475 2777 4739 6457 7520 8573
1625 2836 4877 6470 7582 8620
1674 2966 4903 6505 7608 8705
1721 3099 4964 6534 7611 8807
1778 3141 5171 6594 7829 9217

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:11/02/23

SWARNALAXMI SERIES Dr No:173
1st Prize Rs.50000/- 187630
2nd Prize Rs.7000/- 43644
3rd Prize Rs.3500/-
19310 21804 32493 43178 54737
65397 76132 87325 87923 98404
4th Prize Rs.200/-
0642 1370 1844 2717 4030 4577 5780
6886 8292 9905
5th Prize Rs.100/-
1260 1751 3055 3207 4840 5208 6831
9564 9584 9608
6th Prize Rs.50/-
0030 1046 2616 4166 5408 7518 8681
0054 1170 2673 4251 5494 7664 8774
0234 1292 2778 4319 5526 7797 8820
0322 1294 2787 4334 5625 7798 8832
0531 1411 3070 4422 6208 7931 8912
0753 1436 3080 4600 6253 7945 9324
0784 1440 3097 4650 6411 8070 9493
0838 1493 3393 4678 6564 8099 9559
0879 1525 3636 4755 6612 8142 9757
0883 1696 3673 4766 6651 8506 9927
0936 1814 3681 5019 6694 8530
0959 1962 3773 5160 6696 8640
0963 2260 3795 5196 7050 8649
0966 2329 3847 5234 7063 8662
0968 2386 3970 5313 7376 8671

DAY - LION SERIES Dr No:32
1st Prize Rs.50000/- 386962
2nd Prize Rs.7000/- 64758
3rd Prize Rs.3500/-
18998 29275 31109 42555 53648
64239 75438 86746 97354 97885
4th Prize Rs.200/-
0336 1738 1864 1867 1917 3123 4069
7477 9231 9669
5th Prize Rs.100/-
0592 1404 1681 1952 3441 4756 5841
6570 7855 9545
6th Prize Rs.50/-
0007 2245 3217 4490 6055 7373 9011
0070 2253 3223 4493 6178 7535 9014
0365 2453 3294 4594 6230 7871 9144
0911 2489 3310 4792 6318 7882 9215
0975 2609 3510 4802 6613 8167 9319
1204 2656 3574 4840 6625 8429 9555
1252 2681 3615 4847 6631 8430 9613
1329 2752 3757 4945 6675 8437 9675
1378 2798 3843 4990 6827 8515 9752
1415 2866 3913 5202 6910 8612 9962
1518 2874 4122 5532 6957 8656
1762 2886 4152 5548 7074 8679
1967 2983 4193 5590 7281 8753
2151 3070 4430 5631 7283 8884
2202 3172 4454 5944 7324 8950

# వెన్నుపోటు

≫ ప్రభుత్వం ఆ పనిముట్లను నిలుపుదల చేసిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో బీసీలకు పంపిణీ చేయడానికి కొనుగోలు చేసిన ఆదరణ పనిముట్ల ప్రస్తుతం గోడౌన్లలో తుప్పు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. ప్రభుత్వ వైఖరీని ప్రశ్నిస్తున్న వారిపై సిఎం వైఎస్ జగన్ తప్పుడు కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. అధికారంలోకి వస్తే ప్రతి ఏడాది డిఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ పోస్టులను భర్తీచేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి మూడున్నర సంవత్సరాలు అయినా ఒక్క డిఎస్సీని సిఎం వైఎస్ జగన్ నిర్వహించలేదన్నారు. ఇకపై డిఎస్సీ నిర్వహిస్తారనే నమ్మకం సైతం లేదన్నారు. తెలుగుదేశం అధికారంలోకి వస్తే బిసీల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు అత్యధిక నామినేటెడ్ పదవులు కట్టబెడతామని ఆయన హామీ ఇచ్చారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉద్యోగులకు సకాలంలో జీతాలు సైతం ఇవ్వని పరిస్థితి నెలకొందన్నారు. ఈ నెల 10వ తేదీ పూర్తయినా ఉపాధ్యాయులకు జీతాలు ఇవ్వకపోవడంతో రోడ్డెక్కి ధర్నా చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ధ్వజమెత్తారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో జీతాల కోసం ఉద్యోగులు ఎవరైనా రోడ్డెక్కి ఆందోళన చేశారా! అని ఆయన ప్రశ్నించారు. తెలుగుదేశం అధికారంలోకి వస్తే ఇటు ప్రజా సంక్షేమంతో పాటు అటు ఉద్యోగుల సంక్షేమానికి సమాన ప్రాధాన్యత ఇస్తోందన్నారు. సిఎం వైఎస్ జగన్ రాయల సీమకు తీరని అన్యాయం చేశారన్నారు.

# రాఘవ అరెస్టు

≫ కోర్టు రెండు వారాల రిమాండు విధించింది.

ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఇడి దూకుడు మరింత పెరిగింది. గడచిన నాలుగు రోజుల్లో ముగ్గురిని అరెస్టు చేసిన ఇడి అధికారులు శనివారం నాడు ఎపికి చెందిన వైఎస్సార్సీ ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి కుమారుడు, వైఎస్సార్సీ నాయకుడు, మద్యం వ్యాపారి మాగుంట రాఘవ రెడ్డిని అనూహ్యంగా అరెస్టు చేశారు. ఈ స్కాంలో దక్షిణాది రాష్ట్రాల పాత్ర విషయంలో రాఘవ రెడ్డి పేరు కొంత కాలంగా వినిపిస్తుండడం తెలిసిందే. రాఘవ రెడ్డితో పాటు తెలంగాణ సిఎం కెసిఆర్ తనయ కవిత సహా మరికొందరి పేర్లు తెరపైకి వచ్చాయి. ఇందులో భాగంగా ఇప్పటికే కవిత వాంగ్మూలాన్ని సిబిఐ రికార్డు చేసింది. ఇదే సమయంలో ఇడి అధికారులు నాలుగు రోజుల వ్యవధిలో ముగ్గురిని అరెస్టు చేశారు. ఇందులో హైదరాబాద్‌కు చెందిన చార్టెడ్ అకౌంటంట్ గోరంట్ల బుచ్చిబాబు కూడా వుండడం విశేషం. బుచ్చిబాబు గతంలో కవిత వద్ద పిఎగా పనిచేశాడు. ఇదే సమయంలో శుక్రవారం నాడు ఢిల్లీలో మాగుంట రాఘవ రెడ్డిని రాత్రి వరకు విచారించిన ఈడీ అధికారులు లిక్కర్ స్కాంలో ఆయన నుంచి కొన్ని వివరాలు రాబట్టారు. రాఘవ రెడ్డిని విచారిస్తున్న సమయంలో దీని ప్రభావం ఎపి, తెలంగాణ నేతల్లో గుబులు రేకెత్తించింది. ముఖ్యంగా ఎపిలో మాగుంట కుటుంబ సభ్యులు కొంత ఆందోళన చెందారు. ఒక దశలో రాఘవ రెడ్డిని అరెస్టు చేయరని, విచారణ తరువాత వదిలేస్తారని భావించారు. అయితే అనూహ్యంగా శనివారం ఉదయం ఈడీ అధికారులు రాఘవ రెడ్డిని అరెస్టు చేసి, వెంటనే దీనిపై కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అనంతరం వేగంగా ఇతర ప్రక్రియను పూర్తిచేసి నేరుగా ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో హాజరు పరిచారు. అనంతరం రాఘవ రెడ్డిని పది రోజుల పాటు తమ కస్టడీకి ఇవ్వాలని, ఈ కేసులో ఆయన నుంచి మరింత సమాచారం రాబట్టాలని ఈడీ అధికారులు కోర్టుకు తెలిపారు. లిక్కర్ స్కాంలో దక్షిణాది రాష్ట్రాల నుంచి ఒక విడతగా అందిన వంద కోట్ల రూపాయల ముడుపులో రాఘవ రెడ్డి కీలకంగా వ్యవహరించారని ఇడి అధికారులు కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ఇదే కేసులో ఇప్పటికే అరబిందో డైరక్టర్ శరత్‌చంద్రా రెడ్డి, బినోయ్ బాబు, విజయ్ నాయర్, బోయినపల్లి అభిషేక్, సమీర్ మహేంద్రు, అమిత్ అరోరాలు అరెస్టయ్యారని ఈడీ అధికారులు కోర్టుకు తెలిపారు. ముఖ్యంగా శరత్‌చంద్రా రెడ్డితో రాఘవ రెడ్డికి మంచి సంబంధాలున్నాయని ఇడి అధికారులు వివరించారు. ఇదే సమయంలో ముడుపుల సమీకరణలో సమీర్ మహేంద్రు కీలకంగా వ్యవహరించాడని ఇడి అధికారులు కోర్టుకు వెల్లడించారు. ఇండో స్పిరిట్ కంపెనీలో రాఘవ రెడ్డికి భాగస్వామ్యం వుందని, ఇందులో నుంచి ఆయనకు వాటాలు అందుతున్నాయని ఇడి అధికారులు తెలిపారు. ఢిల్లీ మద్యం విధానంలో లబ్ధి పొందేందుకు అక్కడి పెద్దలకు ముడుపులు ఇచ్చారని, ఈ ముడుపులు హవాలా రూపంలో వెళ్లాయని ఇడి అధికారులు కోర్టుకు తెలిపారు. ఇప్పటికే దాఖలు చేసిన ఛార్జిషీట్లో ఈ వివరాలు వెల్లడించామని ఈడీ అధికారు లు కోర్టుకు తెలిపారు. ఇందులో 30 మంది సాక్షుల వాగ్మూలం వుందని, ఇంకా 30 కోట్ల రూపాయలకు సంబంధించిన వివరాలు తీసుకోవాల్సి వుందని కోర్టుకు ఈడీ తెలిపింది.

**రాఘవ రెడ్డి రిమాండు రిపోర్టులో కవిత పేరును ప్రస్తావించిన ఇడి**

ఇదిలావుండగా ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఇడి అధికారులు తెలంగాణ సిఎం కెసిఆర్ తనయ ఎంఎల్‌సి కవిత పేరును మరోమారు ప్రస్తావించింది. ఇంతకు ముందు ఒక సారి ఇదే కేసుకు సంబంధించిన ఛార్జిషీట్‌లో కవిత పేరును ఇడి ప్రస్తావించడం తెలిసిందే. ఈ కేసులో కవిత పాత్ర వుందని ఇదివరకే వెల్లడించిన ఈడీ ఇదే విషయా న్ని మరోమారు కోర్టు దృష్టికి తెచ్చింది. రాఘవ రెడ్డి రిమాండు రిపోర్టులోనూ ఇదే విషయాన్ని వెల్లడించిన ఈడీ అధికారులు కవిత ప్రతినిధిగా అరుణ్ పిళ్లై వ్యవహరించేవాడని ఇడి తెలిపింది. ఈ స్కాంలో కవిత పాత్ర వుందనికూడా ఇడి అధికారులు మరోసారి కోర్టుకు తెలిపారు. ఇదే సమయంలో రాఘవ రెడ్డి ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌ను కూడా పలుమార్లు కలిసి గోల్‌మాల్ వ్యవహారాలపై చర్చించినట్లు తమ వద్ద ఆధారాలు వున్నాయని ఈడీ అధికారులు కోర్టుకు తెలిపారు.

**ఇడికి అరెస్టు చేసే అధికారం లేదని వాదించిన రాఘవ రెడ్డి తరపు న్యాయవాది**

కాగా లిక్కర్ స్కాంలో అరెస్టయిన మాగుంట రాఘవ రెడ్డి తరపున వాదించిన ఆయన న్యాయవాది ఈ కేసులో తన క్లయింటును అన్యాయంగా అరెస్టు చేశారని వాదించారు. ఇడికి అరెస్టు చేసే అధికారం లేదని ఆయన వాదించారు. అరెస్టువివరాలు, రిమాండువివరాలు కూడా న్యాయవాదికి ఇవ్వలేదని, ఇదంతా కుట్రగా కనిపిస్తోందని ఆయన తెలిపారు. అయితే రాఘవ రెడ్డి తరపు న్యాయవాది వాదనలపు ఇడి న్యాయవాది తోసిపుచ్చారు. రాఘవ రెడ్డి అరెస్టుకు సంబంధించిన ఆయనకు ముందుగానే చెప్పామని, ఇందులో దేవ రహస్యం ఏమీ లేదని తెలిపారు. ఇదంతా చట్టం ప్రకారం జరుగుతున్న ప్రక్రియగా ఆయన అభివర్ణించారు. ఇరువర్గాల వాదనలు విన్న కోర్టు రాఘవ రెడ్డికి పది రోజుల ఇడి కస్టడీకి అనుమతించింది. అనంతరం ఇడి అధికారులు రాఘవ రెడ్డిన తమ కస్టడీలోకి తీసుకుని ఢిల్లీలోని తమ కార్యాలయానికి తరలించారు.

## వారం - వర్జ్యం

12-2-2023 ఆదివారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం
మాఘ మాసం, కృష్ణ పక్షం, కార్తి ధనిష్ఠ
సప్తమి తె.05-10; స్వాతి రా.10-32
వర్జ్యం తె.04-04 ల 05-38
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** స్త్రీలకు ఆరోగ్య సమస్యలుంటాయి. హోల్ సేల్ వ్యాపారులకు లాభదాయకం.

**వృషభం:** ఊహించని సంఘటనలు జరిగినా ధైర్యంతో ఎదుర్కొంటారు.

**మిథునం:** తీర్థ యాత్రలు చేయాలన్న ఆలోచనలు ఫలిస్తాయి. గృహ యోగం.

**కర్కాటకం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. ఆకస్మిక ప్రయాణ సూచన.

**సింహం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు.

**కన్య:** రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి బాగుంటుంది. కుటుంబ గౌరవం వృద్ధి.

**తుల:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. సామాన్య ధన లాభ సూచనలున్నాయి.

**వృశ్చికం:** విదేశీ ప్రయాణ ఆలోచనలు చేస్తాయి. బ్యాంకు రుణాలు మంజూరు.

**ధనుస్సు:** శత్రువులు మిత్రులవుతారు. విద్యార్థులకు శుభ యోగం. చర్చలు వాయిదా.

**మకరం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఉత్సాహంగా గడుస్తుంది.

**కుంభం:** శుభ కార్యాలకు హాజరవుతారు. చిరు వ్యాపారులకు పోటీ ఉంటుంది.

**మీనం:** వివాదాలు తీరుతాయి. ఎదురు చూస్తున్న ముఖ్య సమాచారం తెలుస్తుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# భోళాశంకరుని ఉత్సవాలు: ఊరంతా సంబరాలు



మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ముస్తాబౌతున్న దక్షిణ కైలాసం

## ఎటు చూసినా ముస్తాబులే!

## రేపటి నుంచి బ్రహ్మోత్సవాలు

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా ధార్మిక క్షేత్రంగా విరాలజిల్లుతుంది. ఇందులో దక్షిణ కైలాసంలో పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నాడు. 'భోళాశంకరునికి ఏటా మహాశివరాత్రి సందర్భంగా బ్రహ్మోత్సవాలు నిర్వహించటం ఆనవాయితి. ఈ ఉత్సవాలకు ఊరంతా సంబరాలు' జరుపుకొనుటకు సన్నాహాలు జరుగుతున్నాయి. పట్టణంలోనూ చుట్టుపక్కల గ్రామాల్లో ముస్తాబులే ముస్తాబులన్నట్లు మారింది. రెండేళ్లపాటు కరోనా కాటుతో మొక్కుబడిగా నిర్వహించిన కైలాసనాధుని ఉత్సవాలను ఈ ఏడాది అత్యంత వైభవంగా నిర్వహించుటకు పాలకులు నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపధ్యంలో రూ.4కోట్ల అంచనాబడ్జెట్‌తో ఏర్పాట్లు చేస్తున్నారు. పట్టణంలోని మూల మూలల్లోనూ, అనుబంధ ఆలయాల్లో విద్యుత్ దీపాల సంబరాలు కల్పిస్తున్నారు. ఈ నేపధ్యంలో ఇప్పటికే నాలుగుమాడ వీధుల్లో శివయ్యసంబరాలకు పందిళ్లు వెలిసినాయి.

**ఆకట్టుకుంటున్న విద్యుత్ దీపాల దేవుళ్లు**

శ్రీకాళహస్తి పట్టణంలో మహాశివరాత్రి ఉత్సవాలకు అంగరంగ వైభవంగా ముస్తాబైంది. ఆలయంలో విద్యుత్ దీపాలు ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా ఆలయంలో అడుగుపెట్టిన వెంటనే సంప్రదాయాలకు పెద్దపీట వేసినట్లు రూపుదిద్దుతున్నారు. ఇప్పటికే నెలరోజుల నుంచి ఆలయంలోపల విద్యుత్ దీపాలంకరణలకు ప్రాధాన్యతతో ముస్తాబులు చేసారు. ఆలయం అంతా రంగు రంగుల ముగ్గులు వేసారు. ఇక విద్యుత్ దీపాలంకరణలో చూడటానికి వేయి కళ్లు చాలవన్నట్లు మారింది. ఆలయంలో ఎటుచూసినా ముస్తాబులే ముస్తాబులు అన్నట్లు మారింది. ఇక బిక్షాల గాలిగోపురానికి అమర్చిన 'ఓం నమ:శివాయ'అనే నియాన్ లైటింగ్ ఇటు తేరువీధి, అటు బజారువీధులను పాల వెలుగుల్లా మార్చేసింది. కృష్ణారెడ్డి మండపం వద్ద బస్సులు దిగే భక్తులకు ఆలయం ఎక్కడో మార్గదర్శక సూచకంగా ఉంది. ఇక ప్రతి విద్యుత్ వెలుగుపై కాషాయం అకర్షణీయంగా మారింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సారి విద్యుత్ అలంకరణలకు ప్రాధాన్యత ఇచ్చారు. ఊరంతా పండగ అన్నట్లుమారింది. ఆలయం నుంచి ఇటు కుమారస్వామి కొండ వరకు స్వర్ణముఖి నదిపై ఉన్న వంతెనలపై నాలుగుమాడావీదుల్లో విద్యుత్ తోరణాలు పట్టణానికి ప్రత్యేకంగా ఉన్నాయి.

**నాయకులు, ఉభయదారులకు ఆహ్వానాలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో జరిగే బ్రహ్మోత్సవాలు గతం కన్నా భిన్నంగా జరుగుతున్నాయి. గతంలో పోస్టుల్లో అందే ఆహ్వానాలు ఈ సారి అన్ని వ్యక్తిగతంగా మారాయి. ముఖ్యమంత్రితో పాటు అందరు మంత్రులకు, దేవాదాయశాఖ అధికారులకు స్వయంగా శాసనసభ్యుడు బియ్యపు మధుసూధన రెడ్డి తన అనుచరులైన ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,సభ్యులచే పంపిణి చేసారు. రాష్ట్ర నలుమూలల్లో ఉన్న అతిధులకు ఆహ్వానాలు అందించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు రాష్ట్ర గవర్నర్‌కు కూడా అందించటం గమనించదగ్గ విషయం. ఇక ఉభయదారులకు ప్రత్యేకంగా వ్యక్తిగతంగా ధర్మకర్తల మండలి చైర్మెన్‌యే పది రోజులుగా గడప గడపకు వెళ్లి ఆహ్వానాలు అందించారు. దాంతో ఉభయదారులు ఎంతో సంతోష పడుతున్నారు. ఇక వచ్చిన అతిధులకు సుదర్శనం, సత్వర దర్శనం కోసం ఇప్పటికే నాలుగైదు సమావేశాలు జరిపి సిబ్బందికి దిశె దెశ నిర్దేశం కల్పించారు.

**సాంస్కృతిక వేదికకుప్రాధాన్యత:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాల్లో సాంస్కృతిక వేదికకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారు. 13రోజుల పాటు జరిగే ఉత్సవాలలో సంప్రదాయ కళాకారులకు వేదికపై అవకాశం కల్పించుటకు పాలకులు నిర్ణయించుకొని ప్రణాళిక రూపొందించారు. సుమారు 150 మంది యువ కళాకారులకు అవకాశం కల్పించారు. కనుమరుగౌతున్న కళలకు కళాకారులకు నటరాజు వేదికపై అవకాశం కల్పించారు. ఈ నెల 13 నుంచిబ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి.



## యేడాదికోసారి ధ్వజస్తంభానికి విశేష అభిషేకం

### కపిలేశ్వరుని బ్రహ్మోత్సవాలకు ధ్వజారోహణం

**తిరుమల,ఫిబ్రవరి 11ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతి దేవస్థానానికి అనుబంధంగా ఉన్న ప్రముఖశైవాలయం తిరుపతిలోని కపిలేశ్వర ఆలయంలో ధ్వజస్తంభానికి యేడాదిలో ఒకసారి మాత్రమే విశేష అభిషేకాదులు నిర్వహిస్తారు. కపిలేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు ఆరంభంగా శనివారం ఉదయం ఆలయంలో మొదట అర్చకులు శాస్త్రోక్తంగా ధ్వజపటం అధిరోహించారు. ఆ తరువాత ధ్వజస్తంభానికి అభిషేకం, బలి, నివేదన, దీపారాధన, ఉపచారాలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాలసందర్భంగా ఏడాదికోసారి ధ్వజారోహణం రోజునమాత్రమే ధ్వజస్తంభానికి విశేష అభిషేకం చేస్తారు. పెరుగు,పాలు, తేనె, చందనం ,విభూది, పన్నీరు, పలురకాల పండ్ల రసాలతో ధ్వజస్తంభానికి వేడుకగా అభిషేకం చేశారు.

దీపారాధనలో భాగంగా రథహారతి, నక్షత్రహారతి, సద్యజాతాధి దీపారాధన, కుంభహారతి నిర్వహించారు. ఆ తరువాత ఛత్రం, చామరాలు,అద్దం, సూర్యచంద్రులు, విసనకర్ర,ధ్వజంతో ఉపచారాలు చేశారు.

అలాగే రుగ్వేదం, యజుర్వేదం, సామ వేదం, అధర్వణ వేదాల్లోని మంత్రాలను పఠించారు. ఆలయ ప్రధాన అర్చకుడు మణిస్వామి, కంకణ భట్టార్ ఉదయస్వామి ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా జరిగిన ధ్వజారోహణం కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ దేవేంద్రబాబు, ఎఇఒ పార్ధసారధి, సూపరింటెండెంట్ భూపతి, ఆలయ ఇన్‌స్పెక్టర్లు బాలకృష్ణ, అధికారులు పాల్గొన్నారు.



## నిమిషాల్లో బుక్ అయిన అంగప్రదక్షిణ టోకెన్లు

### 23,250 టోకెన్లు అందుకున్న భక్తులు

**తిరుమల, ఫిబ్రవరి 11ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనాల్లో వేకువజామున అంగప్రదక్షిణకు భక్తుల నుంచి అనూహ్యస్పందన లభిస్తోంది. తమ మొక్కుబడుల్లో భాగంగానో, తమ కోరిన కోరికలు నెరవేరిందనో, కష్టాలు తొలగి పోయాయనో విశ్వాసంతో దేశవ్యాప్తంగా ఉన్న భక్తులు అంగప్రదక్షిణ మొక్కులు తీర్చుకుంటుంటారు. ఇదివరకు ఆఫ్‌లైన్‌లో తిరుమలలో రోజువారీగా జారీచేసే ఈ టోకెన్లను గత కొన్ని నెలలుగా టిటిడి ఆన్‌లైన్‌లోనే విడుదల చేస్తోంది. శనివారం ఉదయం 11గంటలకు విడుదల చేసిన ఈ అంగ ప్రదక్షిణ టోకెన్లు (ఈనెల 23నుండి 28వరకు, శుక్రవారం మినహాయించి),రానున్న మార్చినెలకు సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానం రోజుకు 750 టోకెన్లు లెక్కన 31రోజులకు 23,250 టోకెన్లు విడుదలచేసింది. ఈ టోకెన్లను కొద్ది నిమిషాల్లోనే భక్తులు బుక్‌చేసుకోవడం విశేషం. ముందుగానే ఈ నెల 23నుండి 28వరకు 24వ తేదీ మినహాయించి టోకెన్లు ఆన్‌లైన్‌లో విడుదల చేయడంతో భక్తులు అందుకున్నారు. ఆ తరువాత మార్చినెలకు సంబంధించి టోకెన్లను విడుదల చేశారు. ఇవన్నీ కూడా నిమిషాల్లోనే భక్తులు బుక్‌చేసుకోవడంతో అంగప్రదక్షిణకు భక్తుల నుంచి విశేష స్పందన కనిపిస్తోంది.



## విశేషంగా ఆకట్టుకుంటున్న బెజవాడ బుక్‌ఫెస్టివల్

**విజయవాడ, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త ప్రతినిధి:** నేటి తెలుగు తరానికి అర్థమయ్యే రీతిలో సనాతన భారతీయ వేదాంత జ్ఞానాన్ని తెలియజేసేలా మహనీయుల రచనలను పాఠకులు సులువుగా అర్థంచేసుకోవటానికి తెలుగు భాషల్లో శ్లోక తాత్పర్యంతో పుస్తకాలు ప్రచురించటం జరిగిందని పంచవటి స్పిరిట్యువల్ ఫౌండేషన్ కార్యదర్శి శ్రీరామూర్తి అన్నారు. విజయవాడలో జరుగుతున్న బుక్‌ఫెస్టివల్ పాఠకులను అలరిస్తోందని, ఇక్కడి స్టాల్157లో ఈపుస్తకాలు అందుబాటులో ఉన్నాయన్నారు.

కాగా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సత్యనారాయణ శర్మ వేదాంతం, యోగం, తంత్రం, జ్యోతిష్య శాస్త్రం, హోమియో వైద్యం, వీరవిద్యల్లో లబ్ద ప్రతిష్టులి ఆయన శ్రీవిద్యా రహస్యం, లలితా సహస్రనామ రహస్యార్ధ ప్రదీపిక, తారాస్తోత్రమ్, మహసారమ్, ఉపనిషత్తులు, మొదలైన పుస్తకాలు రాశారని తెలిపారు. 20,30 ఏళ్లకు ముందుగానే రాబోయే రోగం గురించి ఇపుడే హెచ్చరించగల శక్తి ఉన్న ఏకైక శాస్త్ర వైద్య జ్యోతిష్యమని, మొదటిసారిగా ఒక నూరు జాతకచక్రాల విశ్లేషణ చేసి, వైద్య జ్యోతిస్యం పుస్తకం ప్రచురించినట్లు ఆయన తెలిపారు. సాధనద్వారా అనుభవ జ్ఞానాన్ని పొంది జీవితాన్ని సార్థకం చేసుకునేందుకు దారి చూపించే పుస్తకాలు తాము ప్రచురించామని వెల్లడించారు.. మొత్తం 45 పుస్తకాలు ఈ-బుక్ రూపంలో లభిస్తాయని, అందులో 17 పుస్తకాలు ప్రింట్ బుక్ రూపంలో కూడ అందుబాటులోకి ఉన్నాయన్నారు.

## శ్రీగిరిలో వైభవంగా ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు



ప్రారంభ పూజలో పాల్గొన్న ఇఒ, చైర్మన్

**శ్రీశైలంప్రాజెక్టు, ఫిబ్రవరి11,ప్రభాతవార్త:** శ్రీశైలం మహపుణ్యక్షేత్రంలో నవాహ్నిక దీక్షతో పదకొండు రోజులపాటు జరగబోయే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు శనివారంనుండి వైభవంగా ప్రారంభంఅయ్యాయి. ఆలయ ప్రాంగణంలోని ఉత్సవ ప్రారంభ కార్యక్రమాలు ఆగమశాస్త్రానుసారం జరిపించబడ్డాయి. ఈప్రారంభ పూజలో ధర్మకర్తల మండలి ఆధ్యక్షులు రెడ్డివారి చక్రపాణిరెడ్డి దంపతులు,శ్రీశైలం దేవస్థానం ఇఒ ఎస్.లవన్న దంపతులు, ధర్మకర్తల మండలి సభ్యులు విజయలక్ష్మి, మదుసుదన్‌రెడ్డి, మాదవీలత తదితరలు పాల్గొన్నారు. ఉత్సవ నిర్వహణలో భాగంగా ముందుగా కార్యనిర్వహణాదికారి, స్థానాచార్యులు, అర్చకస్వాములు, వేదపండింతులు, అదికారులు సంప్రదాయబద్ధంగా ఆలయప్రాంగణములోని స్వామివార్ల యాగశాల ప్రవేశం చేసారు. ఆలయ ప్రవేశం చేసిన వెంటనే వేదపండింతులు చతుర్వేదపారాయణలు చేసి వేదస్వస్తి నిర్వహించారు. వేదపఠనం అయిన వెంటనే స్థానాచార్యులు(ఆధ్యాపకులు)వారు లోకక్షేమాన్నికాంక్షిస్తూ బ్రహ్మోత్సవ సంకల్పాన్ని పఠించారు. దినికే శివసంకల్పం అనిపేరు. ఈ సంకల్పంలో దేశం శాంతి సౌబాగ్యలతో విలసిల్లాలని,ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలుకురిసి దేశం పాడి పంటలతో తులతూగాలని, జనులందరికి ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాల మరణాలు రాకుండా ఉండాలని దేశ ప్రజలందరు సుఖశాంతులతో ఉండాలంటూ ఆలయ అర్చకులు,వేదపండింతులు సంకల్పం చేసారు. సంకల్పపఠనం తరువాత చండీశ్వరపూజ జరిపించబడింది. ఈబ్రహ్మోత్సవాలు సృష్టికర్త అయిన బ్రహ్మాదేవుని ఆధ్వర్యంలో క్షేత్రపాలకుడైన వీరభద్రస్వామి పర్యవేక్షణలో,శివపరివార దేవతలతో ఒకరైన చండీశ్వరుని నాయకత్వంలో నిర్వహించబడుతాయని చెప్పబడుతోంది. చండీశ్వరపూజ తరువాత కంకణాలకు (రక్షబంధనాలకు) శాస్త్రోక్తంగా పూజాదికాలు జరిపించబడ్డాయి. తరువాత ధర్మకర్తల మండలి ఆద్యక్షులు, కార్యనిర్వహణాదికారి వారు కంకణాన్ని ధరించారు.

తరువాత ఋత్విగ్వరణం నిర్వహించబడింది. బ్రహ్మోత్సవాలలో ఆయా వైదిక కార్యక్రమాలు నిర్వహించమని ఋత్వికులను ఆహ్వానిస్తూ వారికి దీక్షావస్త్రాలను అందజేసే కార్యక్రమానికే ఋత్విగ్వరణం అని పేరు. బ్రహ్మోత్సవాలలో మొదటి రోజు సాయంకాలంజరిగే ఈ ధ్వజారోహణకు ఎంతోప్రాముఖ్యత వుంది. ఆలయ ప్రాంగణంలో ప్రధాన ధ్వజస్థంభం మీదా పతాకావిస్కరణ చేయడమే ఈ ధ్వజారోహణ. ఈ కార్యక్రమంలో ఒక కొత్త వస్త్రం మీద పరమశివుని వాహనమైన నందీశ్వరుని చిత్రికరిస్తారు. దినికే నంది ధ్వజపటం అని పేరు. దీనిని ధ్వజస్తంభం మీదా కట్టేందుకు నూలుతో చేసిన ప్రత్యేక తాడును సిద్ధం చేస్తారు. తరువాత నందిధ్వజపటాన్ని ఊరేగింపుగా ధ్వజస్తంభం వద్దకు తెచ్చి చండీశ్వరస్వామి సమక్షంలో పూజాదికాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలోనే భేరీపూజ కూడా నిర్వహించబడింది. ఈ భేరీపూజలో డోలు వాధ్యానికి పూజదికాలు జరిగాయి. తరువాత నాదస్వరంపై ఆయా రాగాల అలాపనతో ఆయా దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తారు. చివరగా ధ్వజపటాన్ని ధ్వజస్తంభంపై ఎగురవేసారు. ధ్వజస్తంభం మీదా ఎగిరే ఈ నందిపతాకమే సకల దేవతలకు,యక్ష,గంధర్వ గుణాలకు ఆహ్వానం అన్నమాట. ఈ ఆహ్వానంతో విచ్చేసిన దేవతలకు నిర్ణీత స్థలాలు కేటాయించి, రోజూ పద్దతి ప్రకారంగా వారికి నివేదన సమర్పిస్తారు. బ్రహ్మోత్సవ సమయంలో దేవతలంతా క్షేత్రంలోనే వుంటూ ఉత్సవాన్ని తిలకిస్తారని ఆగమశాస్త్రాలు చెబుతున్నాయి.

## మహాశివరాత్రి ఉత్సవాలకు భారీ బందోబస్తు

### డిఎస్పీ ధర్మవరపు విశ్వనాథ్

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** పవిత్రపుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తి పట్టణంలోనిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలును అందరి సమన్వయంతో విజయంతం చేసేందుకు అన్ని చర్యలుతీసుకున్నామని శ్రీకాళహస్తి సబ్‌డివిజన్ డివైఎస్‌పి ధర్మవరపు.విశ్వనాథ్,అర్బన్ సిఐ అంజూయాదవ్ శనివారం తెలిపారు. ఈనెల 13 వతేదీ నుంచి 26వ తేదీ వరకు జరిగే ఉత్సవాల్లో భక్తుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వన్నట్లు తెలిపారు. అర్బన్ ఎస్‌పి పరమేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు భద్రతా సిబ్బంది నియమించుకున్నట్లు వెల్లడించారు. ఇందులో భాగంగా అడిషనల్ ఎస్‌పి ఒక్కరు, డిఎస్పీలు-1, సిఐలు-5, ఎస్‌ఐలు-8తో, ఎఎస్‌ఐలు-20మందితో పాటు సుమారు 700 మంది అదనపు సిబ్బందిని నియమించామన్నారు. వీరితో పాటు ఎన్‌సిసి, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు సేవలను కూడా ఉపయోగించుకుంటున్నామన్నారు. గత ఉత్సవాల్లో జరిగిన పొరపాట్లను, తప్పిదాలను సరిచేసుకుని పునరావృతం కాకుండా చూస్తామన్నారు. పాలకుల సూచనలతో వచ్చిన ప్రతి భక్తునికి భద్రత కల్పించటం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు భద్రతపై నిఘా ఉంచామని ఐదుచోట్ల డిఎఫ్‌ఎంఐ ట్యాగింగ్ చేయనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా చిన్నారులు తప్పిపోకుండా ఉండేందుకు వారికి ప్రత్యేకట్యాగ్‌లను చేతికి అమర్చుతామన్నారు. ఈ ఏడాది ప్రత్యేకంగా ఆలయంలోఎక్కడా గేట్లు తాళాలు లేని క్యూలైన్లను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఉత్సవాల్లో ప్రధానంగా మహాశివరాత్రి, లింగోద్భవం, రధోత్సవం, తెప్పోత్సవం, కళ్యాణోత్సవంలతో పాటు పల్లకీసేవల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూస్తామన్నారు. ఉత్సవాల సమయంలో ఆర్టీసి బస్సులను పట్టణంలోనికి అనుమతి లేదని ఆలయానికి వచ్చే భక్తులు పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేశామని ప్రతి వాహనంలోను డ్రైవర్ తప్పనిసరిగా ఉండాలన్నారు. రధోత్సవం, తెప్పోత్సవాల్లో డ్రోన్‌కెమెరాలను ఉపయోగించి భద్రతను పరిశీలించాలని ఎస్‌పి ఆదేశించారని ఈమేరకు వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే అన్ని శాఖల సమన్వయ సమావేశాన్ని ఏర్పాటుచేసుకున్నామని ముఖ్యంగా శివపార్వతుల కళ్యాణోత్సవ సమయంలో జరిగే బాల్యవివాహాలపై ప్రత్యేకదృష్టిసారించామన్నారు.

## మాతృభాష పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత

### కల్లూరి భాస్కరానికి బిఎస్‌ఆర్ కృష్ణ పురస్కారం



సీనియర్ జర్నలిస్ట్ కె. భాస్కరంను పురస్కారంతో సత్కరిస్తున్న ఇందిరాదత్ తదితరులు

**విజయవాడ,ఫిబ్రవరి11,ప్రభాతవార్తప్రతినిధి:** సామాజిక ప్రయోజితాంశాల్లో తెలుగు సంస్కృతి, కళా, సంప్రదాయాలు అత్యంత ప్రభావితమైనవని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. విశ్వజనీనమైన రీతిలో మృధురమైన భాషణకు ఆనవాలుగా తెలుగు నిలుస్తుందన్నారు. ప్రాచీనమైన మన భాష ఉన్నతమైన సాంస్కృతిక ఉజ్జీవతను కలిగి ఉందన్నారు. మాతృభాషను రక్షించుకోవడం, విస్తృత పర్చడం ప్రతి ఒక్కరు బాధ్యతగా స్వీకరించాలన్నారు. ప్రపంచ తెలుగు సమాఖ్య (చెన్నయి) విజయవాడ ప్రాంతీయ విభాగం ఆధ్వర్యంలో సిద్దార్ధ ఆడిటోరియంలో "సంస్కృతి,మన కళలు (తెలుగు సాంస్కృతిక వైభవం) సదస్సును నిర్వహించారు. సమాఖ్య ప్రపంచ శాఖ అధ్యక్షులు డాక్టర్ వివి ఎల్ ఇందిరా దత్తు అధ్యక్షతన జరిగిన ఈ సభలో ప్రముఖ పాత్రికేయులు,తెలుగుసమాఖ పూర్వ ప్రధాన కార్యదర్శి బిఎస్‌ఆర్ కృష్ణ స్మారక పురస్కారాన్ని ప్రసిద్ద పత్రికా రచయిత,సంపాదకులు కల్లూరి భాస్కరానికి ప్రధానం చేసారు.

తెలుగు కలలు జానపదాల్లోని విలువలు,మానవీయ సంబంధాలు, సంస్కారానికి అద్దంపడతాయని ఇందిరాదత్తు తన అధ్యక్షోపన్యాసంలో పేర్కొన్నారు. మాతృభాషలో భావవ్యక్తీకరణ అనిర్వచనీయంగా ఉంటుందన్నారు. తెలుగు భాషా పరిజ్ఞానం విశ్వవిజ్ఞానాన్ని అందిస్తొందన్నారు. మన సొంతమైన కళలు, సంస్కృతిలో లాలిత్యం, సౌందర్యంతో పాటుగా ఆహ్లాదం ఉంటుందన్నారు. తెలుగు భాషను మరవడం మంచికాదన్నారు. మాతృభాషలో పట్టు సాధించడ ద్వారానే ఇతర భాషలపైన మనకు అవగాహన కలుగుతుందన్నారు. తెలుగు పాత్రికేయ ప్రపంచంలో భాషాభ్యుదయానికి విశిష్ట కృషిచేసిన వారు బిఎస్‌ఆర్ కృష్ణ అన్నారు. ఆయన సంపాదకీయాలు వ్యవహారికంశ ప్రాధాన్యత్తో ఉండేవన్నారు. ఆయన పేరిట సమాఖ్య అందిస్తున్న పురస్కారాన్ని అందుకుంటున్న కల్లూరు భాస్కరం ప్రశంసనీయ సంపాదకులన్నారు. ఆయన వార్తరచనా విధానం, సంపాదకీయాల్లో వ్యక్తమైన అభిప్రాయాలు సమకాలీన వ్యవస్థ తీరు వివరించేవిగా ఉండేవన్నారు. లోక్‌సభ పూర్వపు సభ్యులు గోకరాజు గంగరాజు, ఆంధ్ర వాణిజ్య, పరిశ్రమల మండలి విజయవాడ శాఖ అధ్యక్షులు ఎం.రాజయ్య ముఖ్య,గౌరవ అతిధులుగా ఆహ్వానింపబడిన ఈ సదస్సులో దీప ప్రజ్వలన, ప్రార్ధన అనంతరం సమాఖ్య ప్రాంతీయ విభాగం అధ్యక్షుడు పాలడుగు లక్ష్మణరావు స్వాగతోపన్యాసం చేసారు. విద్యార్ధులకు ప్రపంచ తెలుగు సమాఖ్య, సిద్దార్ధ కళాపీఠం సంయుక్తంగా నిర్వహించిన పద్యపఠనం పోటీల్లో విజేతలకు ఈ కార్యక్రమంలో బహుమతులు అందజేసారు. బిఎస్‌ఆర్ కృష్ణ స్మారక పురస్కారాన్ని అందుకున్న కల్లూరి భాస్కరం తన స్పందనను సభలో తెలిపారు. తెలుగు భాషావైభవాన్ని ఆవిష్కరిస్తూ ఆటా, పాటా పేరిట తెలుగు భాషోద్యమం,జానపద చైతన్యగీతాలను రంగం ప్రజా సాంస్కృతిక వేదిక ఆర్.రాజేష్ బృందం గానం ఉత్తేజ పూరితంగా సాగింది. కళారత్న డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి రచన నత్య దర్శత్వంలో నర్తనశాల నృత్యరూపకం ప్రదర్శించారు.

## చంద్రబాబు ఎన్ని ప్రయత్నాలు చేసినా జగన్‌ను ఏమీ చేయలేరు

### మాజీమంత్రి పేర్ని నాని



**సచివాలయం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** చంద్రబాబు తెర వెనుక ఎన్ని ప్రయత్నాలు చేసినా జగన్ మోహన్ రెడ్డిని ఎదుర్కొవడం ఆయన తరం కాదని మాజీ మంత్రి పేర్ని వెంకటరామయ్య అన్నారు. వైఎస్ వివేకా నందరెడ్డి హత్య కేసుకు సంబంధించి అధికారంలో ఉన్న చంద్రబాబు ఇందుకు బాధ్యులపై చర్యలు తీసుకోలేకపోయాడో తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. వెన్నుపోటు రాజకీయాలు తప్ప ధైర్యంగా ఎదుర్కొనే సత్తాలేని ఓ పిరికి రాజకీయ నేతగా ఆయనపై ఆరోపణలు గుప్పించారు. 2019 ఎన్నికలకు ముందు జరిగిన ఈ హత్య జరిగినా ముఖ్యమంత్రిగా ఉండి ఆయన ప్రధాన సన్నిహితుడు ఇంటిలిజెన్స్ డిజిపిగా ఉన్నప్పటికీ కేసును పక్కదారి పట్టే విషయంలో వారే ప్రణాళిక రూపొందించే అవకాశాలు లేకపోలేదన్నారు. రాష్ట్రం అంతా వివేకా హత్యపై పలు ఆరోపణలు చేస్తున్న సందర్భంలో ప్రజలు ఈ విషయాలపై ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని కేసు నీరుగార్చే విషయంలో అప్పటి టిడిపి ప్రభుత్వం ఎందుకు సహకారం అందించిందో ప్రజలకు వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.

సుదీర్ఘ రాజకీయ అనుభవంఉన్న నేతగా చెప్పుకోవడం తప్ప కేసు పురోగతిపై ఆయన సీఎంగా ఉండగా ఏమి సాధించారో జరిగిన పరిణామాలు చూస్తే అర్థం అవుతుందన్నారు. అధికారంలో ఉండగా ఎందరో ప్రముఖ రాజకీయ నేతలు మరణించిన సందర్భాల్లో ప్రధానంగా చంద్రబాబు పేరు మాత్రమే ప్రస్తావనకు వచ్చిన ఘటనలు కోకొల్లలు ఉన్నాయన్నారు. విషపు రాతలతో చంద్రబాబు ఓ పుస్తకం అచ్చు వేయించాడని.. దానిపై తన పేరుగా కూడా వేసుకోలేని పిరికి రాజకీయ నేత చంద్రబాబు అన్నారు.

## ఉద్యోగుల ఆరోగ్యంతోనే మంచి సేవలు

### జీవనశైలి రుగ్మతలపై టిటిడి అవగాహన కార్యక్రమం


**తిరుమల,ఫిబ్రవరి 11ప్రభాతవార్తప్రతినిధి:** నిత్యం లక్షమందివరకు దేవదేవుడు ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ వస్తున్న భక్తులకు ఇతోధికంగా సేవలందిస్తున్న టిటిడి ఉద్యోగులు ఆరోగ్యంగా ఉంటేనే సంస్థకు కూడా మంచి సేవలు అందించగలుగుతారని టిటిడి ఇఒ ఏవిధర్మారెడ్డి ఉద్ఘాటించారు. జీవనవిధానంలో ఎదురయ్యే ఆరోగ్య ఇబ్బందులును గుర్తించి వాటిపట్ల అవగాహన కల్పించుకుంటేనే, జబ్బుల నుండి రక్షణ కల్పించుకోవచ్చని తెలిపారు. టిటిడి ఉద్యోగులకు జీవనశైలి రుగత్మలపై మూడురోజుల అవగాహన కార్యక్రమం శనివారం తిరుపతి మహతి ఆడిటోరియంలో ప్రారంభమైంది. ముఖ్యఅతిధిగా ఇఒ ధర్మారెడ్డి పాల్గొని ఉద్యోగులనుద్దేశించి మాట్లాడారు. స్థూలకాలయం వల్ల షుగర్, గుండెసమస్యలు ఎక్కువగా వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రోజుకు 8గంటల నిద్ర,ఆరోగ్యకరమైన ఆహారం, వ్యాయామం, యోగా, ధ్యానం లాంటి అలవాట్లతో ఇలాంటి వ్యాధులు రాకుండా నివారించవచ్చన్నారు. జబ్బులు లక్షణాలు కనిపించిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని ఆయన సూచించారు. శ్వేత ఆధ్వర్యంలో ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని టిటిడి జెఇఒ సదాభార్గవి,శ్వేత డైరెక్టర్ ప్రశాంతిని ఇఒ ధర్మారెడ్డి అభినందించారు. ఇంకా తొలిరోజు కార్యక్రమంలో జీవనశైలి రుగత్మలపై ముద్రించిన పాకెట్ పుస్తకాన్ని ఇఒ ధర్మారెడ్డి, జెఇఒ సదాభార్గవి, స్విమ్స్‌డైరెక్టర్ డాక్టర్ భూమా వెంగమ్మ, పద్మావతి చిన్నపిల్లల వైద్యశాల డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథరెడ్డి ,ఉద్యోగులు పాల్గొన్నారు. అత్యధిక షుగర్‌లెవల్స్‌తో బాధపడుతున్న ఉద్యోగులకు కిట్స్ పంపిణీ చేశారు.

## శ్రీశైలం అన్నదానంలో పేలిన స్టీం బాయిలర్

**శ్రీశైలంప్రాజెక్టు, ఫిబ్రవరి 11,ప్రభాతవార్త:** శ్రీశైలం నిత్యఅన్నదాన మందిరంలో అన్నం వండే సమయంలో ప్రమాదవశాత్తు స్టీం బాయిలర్ పేలడం జరిగింది. పేలుడు దాటికి అన్నదానం భవనంలో భక్తులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. బ్రహ్మోత్సవాలకు విజయవాడ నుంచి శ్రీశైలానికి వంట వండేందుకు వచ్చారు. అయితే ఈ సంఘటనలో మొత్తం ఏడు మందికి గాయాలయ్యాయి. పేలుడు దాటికి పైకప్పు రేకులు చెల్లా చెదురయ్యాయి. ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. గాయాలపాలైన వారిని దేవస్థానం వైద్యశాలకు తరలించారు. సంఘటన స్థలికి దేవస్థానం ఆదికారులు చేరుకోని వివరాలు సేకరిస్తున్నారు. అన్నదానం పరికరాలను పర్యవేక్షించేందుకు ఓక ఎఇ స్థాయి ఆదికారి ఉన్నట్లు సమాచారం. ఇటువంటి సంఘటన జరగడం ఇది రెండవ సారి. పర్యవేక్షణ లోపంవల్లే ఈ సంఘటన చోటు చేసుకున్నట్లు సమాచారం. ఈ సంఘటనపై స్టీం బాయిలర్‌కు సంబంధించిన నిపుణులు రావడం జరుగుతుందని సమాచారం. పేలుడు జరిగిన దానిపై జిల్లా సర్వోన్నతాదికారి, జిల్లా ఏస్పిలు పర్యవేక్షించనున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇటువంటి సంఘటన జరగడంపై ఎవ్వరి నిర్లక్ష్యం వల్ల జరిగిందనేది వెలుగు చూడాల్సి ఉంది.

## 3 రాజధానులను ప్రజలు నమ్మేస్థితిలో లేరు

### అమరావతి రాజధానిగా ఉంటుందని సిఎం ప్రకటన చేయాలి: సిపిఐ రాష్ట్ర కార్యదర్శి నారాయణ లేఖ



**అమరావతి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపికి అమరావతి రాజధానిగా కొనసాగుతుందని సిఎం వైఎస్ జగన్ స్పష్టమైన ప్రకటన చేయాలని రాష్ట్ర సిపిఐ కార్యదర్శి కె.నారాయణ పేర్కొన్నారు. ఈమేరకు శనివారం ఆయన సిఎం వైఎస్ జగన్‌కు లేఖ రాశారు.. ఎపి రాజధాని అమరావతి అని పార్లమెంట్ సాక్షిగా కేంద్రం పలుమార్లు స్పష్టం చేసిందని పేర్కొన్నారు. నాడు మీరు ప్రతిపక్షనేతగా ఉన్నపుడు అమరావతిని రాజధానిగా అంగీకరించారని అని గుర్తుచేశారు.. ఎపి హైకోర్టు కూడ అమరావతినే రాజధానిగా అభివృద్ధి చేయాలని తీర్పునిచ్చిందని లేఖలోపేర్కొన్నారు. అంతేకాకుండా, 3 రాజధానుల బిల్లు రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకున్న విషయంవిదితమే అని పేర్కొన్నారు. ప్రతి నెలా ఒకటో తేదీకి ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని ప్రభుత్వం 3 రాజధానులంటే ప్రజలు నమ్మేస్థితిలో లేరని లేఖలో పేర్కొన్నాను.. రాజధాని అమరావతి విషయంలో ఇకకైనా వివాదాలకు స్వస్తి పలకాలని నారాయణ సిఎం జగన్‌కు రాసిన లేఖలోపేర్కొన్నారు.

# హైదరాబాద్ పరిధిలో ట్రాఫిక్ కష్టాలు తీరెదెన్నడు?

**డి.మురళీధర్ అమర్‌నాథ్**

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ట్రాఫిక్ కష్టాలు నానాటికి పెరుగుతున్నాయి. హైదరాబాద్ మహానగరంఅంతర్జాతీయ నగరంగా రూపాంతరం చెందినవేళ అందుకు అ నుగుణంగా రోడ్ల విస్తీర్ణం, మౌలికవసతులు లేకపోవడం, ట్రాఫిక్ వ్యవస్థ బలహీనంగా వుండడం వెరసి జంటనగరాలు, శివార్లలో వాహనదారులు నిత్యం ఏదోఒక చోట నరకం అనుభవిస్తున్నారు.ట్రాఫిక్ నిబంధనల అమలుకు సర్కారు శ్రద్ధ చూపుతుండడం సరైనదే అయినా పెరిగిన వాహనాలకు అనుగుణంగా రహదారుల విస్తరణ లేకపోవడం, వున్న రోడ్లలో అనేకచోట్ల అధ్వానంగా వుండడం, సిగ్నల్స్‌ను ఆధునీకరించకపోవడం, పార్కింగ్ వ్యవస్థను చక్కదిద్దకపోవడం,రోడ్డు ఇంజనీరింగ్‌ను పటిష్టపరచకపోవడం వంటి అంశాలు వాహనదారుల పాలిట శాపంగా మారాయి. ఇదే సమయంలో సర్కారీ విభాగాలు రోడ్లపై ఇష్టారాజ్యంగా తవ్వకాలు చేస్తుండడం, ఎక్కడపడితే అక్కడ నిర్మాణ సామాగ్రి పడవేస్తుండడంతో వాహనదారుల కష్టాలు అన్నీఇన్నీ కావు. మరోవైపు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వాహనాల సంఖ్య కోటి దాటగా ఇతర ప్రాంతాల నుంచి రాకపోకలు సాగించే వాహనాలను కలుపుకుంటే వీటి సంఖ్యమరో 30లక్షల వరకు వుంటుంది. వాహనాల విస్ఫోటనానికి సరిపడే విధంగా ఆయా ప్రాంతాలలో పార్కింగ్ వ్యవస్థలేకపోవడంతో ప్రధాన రహదారులతో పాటు చిన్నా చితక రోడ్లపైనా ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలపాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక అనేక అంశాలలో హైదరాబాద్ దేశంలోనే మొదటి స్థానంలో వున్నప్పటికీ ట్రాఫిక్ అంశం వచ్చే సరికి పరిస్థితి దీనికి భిన్నంగా వుందని చెప్పాలి.ఓవైపు హైదరాబాద్ నగరంలో వాహనాల రద్దీ రోజురోజుకు ఎక్కువవుతుండగా రోడ్ల స్థితిగతులు దారుణంగా వున్నా ఈవిషయాన్ని రవాణా, పోలీసు విభాగాలతో పాటు ఏ సర్కారీ విభాగం కూడా పట్టించుకున్న పాపానపోలేదని ఆయా ప్రాంతాల ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులు చెబుతున్నాయి. జంట నగరాలలోని ఐదు అత్యంత రద్దీ మార్గాలుగా గుర్తింపు పొందిన చార్మినార్ నుంచి అఫ్జల్‌గంజ్, కోఠి, ఆర్టీసీక్రాస్ రోడ్ మీదుగా సికింద్రాబాద్ వైపు వెళ్లేమార్గం, చార్మినార్ నుంచి అఫ్జల్‌గంజ్, మోజంజాహీ మార్కెట్, ఖైరతాబాద్,సనత్‌నగర్ వైపు గల మార్గం, ఎల్బీనగర్ నుంచి దిల్‌సుక్‌నగర్, కోఠి మీదుగా సికింద్రాబాద్ వెళ్లే మార్గం, సికింద్రాబాద్ నుంచి బోయిన్‌పల్లి మీదుగా బాలానగర్ వెళ్లే మార్గం, సికింద్రాబాద్ నుంచి బేగంపేట్, పంజాగుట్ట మీదుగా జూబ్లీహిల్స్ వెళ్లే మార్గంలో రహదారుల దుస్థితి గురించి ఎంత చెప్పినా తక్కువేనని అనాలి. మెట్రో రైలు ప్రాజెక్టు పుణ్యమాని ఈ ప్రాంతాలలోని రహదారులపై ట్రాఫిక్ రద్దీ కొద్దిమేర తగ్గినా కొత్త వాహనాల సంఖ్య పెరిగిపోతుండడం వల్ల సమస్య మళ్లీ మొదటికి రాసాగింది.



ఇక జంటనగరాలతో పాటు శివార్లలోని రెండు కమిషనరేట్ల పరిధుల్లో ట్రాఫిక్ సిగ్నల్స్ మారిన పరిస్థితులకు అనుగుణంగా ఆధునీకరించకపోవడంతో వాహనదారులకు నిత్యం నరకం తప్పడం లేదు. కొన్నిసార్లు సెకన్‌లో పదవవంతు తేడాతో జరిమానాలకు గురవుతున్న ఉదంతాలు కూడా వున్నాయి. ఈ క్రమంలోనే చాలామంది జరిమానాలకు లోనవుతున్నారు.కొన్నిసార్లు ఒక వాహనానికి బదులు మరో వాహనం జరిమానాకు గురైన ఉదంతం కూడా వెలుగుచూడడం గమనార్హం. ఇదే సమయంలో చాలా సిగ్నళ్ల వద్ద కుడి,ఎడవ వైపుకు వెళ్లేందుకు ఐదు నుంచి పది సెకన్ల సమయం మాత్రమే వుండడం కూడా వాహనదారులకు సంకటంగా మారింది. ఈ సమస్య నుంచి బయట పడేందుకు అనేకచోట్ల సిగ్నళ్లను తొలగించి యు టర్న్‌లు ఏర్పాటుచేశారు. యు టర్న్‌ల ఏర్పాటు మంచిదే అయినా వీటిని సరైనవిధంగా అమలుచేసే వారు లేకపోవడంతో కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడిందన్న చందానా మారింది. యుటర్న్‌ల వద్ద అనేకచోట్ల తోపుడు బళ్లు, చిరు వ్యాపారులు తిష్ట వేయడం, ఆటోలు ఇష్టానుసారంగా నిలిచి వుండడంతో ఇక్కడ వాహనాలు మళ్లేందుకు చాలా కష్టంగా మారుతోంది. ముఖ్యంగా ఆర్టీసీ బస్సులతో పాటు ప్రైవేటు బస్సులు, భారీ వాహనాలు రోడ్లఆక్రమణ కారణంగా మళ్లలేకపోతున్నాయి. దీనివల్ల అనేక యుటర్న్‌ల వద్ద నిత్యం ట్రాఫిక్ జామ్‌లు తప్పడం లేదు. దీనిపై పోలీసులతో పాటు బల్దియా అధికారులకు నిత్యంఫిర్యాదులు అందుతున్నా వాటిపై ఎవరూ దృష్టి సారించడం లేదు. ఇదే సమయంలో ఉదయం ఏడు గంటల సమయంలో రాత్రి 11 గంటలు దాటిన తరువాత ట్రాఫిక్ రద్దీ తక్కువగా వున్నవేళ అనేకచోట్ల వాహనదారులకు సిగ్నళ్లు ఇబ్బందులు కలిగిస్తున్నాయి.ఈ సమయంలో ఎక్కడపడితే అక్కడ ఎరుపు సిగ్నళ్లు కనిపిస్తుండడం గమనార్హం. ఈ ఎరుపు సిగ్నళ్లు చాలాచోట్ల రైల్వే సిగ్నళ్లను తలపిస్తూ చాలాసేపు అలాగే వుంటుండడంతో వాహనదారులు కంగారుపడుతున్నారు. ఇక వీటన్నింటికి భిన్నంగా పోలీసు శాఖ 13 ఏళ్లుగా నిర్వహిస్తోన్న డ్రంకన్ అండ్ డ్రైవ్ దాడులు నగరంలోని కొన్ని ప్రాంతాలకే పరిమితంపై ఓఆర్ఆర్‌తోపాటు జాతీయ రహదారులపై నాంకే వాస్తేగాకూడా కానరావడం లేదు. మద్యంసేవించి వాహనాలను నడిపే వారిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చనే ఉద్దేశంతో సర్కారు చేపట్టిన ఈ ఆపరేషన్ మంచిదే అయినా ఇది అన్నిచోట్ల సక్రమంగా అమలై మందుబాబుల్లో మార్పు వచ్చేలా వుంటే బాగుండేది.కానీ డ్రంకన్ అండ్‌డ్రైవ్ కొన్ని ప్రాంతాలలోనేసాగుతుండడం గమనార్హం. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే జాతీయ రహదారులు, ఇతర రహదారులు, అవుటర్ రింగు రోడ్డుపై డ్రంకన్‌అండ్ డ్రైవ్ అంతంత మాత్రంగా కూడా జరగడం లేదని చెప్పాలి. జాతీయ రహదారులపై వున్న దాబాలలో మద్యం విక్రయాలు జోరుగా జరుగుతున్నా పోలీసు, రవాణా శాఖ అధికారులు మామూళ్లు తీసుకుని వాటిని ప్రోత్సహిస్తుండడంతో మద్యంమత్తులో డ్రైవర్లు రోడ్డు ప్రమాదాలకు కారకులవుతూ అమాయకుల ప్రాణాలను బలిగొంటున్నారు. జాతీయ రహదారులతో పాటు అన్ని రహదారులపై వున్న మద్యం దుకాణాలలో కొన్నింటిని మూసివేసిన సర్కారు దాబాలలో మద్యం విక్రయాలను మాత్రం అరికట్టలేకపోవడం చెప్పుకోదగ్గ అంశం. ఇక ఇదే సమయంలో రోడ్డు ప్రమాదాల నివారణలో కీలకంగా వున్న అంశం రోడ్ ఇంజినీరింగ్ అభివృద్ధి చేయడం. ఇందులో భాగంగా రహదారులపై ఎక్కడైనా గోతులు వుంటే వెంటనే సరిచేయడం, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేస్తే వాటిపై పెయింటింగ్‌లు వేయాల్సిన అవసరం వుందని నిపుణులు చెబుతున్నారు. రోడ్డుపై స్పీడ్ బ్రేకర్ల వద్ద పెయింటింగ్‌లు లేక పోవడం వల్ల అనేకమార్లు వాహనదారులు ప్రమాదాలకు లోనవుతున్నారని, కొన్నిసార్లు మరణాలు కూడా సంభవిస్తున్న ఘటనలను వారు ఉదహరించసాగారు. దీంతోపాటు మలుపులవద్ద, ప్రమాదకర మలుపుల వద్ద కచ్చితంగా హెచ్చరికల బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని,ఇవి రాత్రివేళల్లో కూడా కనిపించేవిధంగా రేడియం పెయింటింగ్‌లు వేయించాలని వారుచెబుతున్నారు. మలుపుల వద్ద జరిగే ప్రమాదాల వల్ల అనేకసార్లు గంటల తరబడి ట్రాఫిక్‌జామ్‌లు అవుతున్నాయని వారంటున్నారు. ఇకసరుకు రవాణా వాహనాలలో ప్రజలనుతరలించడం గ్రేటర్ పరిధిలోనూ కొనసాగుతుండడం చెప్పుకోదగ్గ అంశం.మారుమూల ప్రాంతాలలో అంటే ఇది పెద్దవిషయం ఏమీకాకున్నా రవాణా వ్యవస్థ అందుబాటులో వున్న హైదరాబాద్ నగరంలో కూడా ఈ తరహా పద్ధతి కొనసాగడం వల్ల ఓవైపు ట్రాఫిక్ కష్టాలు పెరుగుతుండగా మరోవైపు ప్రమాదాలు ఎక్కువవుతున్నాయి వాస్తవానికి సరుకు రవాణా వాహ నాలలో ప్రయాణీకుల తరలింపుపై చాలాకాలం నుంచే నిషేధం వున్నా ఇది ఎక్కడా అమలవడం లేదన్నది బహిరంగ రహస్యమే. ఈ నిషేధం గ్రేటర్ పరిధిలో ఖచ్చితంగా అమలు చేయాలని సర్కారు గతంలోనే ఆదేశించినా క్షేత్రస్థాయిలో ఇది ఎక్కడా కానరావడం లేదు. వాస్తవానికి సరుకు రవాణా వాహనాల్లో ప్రజలను తరలిస్తే ఆ వాహనాన్ని జప్తు చేసి, వాహనదారుడిని శిక్షించాలని సుప్రీం కోర్టు ఏనాడో చెప్పింది. రోడ్డు ప్రమాదాల పెరుగుదలలో, మృతుల సంఖ్య ఎక్కువగా వుండడంలో ఇదీ ఒక కారణం అవడంతో సుప్రీం కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. రాజకీయ అవసరాలతో ముడిపడి వున్న ఈ అంశాన్ని రవాణా, పోలీసు అధికారులు చూసీ చూడనట్లుగా వదిలేస్తుండడం గమనార్హం. ●

ఇదంతా ఒక ఎత్తయితే గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కొత్త వాహనాలు విస్ఫోటనంలా దూసుకువస్తున్నాయి. వ్యక్తిగత వాహనాల సంఖ్య ఇలావుంటే నగరంలో క్యాబ్‌ల సంస్కృతి ఇటీవల బాగా పెరిగిపోయింది. ప్రతీ క్యాబ్ సంస్థల్లోనూ కనీసం వెయ్యి నుంచి ఐదు వేల వరకు కార్లు వుంటున్నాయి.అయితే ఏ సంస్థ వద్ద కూడా తమ వాహనాలకు సరిపడ పార్కింగ్ సౌకర్యం వుండడం లేదన్నదిఅందరికి తెలిసిందే.మొత్తం వాహనాలలో 50 శాతం వాహనాలు రాత్రి వేళల్లో ప్రయాణీకులు లేకపోవడంతో ఎక్కడో ఒకచోట నిలిపి వుంచాల్సి వుంటుంది.ఇదే సమయంలో ఆయా ప్రాంతాలలోని పార్కులు, మైదానాలు, పిల్లలు ఆడుకునే చిన్నపాటి ఆటస్థలాలు కూడా వాహనాలతో నిండిపోతున్నాయి. ఈ సమస్యనుంచి బయట పడేందుకుపెయిడ్ పార్కింగ్ కేంద్రాలు విరివిగా ఏర్పాటుకావాల్సిన అవసరం వుంది. భారత్‌లో ఇవి కొన్నిచోట్ల తప్పించిహైదరాబాద్ సహాఅనేక నగరాలలో ఎక్కడా లేవనిచెప్పాలి. నగరంలోని వ్యాపార,వాణిజ్యకేంద్రాలతోపాటు బహుళఅంతస్తుల భవనాలు,విద్యాసంస్థలు ఇప్పటికీపార్కింగ్ కేంద్రాల విషయమై దృష్టిసారించకపోవడంతో ఇక్కడికి వచ్చేవాహనాలన్నీ రహదారులపైనిలిచిపోవడంతో ఆయా ప్రాంతాలలో నిత్యం ట్రాఫిక్ చిక్కులు తప్పడం లేదు. ఇక ఇదే సమయంలో ఆయా ప్రాంతాలలోని మున్సిపాలిటీలు, ఇతర సర్కారీ విభాగాలుఉచిత పార్కింగ్‌లేదా పెయిడ్ పార్కింగ్‌ల కోసం ఖాళీగావున్న ప్రభుత్వ స్థలాలు, లేదా ఫుట్‌పాత్‌లను ఆక్రమించడంపరిపాటిగామారింది.దీనివల్ల పాదచారులకు ఫుట్‌పాత్‌లు లేకుండా పోతుండగా వున్న రోడ్లు కుంచించుకుపోతూ వాహనాల రాకపోకలకు తీవ్రఅంతరాయం కలుగుతోంది.మరోవైపు వాహనాలపార్కింగ్ కోసం మల్టీలెవల్ సిస్టం ఏర్పాటు చేస్తామని గతంలో బల్దియాఅధికారులు పలుమార్లు చెప్పినా ఇవన్నీ కాగితాలకే పరిమితమయ్యాయి. రాబోయే రోజుల్లోకొత్తగా రానున్న లక్షలాది వాహనాలను దృష్టిలోవుంచుకుని ఈతరహా కేంద్రాల పై పాలకులు ఇప్పటి నుంచే దృష్టి సారించాలి.

# చెరగని మరకలు!

అసోం

**ఎ.వి.వి ప్రసాద్**

మన చుట్టూ ఉన్న సమాజం ఒకవంక విజ్ఞానపు వెల్లువలో మునిగి తేలుతుంటే మరోవంక సమాజంలోని మరో పార్శ్వం మూఢాచారాలు, దురాచారాల ఊబిలో కూరుకుపోతోంది. దీనికి ఉదాహరణలుగా ఎన్నెన్నో సంఘటనలు కనిపిస్తాయి. మన చుట్టూనే ఎన్నో జరుగుతూంటాయి. సభ్య సమాజంలోనే అన్ని కనిపిస్తుంటే, నాగరికత అంతగా తెలియని గిరిజనఏజెన్సీలో ఇంకెన్ని కనిపిస్తాయో! అసోంలో ఇటీవల వెలుగుచూస్తున్న ఘటనలు అటువంటివే. గువాహతి ఎంతో గొప్పగా కనిపించవచ్చు.కానీ దక్షిణ అసోంలోని బారక్ వ్యాలీ జిల్లాలవైపు ఒకసారి చూస్తే అక్కడ ఎంతో అమానవీయ,దారుణ,దుర్భర దృశ్యాలు కనిపించి ఒళ్లు గగుర్పొడుస్తాయి. గతవారం వెలుగులోకి వచ్చిన బాల్యవివాహాల ఘటనలు అటువంటివే. అవి గతవారం వెలుగులోకి వచ్చాయంటే అక్కడ అనే కానేక సంవత్సరాలుగా అవి కొనసాగుతున్నాయనే అర్థం.కొన్ని గిరిజన ప్రాంతాలపై పోలీసులు దాడులు చేసిన సమయంలో బాల్యవివాహాలు చేయిస్తున్నకొన్ని వేలమంది కనిపించారట. పదేళ్ల బాలికలు, పన్నెండేళ్ల బాలికలతో వారు చేయిస్తున్న పెళ్లిళ్లు చూస్తుంటే ఎవరైనా అవాక్కవ్వాల్సిందే.అన్నీ బలవంతపు పెళ్లిళ్లే. వారి కారణాలు వారికి ఉండవచ్చు. కానీ బాల్యవివాహాలను ప్రోత్సహించడం, జరిపించడం చాలా పెద్ద నేరం. వారిలో కొందరికి ఆ విషయం తెలిసినా ఆ పెళ్లిళ్లు అలా జరిపించేస్తూ ఉంటారు. 18 యేళ్లలోపు బాలికలతో పెళ్లి జరిపిస్తే అది శిక్షార్హమైన నేరం. పెళ్లి చేసుకున్న వ్యక్తి,చేయించిన వ్యక్తిఇద్దరికీశిక్షపడుతుంది. కానీ ఆ శిక్షలకు గురికాకుండా తప్పించుకొంటూ బాల్యవివాహాలు జరిపించేస్తూనే ఉన్నారు. అసోంలో ఈ దురాచారాన్ని ఇకనైనా రూపుమాపాలనే ఉద్దేశంలో ప్రభుత్వం అనేక లోతట్టు ప్రాంతాలలో దాడులు జరిపించగా కొన్ని వందల పెళ్లిళ్లు వెలుగులోకి వచ్చాయట. పోలీసుల లెక్కల ప్రకారమే చూసినా, నెలలో వంద పెళ్లిళ్లు అలా జరుగుతున్నట్లు తెలుస్తోంది.అంటే ఈ దురాచారం మారుమూల ప్రాంతాల్లో ఎంత ఎక్కువగా ఉన్నదో అర్థమవుతుంది. అసోంలో పెరిగిపోతున్న బాల్యవివాహాలను అరికట్టాలనే లక్ష్యంతో చాలామంది విద్యావేత్తలు గతంలో చాలా సూచనలే చేశారు. కొన్ని దారుణఘటనలు వెలుగు చూడడంతో ప్రతిపక్ష సభ్యులు అసెంబ్లీలోకూడా చాలాసార్లు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జనవరి మూడోవారంలో ప్రతిపక్షాలు పెద్దఎత్తున విరుచుకుపడడంతో ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ తక్షణమే బాల్యవివాహాలు ఎక్కడ జరిగినా కఠినచర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆ కారణంగానే పోలీసులు దాడులు జరపడం ఆరంభించి గతవారం 100 పెళ్లిళ్లను నిలిపి వేయించడమేగాక 2278 మందిని అరెస్టు చేశారు. దాదాపు 4000మందిపై కేసులు నమోదు చేశారు. ప్రతిపక్షాలు గొడవ చేయడంతోఈ చర్య తీసుకొన్నారుగాని దానికిముందు ఎన్నెన్నో బాల్యవివాహాలు జరిగాయి. ఓ తొమ్మిదేళ్ల బాలిక ప్రసవ సమయంలో మరణించినట్లు వెలుగులోకి రావడంతో ప్రతిపక్షాలు ఈ అంశంపై అసెంబ్లీలో ప్రస్తావించాయి. కానీ ఆ ఘటనకు ముందు,తర్వాత కూడా అటువంటి ఉదంతాలు అనేకం జరిగాయి, జరుగుతూనే ఉన్నాయి. మరి వాటికి సమాధానం చెప్పేదెవరు? కేంద్రం చేసిన చట్టాలుఉన్నా, పోక్సో చట్టం వంటివి కఠినంగానే అమలవుతున్నా ఇటువంటి ఘటనలు కూడా జరిగిపోతూనే ఉన్నాయి. బారక్ వ్యాలీ జిల్లాలలో పోలీసులు వారం రోజులుగా దాడులు నిర్వహిస్తూ బాల్యవివాహాలు నిర్వహిస్తున్నవారిని అదుపులోకి తీసుకుంటూనే ఉన్నారు. ముఖ్యమంత్రి చెప్పిన ప్రకారం చూసినా ఇటీవలికాలంలో లక్షపైగా బాల్యవివాహాలుజరిగాయనీ, 'బాల తల్లుల' సంఖ్య పెరిగిపోతున్నదనీ తెలుస్తోంది. ఇలా బాల్యవివాహాలు పెరుగుతూవెళ్లే సమాజంపై అది ఎంతో దుష్ప్రభావం చూపుతుంది. బాలతల్లులు, బాల వితంతువులు ఎక్కువై అనేక విషమ పరిస్థితులు ఎదుర్కొనవలసి వస్తుంది. అందుకే 18 యేళ్లలోపు బాలికలకుగాని, 21 యేళ్లలోపు యువకులకుగాని పెళ్లిళ్లు జరపరాదని చట్టం చేశారు.కానీ అసోం వంటి రాష్ట్రాలలో ఈ బాల్యవివాహదురాచారం మాత్రం వికటాట్టహాసం చేస్తూనే ఉంది. ఇంకో విచిత్రమైన విషయం ఏమంటే బాల్యవివాహం జరిగిన బాలికలు కొంతమంది ఈ పెళ్లిళ్లు తమకు ఇష్టమేనని చెప్పడం. పోలీసులు ప్రశ్నిస్తే వారు అలా జవాబిస్తున్నారట. ఆ పిల్లల వయసు చూస్తే తొమ్మిది, పదేళ్లలోపుమాత్రమే. ఆ వయసు పిల్లలు అలా చెబుతున్నారంటే వారు ఏవో ప్రలోభాలకు గురవుతున్నారనే అనుకోవాలి. 'అన్నం తినకపోతే బూచాడొస్తాడ'ని పిల్లలనుతల్లులు బెదరిస్తూంటారు.ఈ బాల్యవివాహాల వెనుక కూడా అటువంటి బెదరింపులే పనిచేస్తున్నాయనుకోవాలి.పెళ్లి చేసుకొనకపోతే దేవుడికి కోపం వస్తుందనో, లేకపోతే పాపం వస్తుందనో ఇంట్లోని పెద్దలు నూరిపోస్తుంటే ఆ పిల్లలపై అవి చాలాప్రభావం చూపుతాయి.అందుకే ఆ పెళ్లిళ్లు తమకు ఇష్టమే అని వారు అంటూంటారు. రుణబాధలవల్ల కూడా అటువంటి పెళ్లిళ్లచేసే వారుంటారు.బాల్యవివాహాల నిషేధ చట్టం(2006) కఠినంగా ప్రయోగించడమే అందుకు సరైన నివారణోపాయం. ఏదోసంవత్సరానికోసారి ఇలాంటి దాడులు జరపడమే కాక, ఆయా గ్రామీణుల మనో ప్రవృత్తిలో మార్పు తేవడానికి ప్రభుత్వం నిజమైన కృషిచేయాలి. అప్పుడే బాల్యవివాహాలను నిరోధించడం సాధ్యమవుతుంది. లేకుంటే ఒకచోట అరెస్టులు చేస్తుంటే మరోచోట నిరాఘాటంగా జరిగిపోతుంటాయి. బాల్యంపై పడుతున్న ఈ మరకలను తుడవాలంటే ప్రభుత్వాలలోను, రాజకీయ నేతల్లోను చిత్తశుద్ధి చాలా అవసరం. పత్రికల్లో ప్రకటనలకే పరిమితం కాకుండా ప్రజల జీవన ప్రమాణాలు నిజంగా మెరుగుపరచడానికి ప్రభుత్వాలు కృషి చేయవలసి ఉంటుంది. అప్పుడే మరకలు చెరుగుతాయి. ●



బాల్యవివాహాలు

# వారసురాలికి తర్ఫీదునిస్తున్న కిమ్‌జాంగ్ ఉన్!

ఉత్తరకొరియా

**గన్ని మోహన్**

కిమ్‌జాంగ్ ఉన్. ఉత్తరకొరియా నియంతగా ప్రపంచదేశాల్లో పేరు సంపాదించుకున్న ఈనేత పేరు ఎవ్వరికీ తెలియంది కాదు. తన వింత వింత పోకడలతో ప్రపంచదేశాలను తరచూ ఆకర్షిస్తున్న ఈ పిన్నవయసు నియంత ఇపుడు తన వారసత్వ పగ్గాలను అప్పగించే పనిలో పడినట్లు పొరుగునునే నిరంతరం నిఘానేత్రం సారిస్తున్న దక్షిణ కొరియా చెపుతోంది. కిమ్ ఎంతో ప్రేమగాను, ముద్దుగాచూసుకునే కిమ్‌జుయే ఇటీవలికాలంలో ఉత్తరకొరియాలో సైనిక కవాతులు, అణుపరీక్షల వేదికల్లో కనిపిస్తోంది. గడచిన మూడునెలల్లో ఐదోసారి ఆమె సైనిక వలయంలోకి తన తండ్రితోపాటే నడుచుకుంటూ వచ్చింది. అణు క్షిపణిల తయారీలో ప్రపంచ దేశాలు హెచ్చరిస్తున్నా పెడచెవిన పెడుతున్న కిమ్‌జాంగ్ ఉన్న అగ్రరాజ్యాల నుంచి లెక్కకు మించిన ఆంక్షలు ఎదుర్కొంటున్నా తనదైన మొండిధైర్యంతో ఉత్తర కొరియాను పాలిస్తున్నాడు. ఇపుడు కిమ్ జాంగ్ ఉన్‌నుంచి ఐదోతరం వారసురాలిగా కిమ్‌జుయేను ప్రకటిస్తారన్న అంచనాలు ఇరుగుపొరుగుదేశాల్లో జోరందుకున్నాయి. ఖండాంతర బాలిస్టిక్ క్షిపణిని ప్రయోగిస్తున్న సమయంలో తన తండ్రితోకలిసి కిమ్‌జుయే ఈ ప్రయోగాలను ఊహించింది. వాస్తవానికి కిమ్ తన కుటుంబాన్ని బాహ్య ప్రపంచం దృష్టికి తీసుకువచ్చేందుకు ఎంతమాత్రం ఇష్టపడరు. అటువంటిది అతి స్వల్ప వ్యవధిలోనే తన గారాలపట్టి కిమ్‌జుయేను రక్షణరంగ సైనిక కవాతుకు తీసుకువచ్చారంటే పిన్నవయసులోనే ఉన్న ఆమెను తన వారసురాలిగా ప్రకటిస్తారన్న విశ్లేషణలు జోరుగా సాగుతున్నాయి. క్షిపణుల పెరేడ్‌కుముందు ఉత్తరకొరియా ఉన్నతస్థాయి సైనిక అధికారులకోసం ఏర్పాటు చేసిన విందు కార్యక్రమానికి కూడా కిమ్‌జాంగ్ ఉన్ కుమార్తె హాజరయింది. ఈసందర్భంగా విడుదలయిన అన్ని ఫోటోల్లోను కిమ్‌జుయే కేంద్ర బిందువుగా కనిపించింది. ఆమె తన తండ్రికి తల్లికి మధ్య కూర్చొని ఉంటే చుట్టూ సైనిక అధికారులున్నారు. ఉత్తరకొరియా ప్రభుత్వ మీడియా ఎన్‌కెఎం తన విశ్లేషణల్లో కిమ్ జోంగ్ ఉన్ ప్రియమైన పుత్రిక అని వర్ణించింది. తాజాగా మిలిటరీ విందునాటికి మళ్లీ ఆమెను గౌరవనీయ పుత్రిక అని సంబోధనలు జోడించింది. ఈ సంబోధన ఉత్తరకొరియాలో అత్యంత ఉన్నతస్థాయిలో గౌరవింపబడేవారికి మాత్రమే పరిమితంచేస్తారు. అటువంటిది పదేళ్లున్న కిమ్‌జోంగ్ ప్రియపుత్రికను సంబోధించారంటే భవిష్యత్తులో ఉత్తరకొరియా వారసులు ఆమేనన్న ప్రచారం ఇపుడు దేశంలోనేకాదు పొరుగుననే ఉన్న దక్షిణకొరియాలోకూడా ఊపందుకుంది. గతంలో కూడా కిమ్‌జోంగ్ ఉన్ ఉత్తరకొరియా భవిష్యత్తునేత అవుతారన్న సమాచారం పూర్తిగా ఖరారయిన తర్వాతనే ఆయన్ను గౌరవనీయ కామ్రేడ్ అని సంబోధించారు. దేశం ఆవిర్భవించినప్పటినుంచి ఈ దేశాన్ని కిమ్ కుటుంబం మూడు తరాలుగా పాలిస్తోంది. అయితే వారసత్వ పగ్గాలపైనే ఇపుడు చర్చలు జోరందుకున్నాయి. ప్రస్తుత నియంత అధ్యక్షుడి వయసు కేవలం 39 ఏళ్లే. ఈ వయసులో ఇంకా పదవిలో కొనసాగే అవకాశాలున్నాయి. పైగా ఆయన ప్రియకుమార్తె వయసు ఇపుడు పదేళ్లే. ఇప్పటికిప్పుడు కిమ్‌జుయేను వారసురాలిగా హఠాత్తుగాప్రకటించే అవసరం కిమ్‌జోంగ్‌కు ఎందుకువస్తుందన్న ప్రశ్నలు కూడా ఉన్నాయి. అయితే కిమ్‌కు ఎనిమిదేళ్ల వయసు ఉన్నపుడే ఆయన తన వారసుడని తండ్రికిమ్‌జోంగ్2 వెల్లడించారని వినికిడి. అయితే కేవలం సైనికులకు ప్రైవేటుగా మాత్రమే చెప్పాడని అంచనా. తండ్రి చనిపోవడానికి ఒక ఏడాదిముందు మాత్రమే కిమ్ జోంగ్ ఉన్ పగ్గాలు చేపడతారని బహిరంగపరిచాడు. పైగా ఆనాడు కిమ్‌జోంగ్ పదవి చేపట్టిన తర్వాత అనేక ఒడిదొడుకులు, సవాళ్లను ఎదుర్కొన్నాడు. అధికారం బలోపేతంకోసం అత్యంత కర్కశంగాను, నిర్దాక్షిణ్యంగాను వ్యవహరించాల్సి వచ్చింది. అందువల్లనే ఆయన ఇపుడు తన మానసపుత్రికకు ప్రభుత్వ పాలన తీరు వ్యవహారాలను ఇప్పటినుంచే అవగాహన కల్పించేందుకు తనవెంట తీసుకువస్తున్నారన్న వాదన కూడా ఉంది. ఆమె అధికారం చేపట్టేనాటికి ఆమె స్థాయిని దేశంలో సుస్థిరం చేయాలన్న లక్ష్యంతోనే కిమ్‌జాంగ్ ప్రతి అధికారిక కార్యక్రమానికి తనకుమార్తె కిమ్‌జోయేను వెంటబెట్టుకుని వస్తున్నట్లు రాజకీయ ఉద్దండులు చేస్తున్న విశ్లేషణల్లో కొన్ని వాస్తవలుకూడా లేకపోలేదు. ఇటీవలికాలంలో కిమ్ ఆరోగ్యం సహకరించలేదని, ఆయనకు శస్త్ర చికిత్సలు జరిగాయని ప్రచారం జరిగింది. కొన్ని నెలలపాటు బాహ్యప్రపంచానికి దూరంగానే కిమ్ గడిపారు. చివరకు ఒక సైనిక కార్యక్రమంలో పాల్గొని కిమ్ జాంగ్ తను బతికే ఉన్నానని, మరింత శక్తివంతునిగా ఉన్నట్లు బాహ్యప్రపంచానికి చాటిచెప్పారు. దేశ రాజధాని ప్యాంగ్యాంగ్‌లో 75వ మిలిటరీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా సైనిక కవాతు నిర్వహించారు. పేరేడ్‌కు ముందు అత్యున్నతస్థాయి సైనిక అధికారుల సమావేశానికి కిమ్ తన కుమార్తె కిమ్‌జుయేను కూడా తీసుకువచ్చారు. దీనితో కిమ్‌జాంగ్‌తోపాటు కిమ్‌జుయేకు కూడా ఉత్తరకొరియా సైన్యం ఎర్రతివాచీ స్వాగతం పలికింది. వాస్తవానికి ఇదేమీ మొదటిసారి కాదు గత ఏడాది నవంబరులో నిర్వహించిన క్షిపణి ప్రయోగంలో కిమ్‌జుయే కూడా తన తండ్రితో కలిసి అన్నింటినీ సందర్శించారు. క్షిపణి ప్రయోగాలను వీక్షించారు. ఆనాడే అందరి ఫోటోలు వైరల్ అయ్యాయి. కిమ్ జోంగ్ ఉన్‌కు ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు. వీరిలో రెండో కుమార్తె కిమ్‌జుయే అంటేనే కిమ్ జాంగ్‌కు ఎక్కువ ప్రేమ అని చెపుతారు. క్షిపణుల అభివృద్ధితో అగ్రరాజ్యాలకు కూడా కంటిమీద కునుకులేకుండా చేస్తున్న ఈ పిన్నవయసు కిమ్‌జాంగ్ ఇపుడు తన వారసురాలిగా రెండో కుమార్తెను ప్రకటించేందుకే ఇలా తన వెంట అధికారిక కార్యక్రమాలకు తీసుకువస్తున్నాని అంచనా. ●



కిమ్‌జుయే

# మహిళా రిజర్వేషన్లపై నిర్లక్ష్యమెందుకు?

**మన్నారం నాగరాజు**

ఏ దేశ చరిత్ర చూసినా ఏమున్నది గర్వకారణం అన్నట్లు ఆకాశంలో అవనిలో సగమని కీర్తించబడే అతివలు ఇంకా అధికారానికి దూరంగా ఉండటం శోచనీయం. భారతదేశం సర్వసత్తాక సార్వభౌమ దేశంగా ఆవిర్భవించి 75 ఏళ్లు అవుతున్న సందర్భంగా ఆజాద్ కా అమృత్ ఉత్సవ్ ఉత్సవాలు జరుపుకొంటున్నాం. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సబ్కాసాత్, సబ్కావికాస్ అంటున్న బిజెపి ప్రభుత్వం మహిళా రిజర్వేషన్లపై ఇంత నిర్లక్ష్యం ఏంటో అర్థం కావడం లేదు.ఇక స్వాతంత్ర్యం వచ్చి భారత చరిత్రలో 75 సంవత్సరాలు తక్కువేమి కాదు. 75 ఏళ్లల్లో మనం ఏమి సాధించాం అన్నది సమీక్షించుకొంటే మిగిలేది నిరాశ. ఇక ఆడా,మగ సమానమే. కానీ మగవాళ్లు కాస్త ఎక్కువ సమానం అని చెప్పాల్సిందే. భారతదేశం స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇది పాత సామెతనే. ప్రస్తుత పరిస్థితులు కూడా ఇందుకు భిన్నంగా ఏమీ లేదు. ఏటికేడాది జెండర్ ఈక్వాలిటీ ఇండెక్స్‌లో మనదేశం ర్యాంకు తగ్గిపోతోంది. ఇంటాబయటా నిర్ణయాధికారాలలో మహిళల స్థానం మారకుండా సమాజాభివృద్ధి జరగదని చరిత్ర చెబుతోంది. అణచివేత నుంచి విముక్తి, స్వతంత్ర వ్యక్తిత్వం ఈ దేశంలో మహిళలకు ప్రధానమైనవి. ప్రపంచ లింగ సమానత్వ సూచీ 2022లో భారతదేశం 146 దేశాలకుగాను 135వస్థానంలో ఉంది. అత్యధిక లింగ వివక్షత కలిగిన దేశాల్లో భారత్ ఒకటిగా ఉందని ప్రపంచ ఆర్థిక నివేదిక గణాంకాలు చెబుతున్నాయి. ఈ దశలో మహిళలకు కావలసినది కంటితుడుపు చర్యలు కాదు. రాజకీయరంగంతోసహా అన్నిరంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలి. ఈ నేపథ్యంలో మహిళా అభివృద్ధి, సమానత్వం అనేవి ఉత్త మాటలుగానే మిగులుతున్నాయి.కట్టుబాట్లు, సంప్రదాయాల పేరిట నేటి మహిళలు ఇంకా పురుషాధిక్య సంకెళ్లకే పరిమితమైపోతున్నారు. అస్థిత్వం, ఆత్మగౌరవం కోసం ఎన్నో పోరాటాలు చేస్తున్నా, మహిళా సమానత్వం సాకారమయ్యేదెప్పుడు? వారికి పూర్తి స్వేచ్ఛ లభించేదెప్పుడు? మనదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75ఏళ్లు గడుస్తున్నా నేటికీ మహిళలకు మాత్రం స్వేచ్ఛ లభించలేదు.ఇప్పటికీ వారిని వంటింటి కుందేలుగా, పిల్లల్నికనే యంత్రాలుగానే మగవాళ్లు చూస్తున్నారు. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమని గొప్పలు చెప్పుకొనే మనదేశంలో మహిళా రిజర్వేషన్ బిల్లు దశాబ్దాలుగా తెరమరుగున పడింది. సగభాగంగా ఉన్న మహిళలకు చట్టసభలలో 1/3వంతు రిజర్వేషన్లు కల్పించాలని మహిళా సంఘాలు సుదీర్ఘ కాలంగా ఉద్యమాలు నిర్వహిస్తున్నాయి. 1996 సంవత్సరంలో లోక్‌సభలో బిల్లు ప్రవేశపెట్టినప్పుడు చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా రభస జరిగింది. ఆర్జేడి,ఎస్పిలకు సంబంధించి లాలూప్రసాద్ యాదవ్, ములాయం, శరద్‌యాదవ్‌లు బిల్లు కాగితాలు చించివేశారు.సభ సజావుగా జరగకుండా గందరగోళం సృష్టించారు.మహిళా రిజర్వేషన్ వలనకుటుంబ జీవనం, సామాజిక సంబంధాలు దెబ్బతింటాయని బిజెపి అభ్యంతరం ప్రకటించింది.వామపక్షాలు మినహా రిజర్వేషన్ బిల్లుపై రాజకీయ పార్టీలకు ఏకాభిప్రాయం లేదని బిల్లుసెలక్ట్ కమిటీకి పంపబడింది. గీతాముఖర్జీ నాయకత్వాన ఏర్పడిన పార్లమెంటరీ సెలక్ట్ కమిటీ ఏకగ్రీవంగా యధాతథంగా బిల్లును ఆమోదించమని తెలిపింది. మోడీ అధికారంలోకి వచ్చిన తరువాత ఏడున్నరేళ్లలో మహిళా బిల్లు ప్రస్తావనే లేదు.మహిళా బిల్లు గురించి మోడీ ఇప్పటివరకు ఒక్కమాట కూడా మాట్లాలేదు.గత లోక్‌సభ ఎన్నికలవేళ మహిళ ఓటర్లపై హామీల వర్షం కురుస్తోంది. మహిళకలను తమవైపు తిప్పుకునేందుకు అన్నిపార్టీలు పోటీపడుతున్నాయి. గత కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ సైతం మహిళా ఓటర్లను ఆకట్టుకునేం దుకు కీలకహామీలు ప్రకటించారు. వచ్చేఎన్నికలలో తాము అధి కారంలోకి వస్తే పార్లమెంట్, అసెంబ్లీల్లో స్త్రీలకు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని రాహుల్‌గాంధీ స్పష్టంచేశారు. అంతేకాదు కేంద్ర ప్రభుత్వఉద్యోగాల్లోనూ మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ఇస్తామని ప్రకటించి సంచలనం సృష్టించారు. కాంగ్రెస్‌తోపాటు తృణమూల్ కాంగ్రెస్, తృణమూల్ లోక్‌సభ అభ్యర్థుల తొలి జాబితాలో 41 శాతం మంది మహిళలకు టికెట్లు కట్టబెట్టారు మమతాబెనర్జీ. అటు ఒడిశా సిఎం నవీన్ పట్నాయక్ సైతం 33 శాతం లోక్‌సభ సీట్లను మహిళలకే కేటాయించారు.నిజానికిమహిళలకు పెద్దపీట వేసింది మేమే అని ఒకరు. కాదు కాదు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తాం, తామే అంటూ ఇంకొందరు. వాళ్ల వీళ్ల అని తేడా లేదు. అన్ని పార్టీలూ మహిళా జపం చేశాయి. కానీ టికెట్ల విషయానికి వచ్చేసరికి పెద్ద మనసు చాటుకోలేకపోయాయి. ఇంతకీ మహిళలకు ఏ పార్టీ ఎన్ని సీట్లిచ్చింది. ఎన్నికల వేళ పార్టీలు చేసే ఫీట్లు చాలానే ఉంటాయి. సామాజిక వర్గాలు, కులమతాలు, ఏఅంశాన్ని కూడాపార్టీలు వదులుకోవు.అది చేస్తాం, ఇది ఇస్తాం అని తాయిలాలు ప్రకటించి ఓటర్లను ప్రసన్నం చేసుకునే ప్రయత్నం చేస్తుంటారు. ఇక మహిళల కోసం కొత్త కొత్త స్కీమ్ లు ప్రకటిస్తుంటాయి. ఎన్నికల సమయానికి వచ్చేసరికి ఆ సంగతే మరిచిపోయాయి. పాలక పార్టీల తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మహిళలకు ప్రాధాన్యం ఇస్తామనే మాటలే తప్ప చేతల్లో మాత్రం చూపించలేకపోతున్నాయి. లోక్‌సభలో ఎస్సీ,ఎస్టీలకు రిజర్వేషన్లు ఉన్నాయి. చట్టసభల్లో ఓబిసిలకు రాజ్యాంగం ఎటువంటి రిజర్వేషన్లు కల్పించలేదు.ఈ అంశంపైన పార్లమెంటులో విడిగా చర్చను చేపట్టాలి. పార్లమెంటులో అలా చర్చ చేయకుండా మహిళాబిల్లు ప్రవేశపెట్టినప్పుడు మాత్రం రగడ చేస్తున్నారు.వాస్తవానికి అన్ని రాజకీయ పార్టీలు చట్టసభల్లో 1/3 వంతు మహిళా రిజర్వేషన్ చట్టం చేస్తామని ఎన్నికల ప్రణాళికలలో, ఎన్నికల ప్రచారంలో మహిళా ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు వాగ్దానాలు చేస్తున్నాయి. ఓట్ల కోసం, రాజకీయ సభలకోసం మహిళలను ఉపయోగించుకుంటున్నాయి. పార్టీలో పదవులు, ఎన్నికల్లో సీట్లు ఇవ్వటంలో మొండి చెయ్యి చూపుతున్నాయి. 75 సంవత్సరాలు గడిచినా రిజర్వేషన్ ఊసేఎత్తడం లేదు. మహిళలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం పెరిగితే శాసనాలు రూపొందించడంలో ప్రభుత్వపాలనలో కీలకపాత్ర పోషించే వీలు కలుగుతుంది. రాజ్యసభలో ఆమోదం పొందిన మహిళాబిల్లు గత 12 ఏళ్లుగా పార్లమెంట్ గోడ లకు వేలాడుతోంది. మనకన్నా వెనుకబడిన రువాండా, టాంజానియా, ఉగాండా, ట్యునీషియా, దక్షిణ సూడాన్ వంటి ఆఫ్రికా దేశాలే కాదు మన పొరుగున ఉన్న పాకిస్థాన్, బంగ్లాదేశ్, నేపాల్ వంటి దేశాల చట్టసభలల్లో మన కన్నా మహిళల సంఖ్య మెరుగ్గాఉంది. దేశ జనాభాలో సగభాగం మహిళలు ఆ మేరకు రాజకీయ రంగంతోసహా అన్నిరంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలి. కానీ చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లకు ఉద్దేశించిన బిల్లునే గట్టెక్కించలేక మూలనపడేసిన ఘనత మన నాయకులది. మహిళలు సాధికారిత సాధించారని ఎవరెన్ని కబుర్లు చెప్పినా వాస్తవ పరిస్థితులు అపహాస్యం చేస్తున్నాయి. ఉన్నత పదవుల్లో ఉన్న రాష్ట్రపతి, ఒకరిద్దరు మంత్రులను చూపించి మహిళలందరూ సాధికారిత సాధించారని ప్రచారం చేస్తున్నారు. మహిళా సాధికారిక కనుచూపుమేరలో కనిపించడం లేదు.చట్టసభలకు ప్రాతినిధ్యం వహిస్తున్న మహిళల సంఖ్యపై కేంద్రప్రభుత్వం తాజాగా పార్లమెంట్లో ప్రవేశపెట్టిన గణాంకాలు ఈ విషయాన్ని రుజువు చేస్తున్నాయి.ఇటీవల జరిగిన గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో 8.2శాతం మంది మహిళలు శాసన సభకు ఎన్నికయ్యారు. హిమాచల్‌ప్రదేశ్‌లో ఒకేఒక మహిళ గెలుపొందింది.దేశవ్యాప్తంగా అసెంబ్లీల్లో 8శాతం మాత్రమే మహిళలు 17వ లోక్‌సభలో మహిళల శాతం 14.94శాతం మాత్రమే. బిల్లు కనుక చట్టరూపం దాల్చితే లోక్‌సభలో మహిళా సభ్యులు 181కి పెరుగుతారు.ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో 175స్థానాలకుగాను 15మంది మాత్రమే మహిళలున్నారు.1/3 వంతు రిజర్వేషన్‌బిల్లు ఆమోదంపొందితే 58 మంది మహిళలు ఎన్నికవుతారు. ఇక తెలంగాణలో మహిళల మొత్తం ఓటర్లలో మహిళాఓటర్లు 48 శాతం.శాసనసభలో వారి ప్రాతినిధ్యంమాత్రం కేవలం ఐదుశాతం. ఛత్తీస్‌గఢ్‌లో అత్యధికంగా 14.44 శాతం, బెంగాల్‌లో 13శాతం, జార్కండ్‌లో 12 శాతం, రాజస్థాన్‌లో 12 శాతం, ఉత్తరప్రదేశ్‌లో 11.66 శాతం, ఉత్తరాఖండ్‌లో 11.43 శాతం, ఢిల్లీలో 11.43 శాతం,పంజాబ్‌లో 11.11 శాతం మహిళా ఎమ్మె ల్యేలున్నారు. మిగిలిన అన్నిరాష్ట్రాల్లో మహిళా ఎమ్మెల్యేలు సంఖ్య 10శాతం లోపేఉంది. అసెంబ్లీలతో పోలిస్తే పార్లమెంటులో మహిళా ప్రాతినిధ్యం మెరుగ్గా ఉంది. లోక్‌సభలో మహిళా ఎంపిలు 14.94 శాతం ఉండగా, రాజ్యసభలో 14.05 శాతం ఉన్నారు. మహిళా బిల్లును ప్రస్తుత బడ్జెట్ సమావేశాల్లో ఆమోదానికి పెట్టకుండా ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తూ కాలయాపన చేస్తున్న పార్టీలకు మహిళలు రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తారు. ●



## ప్రపంచదేశాల్లో 67.73 కోట్లకు పెరిగిన కేసులు
## 67.81 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, ఫిబ్రవరి 11:** ప్రపంచదేశాల్లోకరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతుండటం కలవరం కలిగిస్తోంది. ఉన్న కేసులకుతోడు కొత్తకేసులు నమోదు అవుతుండటంతో చిన్నదేశాల్లో కరోనా కట్టడి కార్యాచరణ మరింత వేగవంతం అయింది. ప్రపంచ వ్యాప్తంగా శనివారం నాటికి 67.73 కోట్లమందికి కరోనా సోకి వారిలో 67.81 లక్షలమంది చనిపోయారు. మరో 41,276 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 64.99 కోట్లకుపైగా నమోదు కాగా మరో 2.07 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తోసతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.53 కోట్లమందికి కరోనాసోకి 20.10లక్షల మంది చనిపోయారు. మరో 6441 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.09 కోట్లకుపైగా నమోదుకాగా మరో 22.98 లక్షల మంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.39 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 16.04 లక్షలమంది చనిపోయారు. మరో 8295 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.90 కోట్లకుపైగా నమోదుకాగ ఆమరో 33.45 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.35 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 15.32 లక్షలమంది చనిపోయారు. మరో 15,705 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 19.80 కోట్లకుపైగా నమోదుకాగా మరో 14లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.78 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.48 లక్షలమంది చినపోయారు.

మరో 10,216 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.60 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,70,304 మంది ఇప్పటికీ విషమపరిస్థితుల్లోనే కొట్టుమిట్టాడుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58,537 మందిచనిపోయారు. రికవరీలు 1.20కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,58,042 మందిపరిస్థితి విషమించింది. ఇక 19 ద్వీపకల్పదేశాల్లో 1.39 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 25,715 మంది చనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,19,219 మంది పరిస్థితి విషమించినట్లు తేలింది.



## బిజెపి వల్లనే త్రిపురలో డబుల్‌ఇంజిన్ అభివృద్ధి
### ఎన్నికల ర్యాలీల్లో పాల్గొన్న ప్రధాని మోడీ

**అంబస్సా(త్రిపుర), ఫిబ్రవరి 2:** ఈశాన్యరాష్ట్రాల్లో గత ప్రభుత్వాలపాలనలో నెలకొన్న అవినీతి ఆశ్రిత పక్షపాతంతో విసిగిపోయిన ప్రజలు 2018లో బిజెపికి పట్టం కట్టారని, అందువల్లనే డబుల్ ఇంజన్ అభివృద్ధి కనిపిస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోడీపేర్కొన్నారు. త్రిపుర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మోడీ తన మొట్టమొదటి ఎన్నికలర్యాలీని ధలాయి జిల్లాలోని అంబాసానుంచి ప్రారంభించారు. రాజధానికి 87 కిలోమీటర్ల తూర్పువైపున ఉన్న ఈ అంబస్సాలో మాట్లాడుతూ సిపిఎం కాంగ్రెస్ పాలనల్లో అధికార దుర్వినియోగంజరిగిందని, అవినీతి కార్యాచరణ పెరిగిపోయిందని, అణిచివేత, పేదలపట్ల వ్యతిరేకత, గిరిజన వ్యతిరేక వైఖరితోప్రజలు విసిగిపోయారన్నారు. అలాగే ఉగ్రవాద జిమ్మికులు, విభజన సిద్ధాంతాలే గతంలో త్రిపురరాష్ట్రాన్ని యధేచ్ఛగా పాలించాయన్నారు. ఈతరహాల పాలనలతో ప్రజలు విసిగిపోయారని, జీవితాల్లో అన్నివైపులనుంచి నష్టపోయిన ప్రజలు ఇక విసిగి వేసారి బిజెపికి పట్టంకట్టారని, ఇపుడు గడచిన ఐదేళ్లుగా డబుల్ ఇంజన్ అభివృద్ధి నడుస్తోందన్నారు. ఈపార్టీలు ఇపుడు అధికార దాహంతో ఒక్కటయ్యాయని, మరోసారి చీకటి అధ్యాయం తెచ్చేందుకు అదేపనిగా పనిచేస్తున్నాయని ఆరోపించారు. త్రిపుర ప్రజలు కమలం గుర్తుకే ఓటు వేయాలని ఏనాడో నిర్ణయించుకున్నారని వారి ఆలోచనా ధృక్పథం కూడా మారిపోయిందన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షావలే కాకుండాప్రధానమంత్రి టిప్రాను ప్రస్తావించలేదు. కొన్ని చిన్న పార్టీలు ఓట్లను చీల్చేందుకు తాపత్రయపడుతున్నాయని పరోక్షంగా విమర్శలుచేసారు. కాంగ్రెస్; వామపక్ష పార్టీలుచేసే జిమ్మిక్కులకు లొంగిపోవద్దని, ఈరెండుపార్టీలు కేరళ రాష్ట్రంలో ఒకరిపై ఒకరు పోరాటంచేసారని, ఇపుడు త్రిపురలో రెండూ కలిసి పని చేస్తున్నాయంటేనే ప్రజలు అర్థంచేసుకోఓవాలన్నారు. అంతర్జాతీయ గేట్‌వేగాను, హాబ్‌గాను త్రిపురను తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. అన్నిరంగాల సర్వతోముఖాభివృద్ధికి త్రిపుర ప్రభుత్వంపనిచేస్తోందన్నారు. హైవేలు, ఇంటర్నెట్; రైల్వేలు, ఎయిర్‌వేలు వంటివాటితో రవాణా కనెక్టివిటీని పెంచా యన్నారు. త్రిశక్తి అభివృద్ధి కార్యాచరణతో ముందుక ుపోతున్నదన్నారు. అంబాసా ర్యాలీలోమోడీ గిరిజన జనాభాకు చేపట్టిన సంక్షేమాలను ఏకరువుపెట్టారు. త్రిపురలో చేపట్టిన సంక్షేమ అభివృద్ధి ఫలాలతో ఇపుడు గిరిజనులకు ఎంతోమేలుచేస్తున్నాయని వాటి ఫలాలను పొందగలుగుతున్నారన్నారు. మిజోరమ్‌లోని బ్రూ గిరిజన శరణార్థులకు 23 ఏళ్ల తర్వాత పూర్తి సెటిల్మెంట్ జరిగిందని వారికి త్రిపురలోనే శాశ్వత సెటిల్మెంట్ ఏర్పాటుచేసామని గుర్తుచేసారు. మొదటివిడతగా రెండుజిల్లాల్లో పర్యటించి ఎన్నికల ర్యాలీలునిర్వహించిన ప్రధానిమోడీ మరోసారి ఈనెల 13వ తేదీ పర్యటించనున్నట్లు తేలింది.

## టర్కీ లాంటి విపత్తుల వేళ ఫిజియో ఓ ఆశాకిరణం
### ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:** తుర్కియే, సిరియా భూప్రళయం వంటి విపత్తులు సంభవించిన వేళ బాధితులు కొత్త జీవితాన్ని తిరిగి ప్రారంభించడంలో ఫిజియోథెరపిస్టుల పాత్ర కీలకమని ప్రధానమంత్రి నరేంద్రమోడీ అన్నారు. అలాంటి క్లిష్ట సమయాల్లో ఫిజియోలు ఆశాకిరణంగా మారుతారని తెలిపారు. ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజియోథెరపిస్ట్ జాతీయ సదస్సులో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. అహ్మదాబాద్‌లో జరిగిన ఈ జాతీయ సదస్సులో ప్రధాని మోడీ వర్చువల్‌గా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా తుర్కియే, సిరియా భూకంప విపత్తును ప్రస్తావించిన ప్రధాని విపత్కర పరిస్థితుల్లో ఫిజియోథెరపిస్టులు బాధితులకు ఆశాకిరణంగా నిలుస్తున్నారు. ప్రమాదాలు, విపత్తుల్లో గాయపడినప్పుడు వారికి కేవలం శారీరక బాధే మాత్రం కాదు. మానసికంగానూ సవాళ్లు ఎదురవుతాయి. అలాంటి సమయంలో బాధితులకు ఫిజియో వైద్యం అందించి శక్తినివ్వడమేగాక కొత్త జీవితంపై ఆశను చిగురింపచేయగలరు అని మోడీ తెలిపారు. ఇక ఇలాంటి విపత్తుల తర్వాత అధిక సంఖ్యలో ఫిజియోథెరపిస్టుల అవసరం ఉంటుందని ప్రధాని అన్నారు. బాధితులకు మరింత విస్తృతంగా సేవలు అందించేందుకు వీలుగా ఫిజియోలు టెలీ మెడిసిన్ సదుపాయాన్ని వినియోగించుకోవాలని మోడీ ఈ సందర్భంగా సూచించారు.

## 25 వేలకు చేరిన భూకంపం మృతులు



### టర్కీలో గాయపడినవారు 80వేలకుపైనే
### సహాయక చర్యల్లో 40 వేలమంది సిబ్బంది

**అంకారా, ఫిబ్రవరి 11:** టర్కీ, సిరియాల్లో సోమవారం సంభవించిన భూకంపం వల్ల మరణించినవారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. ఈ రెండు దేశాల్లో మృతుల సంఖ్య 24,804కు చేరిందని టర్కీ అధికారులు, సిరియన్ ఆబ్జర్వేటరీ ఫర్ హ్యూమెన్ రైట్స్ పేర్కొన్నాయి. టర్కీలో 12,141 భవనాలు పూర్తిగా లేదా పాక్షికంగా ధ్వంసమయ్యాయని, గాయపడినవారి సంఖ్య 80 వేలు దాటిందని ఆ దేశ అధికారులు తెలిపారు. వారందరినీ ఆస్పత్రుల్లో చేర్చి చికిత్స అందిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. మొదటి ప్రకంపనాలు నమోదై శనివారం ఉదయానికి 120 గంటలు దాటడంతో శిథిలాల కింద చిక్కుకున్నవారిలో ఇంకా సజీవంగా ఎంతమంది ఉన్నారన్నది చెప్పలేని పరిస్థితి. అయితే, కొన్ని పరిస్థితుల్లో వారం వరకూ ప్రాణాలతో బయటపడే వీలుంటుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఇంకా స్వల్ప ప్రకంపనలు వస్తున్నా..సహాయక చర్యల్ని కొనసాగిస్తున్నారు. భారత్‌సహా పలు దేశాలకు చెందిన నిపుణులైన సహాయక సిబ్బందితో శిథిలాలను తొలగించే కార్యక్రమాన్ని వేగంగా కొనసాగిస్తున్నారు. సహాయక చర్యల్లో దాదాపు 32,000మంది టర్కీకి చెందినవారు, 8294మంది అంతర్జాతీయ రెస్క్యూ బృందాలకు చెందినవారు పాల్గొంటున్నారని టర్కీ అధికారులు తెలిపారు. భూకంపం సంభవించిన సమయంలో టర్కీలో దాదాపు 3000మంది భారతీయులు ఉన్నట్లు టర్కీలో భారత రాయబారి వీరేందర్‌పాల్ తెలిపారు. అయితే, వారిలో చాలా వరకు భూకంప ప్రాంతాల నుంచి బయటకు వచ్చారని ఆయన పేర్కొన్నారు. భూకంపం వల్ల భారతీయులెవరైనా మరణించారా..? అన్న దానిపై ఇంకా సమాచారం లేదు. టర్కీలోని హతయ్ ప్రావిన్స్‌లో ఓ పదిరోజుల పసిబిడ్డ శిథిలాల కింద చిక్కుకొని 90 గంటల తర్వాత సజీవంగా బయటపడటం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. ఆ పసిబిడ్డ పేరు యాగిజ్ ఉలాల్. అతడి తల్లిని కూడా సహాయక సిబ్బంది శిథిలాల నుంచి బయటకు తీశారు. గడ్డకట్టే చలిలో వారిద్దరూ సిమెంట్ స్థంభాల మధ్య ఉండగా సహాయక సిబ్బంది గుర్తించారు. చలి తీవ్రత ఉండటంతో చిన్నారిని ఒక థర్మల్ దుప్పటిలో చుట్టి ఆస్పత్రికి తరలించారు. గంటలపాటు చలిని తట్టుకొని ఆ చిన్నారి చురుగ్గానే ఉన్నాడని వైద్యులు తెలిపారు. కానీ, అతడి తల్లి మాత్రం నీరసించిన దశలో బయటపడింది. ఇద్దరికీ చికిత్స అందిస్తున్నారు.

## పుతిన్‌ను ఆపడం మోడీకి సాధ్యమే!
### వెల్లడించిన శ్వేతసౌధ ప్రతినిధి జాన్ కెర్బీ

**వాషింగ్టన్, ఫిబ్రవరి 11:** ఉక్రెయిన్‌పై రష్యా దురాక్రమణ ప్రారంభించి ఏడాది కావొస్తుంది. ఈ యుద్ధం ముగింపు కోసం పలు దేశాలు ప్రయత్నిస్తూనే ఉన్నాయి. ఈ ప్రయత్నంలో భారత ప్రధాని నరేంద్రమోడీ పేరు ప్రముఖంగా వినిపిస్తూనే ఉంది. తాజాగా ఇదే విషయంపై అమెరికా శ్వేతసౌధం స్పందించింది. రష్యా సైనిక చర్యను ఆపడంలో, యుద్ధం ముగింపు విషయంలో అధ్యక్షుడు పుతిన్‌ను భారత ప్రధాని ఒప్పించగలరా? అని అడిగిన ప్రశ్నకు శ్వేతసౌధ ప్రతినిధి జాన్ కెర్బీ సమాధానమిచ్చారు. పుతిన్ యుద్ధాన్ని నిలిపివేసేందుకు ఇంకా సమయం ఉందని నేను భావిస్తున్నాను. ప్రధాని మోడీ ఆయన్ను ఒప్పించగలరు. అందుకోసం ఆయన తీసుకునే ఏ చర్యలైనా మాకు అంగీకారమే. ఉక్రెయన్‌లో ప్రస్తుత పరిస్థితికి కారణమైన ఒకే ఒక్క వ్యక్తి పుతిన్. ఆ దురాక్రమణను ఆయన ఇప్పటికిప్పుడే ఆపగలడు. కానీ దానికి బదులు క్షిపణులను ప్రయోగిస్తున్నాడు. అక్కడి వ్యవస్థలను ధ్వంసం చేసి అక్కడి ప్రజలను మరింత ఇక్కట్లకు గురిచేస్తున్నాడు అని వెల్లడించారు. భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ మాస్కోలో పుతిన్‌తో సమావేశమైన మరుసటి రోజు ఈ స్పందన రావడం ప్రాధాన్యత సంతరించుకుంది. యుద్ధం మొదలైన దగ్గరి నుంచి మోడీ అటు పుతిన్, ఇటు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీతో పలుమార్లు మాట్లాడారు. గత యేడాది ఉజ్బెకిస్థాన్‌లో జరిగిన ఎస్‌సిఒ సదస్సులో భాగంగా పుతిన్‌తో సమావేశమయ్యారు. ఇది యుద్ధాం యుగం కాదంటూ సూచన చేశారు. ఈ మాటపై పాశ్చాత్య దేశాలు హర్షం వ్యక్తం చేశాయి.

## నటి చాహత్‌ఖన్నాకు రూ.100 కోట్ల పరువు నష్టం - నోటీసు పంపిన సుకేశ్ చంద్రశేఖర్

**ముంబయి, ఫిబ్రవరి 11:** మనీ లాండరింగ్ కేసులో అరెస్టయిన సుకేశ్ చంద్రశేఖర్..బాలీవుడ్ నటి ఛాహత్‌ఖన్నాకు రూ.100 కోట్ల పరువు నష్టం దావా నోటీసులు పంపాడు. తనపై చేసిన ఆరోపణలకు వారంరోజుల్లో క్షమాపణలు చెప్పాలని, లేదంటే న్యాయపరమైన చర్యలకు సిద్ధం కావాలని అతని తరఫు న్యాయవాది ద్వారా నోటీస్ పంపాడు. ఛావత్‌ఖన్నా ఆరోపణల వల్ల సుకేశ్ పరువు పోయిందని, మానసికంగా వేదనకు గురయ్యాడని న్యాయవాది ఆ నోటీస్‌లో పేర్కొన్నారు. ఛాహత్‌ఖన్నా.. బాలీవుడ్ సినిమాలతోపాటు టీవీ సీరియళ్లలో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. 'బడే అచ్చే లగ్తే హై' సీరియల్‌తో పాపులర్ అయింది. ఓ ఇంటర్వ్యూలో మాట్లాడ్తూ..సుకేశ్ తనను మోసం చేయడానికి యత్నించాడని,జైల్లో కలిసినపుడు తనను పెళ్లి చేసుకుంటానని ప్రపోజ్ చేశాడని ఆరోపించింది.


## మాండ్యలో బ్రహ్మచారుల 'పాదయాత్ర'
### 105 కిలోమీటర్ల మేర నిర్వహించనున్నట్లు వెల్లడి

**మాండ్య,(కర్ణాటక), ఫిబ్రవరి 11:** కర్ణాటకలోని మాండ్యలో అబ్బాయిలు పెళ్లిళ్లకు అమ్మాయిలు దొరక్క నానా యాతన పడుతున్నారు. వారంతా తమకు మంచి అమ్మాయి దొరకాలని పాదయాత్రచేయాలనినిర్ణయించారు. అక్కడ పెళ్లికాని బ్రహ్మచారులు మొత్తం 200 మంది గుమిగూడి మాండ్యనుంచి చామరాజనగర్‌జిల్లాలోని ఎంఎంహిల్స్ దేవాలయం వరకూ పాదయాత్ర చేపట్టనున్నారు. తమకు పెళ్లిచేసుకునేందుకు మంచి అమ్మాయి దొరికేలా ఆ దేవతా ఆశీర్వాదం పొందడమే ఈ యాత్ర ప్రధాన లక్ష్యమని చెపుతున్నారు. ఐతే గతంలో ఈజిల్లాలో భ్రూణహత్యలు ఎక్కువ జరిగేవని దీనికి ఇప్పుడు ఆ యువకులంతా తగిన మూల్యం చెల్లించుకుంటున్నారని ఒక మహిళారైతునేత చెపుతోంది. మైసూరుకి 40 కిలోమీటరన లదూరంలో ఉన్న మాండ్య జిల్లాలో వధువుల కొరత బాగా ఎక్కువగా ఉందని ప్రధానంగా వ్యవసాయ సంబంధిత పనులుచేసే యువతకు అమ్మాయిలు దొరకడం చాలా కష్టంగా ఉందని స్థానికులు చెపుతున్నారు. కాగా ఫిబ్రవరి 23నుంచి ఈ పాద యాత్ర ప్రారంభం అవుతుందని తెలుస్తోంది. 30ఏళ్ల పైబడిన 200 మంది యువకులు మొత్తం పాల్గొనాలని నిర్ణయించారు. ఈ పాదయాత్రకు బ్రహ్మచారుల పాదయాత్ర అని పెట్టారు. ఈ యాత్రనుప్రకటించినపదిరోజుల్లోనే సుమారు 100 మందివరకూ పెళ్లికాని ప్రసాదులు తమపేర్లు నమోదు చేసుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈనెల 23న మద్దూరు తాలాకూలోని కెఎం దొడ్డిగ్రామం నుంచి ప్రారంభం అవుతుంది. మూడురోజుల్లో పాదయాత్ర 105 కిలోమీటంసాగి 25న ఎంఎం హిల్స్‌కు చేరుతుందని చెప్పారు.

## జైన్ యూనివర్సిటీలో అంబేద్కర్‌ను అవమానిస్తూ స్కిట్ - ఆరుగురు విద్యార్థుల సస్పెన్షన్

**బెంగళూర్, ఫిబ్రవరి 11:** జైన్ యూనివర్సిటీ నుంచి ఆరుగురు విద్యార్థులను సస్పెండ్ చేసినట్లు ఆ యూనివర్సిటీ అధికారి ఒకరు వెల్లడించారు. బెంగళూర్‌లోని జైన్ యూనివర్సిటీలో ఈ నెల 6న జరిగిన యూత్‌ఫెస్ట్‌లో ప్రదర్శించిన ఓ స్కిట్ వివాదాస్పదం కావడంతో ఈ చర్య చేపట్టినట్లు ఆ అధికారి పేర్కొన్నారు. యూనివర్సిటీలోని సెంటర్ ఫర్ మేనేజ్‌మెంట్ స్టడీస్ విద్యార్థులు ప్రదర్శించిన ఆ స్కిట్‌లో రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్‌తోపాటు దళితులను, రిజర్వేషన్లను అవమానించేలా ఆ స్కిట్ ఉన్నదని ఆరోపణలొస్తున్నాయి. ఆ స్కిట్‌కు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో దళిత సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. జరిగిన ఘటనపై యుజిసి మార్గదర్శకాలకనుగుణంగా క్రమ శిక్షణా కమిటీ ఆధ్వర్యంలో దర్యాప్తు జరిపించి, బాధ్యులైన విద్యార్థులపై చర్యలు తీసుకున్నామని ఆ అధికారి పేర్కొన్నారు.

## డిస్కమ్‌బోర్డుల్లో ఆప్‌నామినీలను తొలగించిన లెఫ్టినెంట్ గవర్నర్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:** ఢిల్లీకేంద్రపాలితప్రాంత రాష్ట్రంలోని ప్రైవేటు విద్యుత్‌పంపిణీ కంపెనీల్లో ఆమ్ ఆద్మీపార్టీ నియమించిన ఇద్దరుసభ్యులను లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా తొలగించారు. దీనితో ఆమ్ ఆద్మీపార్టీ ప్రభుత్వానికి లెఫ్టినెంట్ గవర్నర్ మరోషాక్ ఇచ్చినట్లయింది. ఆప్ అధికార ప్రతినిధి జాస్మిన్ షాను, నవీన్ ఎన్‌డి గుప్తాను విద్యుత్‌పంపిణీ సంస్థలనుంచి తొలగించారు. వారిని అక్రమంగా ప్రభుత్వ నామినీలుగా ప్రైవేటు యాజమాన్యాల పంపిణీ బోర్డుల్లో నియమించారని తేలింది. బివైపిఎల్, బిఆర్‌పిఎల్ కంపెనీలు అనిల్ అంబానికి చెందినవి. ఎన్‌డిపిడిసిఎల్ టాటా కంపెనీలకు చెందినది. ఆప్ నామినీలను వీటిలోనియమిస్తే ఇపుడు లెఫ్టినెంట్ గవర్నర్ వారిని తొలగించి వారి స్థానంలో సీనియర్ ప్రభుత్వ అధికారులను నియమించారు. ఆమ్ ఆద్మీ పార్టీ ఈ చర్యను రాజ్యాంగవ్యతిరేకమని, అక్రమమని వాదించింది. ఎన్నికైన ప్రభుత్వాలకు విద్యుత్‌లపై ఆదేశాలు జారీచేసే అధికారాలుంటాయని చెప్పింది. లెఫ్టినెంట్ గవర్నర్ సుప్రీంకోర్టు ఉత్తర్వులు, రాజ్యాంగాన్ని సైతం ఉల్లంఘించారన్నారు. సుప్రీంకోర్టు ఉత్తర్వులేమీ తనకు వర్తించవన్నట్లుగా లెఫ్టినెంట్ గవర్నర్ వ్యవహరించారని విమర్శించింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఇచ్చిననివేదిక ఆధారంగా వికె సక్సేనా వారిని తొలగించారు. ఆప్ నామినీలకు ఆర్థిక ప్రయోజనాలు కూడా కల్పించారని, ప్రభుత్వ నిధులతో ప్రైవేటు డిస్కమ్ సభ్యులుగా వారికి ఆర్థిక ప్రయోజనాలు సమకూరాయని సక్సేనాకు ఇచ్చిన నివేదికలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చెప్పారు. కేబినెట్ నిర్ణయాలమేరకే అన్ని డిస్కమ్‌లలోను నిరంతరం ఆడిట్‌జరుగుతోందన్నారు. ఆర్థికశాఖ, విద్యుత్ కార్యదర్శి, ఢిల్లీ ట్రాన్స్‌కోలు ఇపుడు ప్రభుత్వం తరపున అంబాని, టాటా అధీనంలోని డిస్కమ్‌లలో ఉంటారని షీలా దీక్షిత్ హయాంనుంచి ఇదే పరిస్థితి కొనసాగుతున్నదన్నారు. లెఫ్టినెంట్ గవర్నర్ తన నివేదిక సిఫారసుల్లో ముఖ్యమంత్రి కేజ్రీవాల్ ఆధ్వర్యంలోని ప్రభుత్వం పార్టీ ప్రతినిధులను బోర్డుల్లో నియమిం చిందన్నారు. ఢిల్లీప్రభుత్వానికి ప్రైవేటు డిస్కమ్ లలో 49శాతం వాటా ఉంది. అంతేకాకుండా సీనియర్ ప్రభుత్వ అధికారులను ఈ బోర్డుల్లో సభ్యులుగా నియమిస్తారు. డిస్కమ్‌బోర్డులు తీసుకునే నిర్ణయాలను వీరు పరిశీలనచేస్తారు.

**మళ్లీ మొదలయిన ఎల్జీ వర్సస్ ఆప్ కోల్డ్‌వార్**

## పాతపద్ధతిలోనే అమెరికా వీసాల పునరుద్ధరణ!

**వాషింగ్టన్, ఫిబ్రవరి11:** అమెరికాలో నివసిస్తున్నవారు వీసా పునరుద్ధరణ కోసం స్వదేశానికి వెళ్లాల్సిన అవసరం లేకుండా నిబంధనలు మార్చుతూ బైడెన్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకోబోతోంది. హెచ్1బి, ఎల్1 వంటి వీసాల పునరుద్ధరణ ప్రక్రియకు సంబంధించి పాత విధానమైన డొమెస్టిక్ వీసా రీవ్యాలిడేషన్‌ను అమెరికా పునరుద్ధరించబోతోంది. దీనివల్ల వేలాది హెచ్1బి,ఎల్1 వీసాదారులకు ప్రయోజనం చేకూరనుంది. ముఖ్యంగా భారత టెకీలు అధికంగా లాభపడతారు. గతంలో హెచ్1బి వీసా కలిగిన వారు తమ వీసా పునరుద్ధరణ లేదా స్టాంపింగు కోసం అమెరికాను విడిచి బయటకు వెళ్లాల్సిన అవసరం ఉండేది కాదు. 2004 వరకు ఇదే విధానం కొనసాగింది. ఆ తర్వాత ఇందులో మార్పు చేశారు. హెచ్1బి వీసా రెన్యువల్ కోసం స్వదేశానికి వెళ్లి, అక్కడి యూఎస్ కాన్సులేట్ కార్యాలయాల్లో వీసా పొడిగింపు ప్రక్రియను పూర్తి చేయాలని నిబంధనలు మార్చారు. దీనివల్ల అమెరికా నుంచి స్వదేశాలకు వెళ్లినవారు మళ్లీ అమెరికాలో అడుగు పెట్టాలంటే కొన్నిసార్లు పాస్‌పోర్టులపై స్టాంపింగుకు సుదీర్ఘ సమయం పడుతోంది. ఈ నేపథ్యంలో పాత విధానాన్ని పునరుద్ధరించాలని నిర్ణయించినట్లు విదేశీ వ్యవహారాల శాఖ అధికార ప్రతినిధి తెలిపారు. ఏడాది చివరినాటికి ఈ విధానాన్ని ప్రయోగాత్మకంగా ప్రారంభిస్తామన్నారు. దీనివల్ల వీసాల పునరుద్ధరణకు స్వదేశాలకు వెళ్లాల్సిన శ్రమ తప్పుతుంది. అయితే ప్రారంభంలో ఎంతమందిని అనుమతించాలనే దానిపై ఇప్పుడే మాట్లాడాలనుకోవడం లేదని తెలిపారు. స్వల్ప సంఖ్యలో ప్రారంభించి ఒకటి రెండేళ్లలో క్రమంగా పెంచుకుంటూ వెళతామని చెప్పారు. మరోవైపు అమెరికా వీసాల కోసం భారత్‌లో కొండలా పెరిగిపోయిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించే మరో విధానాన్ని విదేశాంగ శాఖ అమలుచేస్తోంది. ఇతర దేశాల్లోని దౌత్య కార్యాలయాల్లోనూ వీసాల పరిశీలన ప్రారంభించాలని అమెరికా అధ్యక్షుడికి సలహా సంఘం చేసిన సిఫార్సు మేరకు చర్యలు చేపట్టారు.




## ఒక్కరోజులో కరోనా కేసులు 132
### దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,83,994

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి**
**హైదరాబాద్, ఫిబ్రవరి11:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 132 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,83,862 కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,51,315మంది కోలుకోగా 1797 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,750కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,37,264కి చేరగా, 79,88,762 మంది వరకు కోలుకున్నారు. 1,48,421మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 68,30,056కి చేరింది. అందులో 67,57,236మంది కోలుకున్నారు.71,579మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,73. 161చేరింది.అందులో 40,32, 732 మంది కోలుకున్నారు. 40,309మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35, 94,715కి చేరింది. అందులో 35, 56,622 మంది కోలుకున్నారు.

## ఐఎంఎఫ్ షరతులకు అనుగుణంగా ప్రజలపై పన్నుల భారం మోపేందుకు సిద్ధమైన పాక్



**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 11:** ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన పాకిస్థాన్..అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ(ఐఎంఎఫ్) నుంచి ఉద్దీపన ప్యాకేజీ అందుకోవడానికి ఆ సంస్థ విధించిన షరతులకు తలొగ్గుతోంది. ఐఎంఎఫ్‌ను సంతృప్తి పరిచేందుకు తమ దేశ ప్రజలపై పన్నుల భారం మోపాలని నిర్ణయించింది. ప్రజలపై పన్నుల భారాన్ని మోపడం ద్వారా రూ.17 వేలకోట్ల ఆదాయాన్ని సమకూర్చుకునేందుకు సిద్ధమైంది. ఉద్దీపన ప్యాకేజీ కోసం పాకిస్థాన్, ఐఎంఎఫ్ అధికారుల మధ్య 10 రోజులుగా చర్చలు జరుగుతున్నాయి. ఐఎంఎప్ ఉద్దీపన ప్యాకేజీ కింద ఇప్పటికే ప్రకటించిన 1.1 బిలియన్ డాలర్ల రుణం విడుదల విషయంలో ఈ చర్చలు జరిగాయి. అయితే, ఇంకా ఎలాంటి ఒప్పందం కుదరకముందే ఐఎంఎఫ్ అధికారులు శుక్రవారం వాషింగ్టన్ వెళ్లారు. దానిపై పాక్ ఆర్థికమంత్రి ఇషాక్‌దార్ మాట్లాడ్తూ..సోమవారం నుంచి వర్చువల్‌గా చర్చలు కొనసాగిస్తామన్నారు. రుణం కోసం ఐఎంఎఫ్ కొన్ని షరతులు విధించిందని తెలిపారు. ఈ నేపథ్యంలో తమ దేశ ఎకనామిక్ కోఆర్డినేషన్ కమిటీతో దార్ భేటీ అయ్యారు. ఈ భేటీలో కొన్ని పన్నులు విధించేందుకు ఆమోదం తెలిపారు. విద్యుత్‌పై ఒక్కో యూనిట్‌కు రూ.3.21 చొప్పున త్రైమాసిక సర్దుబాటులో భాగంగా, దీనికి అదనంగా స్పెషల్ ఫైనాన్సింగ్ సర్‌ఛార్జి కింద రూ.3.39 చొప్పున యేడాదిపాటు వసూలు చేయాలని నిర్ణయించారు. దీంతోపాటు ఇంధన సర్దుబాటు కింద ఒక్కో యూనిట్‌కు రూ.4 చొప్పున మూడు నెలలపాటు వసూలు చేయాలని నిర్ణయించారు. జనరల్ సేల్స్ ట్యాక్స్‌ను కూడా ఒక్క శాతంమేర పెంచాలని నిర్ణయించారు. పాక్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో విద్యుత్ ఛార్జీలతోపాటు నిత్యావసరాల ధరలు భారీగా పెరగనున్నాయి. ప్రస్తుతం పాక్ విదేశీ మారక నిల్వలు 3 బిలియన్ డాలర్ల దిగువకు చేరాయి. విదేశీ మారక నిల్వలు అడుగంటడంతో చమురు దిగుమతులపై తీవ్ర ప్రభావం పడింది. చాలా ప్రాంతాల్లో ఇప్పటికే పెట్రోల్ బంకులు ఖాళీ అయ్యాయి. పంజాబ్ ప్రావిన్స్‌లో నెలకుపైగా సరఫరా నిలిచిపోయిందని డాన్ పత్రిక పేర్కొంది. లాహోర్, గుజ్రన్‌వాలా, ఫైసలాబాద్‌లాంటి పెద్ద నగరాల్లోనూ ఇదే దుస్థితి నెలకొందని ఆ పత్రిక తెలిపింది. కొద్దిపాటి నిల్వలున్న బంకుల ముందు వాహనాలు కిలీమీటర్లకొద్దీ క్యూకడుతున్నాయి. పెట్రోల్ కొరత దృష్ట్యా ధరలు విపరీతంగా పెరిగాయి. లీటర్ పెట్రోల్ ధర రూ.250, లీటర్ డీజిల్ ధర రూ.262కు చేరుకున్నాయి.

## వైద్య సిబ్బందికి హార్యానాలో డ్రెస్‌కోడ్
### భారీ నగలు, మోడ్రన్ డ్రెస్‌లను అనుమతించమన్న ప్రభుత్వం

చండీగఢ్, ఫిబ్రవరి 11: ప్రభుత్వ ఆస్పత్రుల్లో పనిచేసే సిబ్బందికి హార్యానాలోని బిజెపి ప్రభుత్వం డ్రెస్ కోడ్ విధానాన్ని తీసుకొచ్చింది. ఇకనుంచి ఆస్పత్రి సిబ్బంది ఫంకీ హెయిర్‌స్టైల్, భారీ నగలు, మేకప్ వేసుకొని వస్తే విధులకు అనుమతించమని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఆరోగ్య కేంద్రాల్లో పనిచేసే సిబ్బందిలో క్రమశిక్షణ, ఏకత్వం, సమానత్వం ఉండాలనే ఉద్దేశంతోనే డ్రెస్‌కోడ్ విధానాన్ని రూపొందించినట్లు ఆ రాష్ట్ర ఆరోగ్యశాఖమంత్రి అనిల్ విజ్ తెలిపారు. ఆరోగ్య కేంద్రాల్లో పనిచేసే వైద్యులు, సిబ్బంది పనివేళల్లో విచిత్రమైన హెయిర్‌స్టైళ్లు, భారీ నగలు, మేకప్, పొడగాటి గోళ్లు, స్కర్టులు ధరించడాన్ని అనుమతించమని మంత్రి స్పష్టం చేశారు. పురుషులు మోడ్రన్ హెయిర్ స్టైళ్లతో రావొద్దని తెలిపారు. గోళ్లు శుభ్రంగా ఉండాలి, టీ షర్టులు, జీన్స్‌లు, లెదర్ ప్యాంట్లు, క్రాప్‌టాప్‌లవంటి దుస్తులు వృత్తిపరంగా కనిపించవని ఆయన పేర్కొన్నారు. ప్రొఫెషనల్‌గా కనిపించే ఫార్మల్ దుస్తులనే ధరించాలన్నారు. నర్సింగ్ క్యాడర్‌మినహా ట్రైనీలు తప్పనిసరిగా నల్లప్యాంట్, తెల్ల షర్ట్ ధరించాలన్నారు.

# దాతలకు పెద్ద పీట శివరాత్రికి ఆహ్వానాలు


భక్తకన్నప్ప ఉత్సవానికి మొదటి ఉభయదారులు బోయవారికి ఆహ్వాన పత్రిక అందిస్తున్న చైర్మన్

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 11 ప్రభాతవార్త**
శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో దాతలకు పెద్దపీట వేస్తున్నారు. గతంలో లా కాకుండా ఈ సారి భూరివిరాళాల్ని అందించే వారికి ఆలయం తరఫున ఆహ్వాన పత్రికల్ని అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని శాసనసభ్యుడు బియ్యపు మదు సూధనరెడ్డి, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆలయ ఇఓ వికె సాగర్‌బాబులు కలసి ఆహ్వాన పత్రికల్ని అందించి ఆహ్వానించనున్నారు.అలాగే దేవాదాయశాఖ మంత్రి, ఇతర మంత్రులతో పాటు దేవాదాయశాఖ కమిషనర్, కార్యదర్శుల్ని ఆహ్వానించారు.ఇక ఇక్కడకు వచ్చేదాతలకు అత్యధికప్రాధాన్యత ఇవ్వనున్నారు.ఈ నేపథ్యంలో ఆలయానికి ధూప దీప నైవేద్యాలకు దారి లేని రోజుల నుంచి తమ విరాళాలతో ఉత్స వాలు నిర్వహిస్తున్న అంశాలను,వారిని గుర్తించి ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీసివాసులు స్వతహాగా వారి ఇళ్ళకు వెళ్ళి ఆహ్వానాలు అందించారు. భూరి విరాళాల్ని అందించే దాతలకు స్వతహాగాఇళ్ళకు వెళ్ళి ఆహ్వాన పత్రికల్ని అందించటంతో ఉభయదారుల్లో ఎంతో సంతోషం వ్యక్తమౌతుంది, ఈ నేపథ్యంలో అపోలో వ్యవస్థాపకులు ప్రతాప్‌సి రెడ్డి కుటుంబం ఎన్నో విరాళాల్ని అందించారు. వారిని కలసి ఆహ్వాన పత్రికల్ని అందించారు. ఇక సినీనటుడు ప్రభుదేవ ప్రతి ఏడాది రూ.1.20లక్షలు విరాళాల్ని అందించారు.

## నేటి నుంచి గుంటూరు-గుంతకల్లు డబ్లింగ్ రైలు మార్గం పనులు
## - రైళ్ల నిర్వహణకు అంతరాయం

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో కీలకమైన గుంటూరు-గుంతకల్లు ప్రధాన రైలు మార్గంలో డబ్లింగ్ రైలు మార్గం పనులు యుద్ధ ప్రతిపాదికన జరుగుతున్నందున ఈ మార్గంలో తిరిగే పలు రైళ్ల రాకపోకలు నిర్వహణకు అంతరాయం ఏర్పడింది. గుంటూరు రైల్వే డివిజన్ పరిధిలో గుంటూరు-నంద్యాల సెక్షన్‌లోని మునుమాక-శావళ్యపురం-సంతమంగళూరు రైల్వే స్టేషన్‌ల మధ్య పూర్త అయిన డబ్లింగ్ రైలు మార్గానికి రైల్వే నెట్వర్క్‌కు అనుసంధాన పరిచే సాంకేతిక పనులు ప్రస్తుతం యుద్ధప్రాతిపదికన జరుగుతున్నాయి. ఈ మార్గంలో గుంటూరు-డోన్‌ల మధ్య తిరిగే నెంబర్ 17228 డైలీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసును ఈ నెల (12నేటి) నుంచి ఈ నెల 28వరకు, తిరుగు ప్రయాణంలో డోన్ నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17227 డైలీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 13 నుంచి మార్చి 01 వరకు 17 రోజులపాటు ఇరువైపులా రద్దు చేశారు. అలాగే రేపల్లె-మార్కాపురం-రేపల్లెల మధ్య తిరిగే నెంబర్ 07889/90 రోజు వారి ప్రత్యేక రైళ్లను ఈ నెల 12 (నేటి) నుంచి ఈ నెల 28 వరకు 17 రోజులపాటు గుంటూరు-మార్కాపురం ల మధ్య పాక్షికంగా రద్దు చేశారు. దీంతో ఈ రైళ్లు రేపల్లె-గుంటూరుల మధ్య మాత్రమే తిరుగుతుంది. ఈ డబ్లింగ్ ప్రాజెక్టులో భాగంగా గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని మల్కాపురం, రంగాపురం, బేతంచెర్ల రైల్వే స్టేషన్లలో జరుగుతున్న డబ్లింగ్ రైలు మార్గం సాంకేతిక అనుసంధాన పనుల కారణంగా హుబ్లీ-విజయవాడ-హుబ్లీల మధ్య తిరిగే నెంబర్ 17329/30 రోజువారి ఎక్స్‌ప్రెస్ రైళ్లను మార్చి 31 వరకు రంగాపురం రైళ్ల స్టేషన్‌లో హాల్టు/స్టాంపింగ్‌ను ఎత్తివేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

# నెల్లూరు కలెక్టరేట్‌లో అగ్నిప్రమాదం
## తగలబడింది పాత ఫర్నీచరేనన్న కలెక్టరేట్ అధికారులు



**నెల్లూరు అర్బన్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరులోని కలెక్టరేట్‌లో శనివారం ఉదయం అగ్నిప్రమాదం సంభవించింది. రెండో శనివారం సెలవు దినం కావడంతో సిబ్బంది ఎవరూ లేకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఉదయం 11 గంటల ప్రాంతంలో కలెక్టర్ కార్యాలయ భవనం పడమర వైపు ఉండే వాడుకలో లేని స్టోర్ రూమ్‌లో అగ్ని కీలలు చెలరేగాయి. ఒక్కసారిగా మంటలు పెద్దవి కావడంతో కలెక్టరేట్ సిబ్బంది అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. రెండు ఫైర్ ఇంజన్లతో అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. కలెక్టరేట్‌లో అగ్నిప్రమాదం జరగడంతో ఎంతో విలువైన పత్రాలు కాలిపోయి ఉంటాయని అందరూ భావించారు. దీనిపై స్పందించిన కలెక్టరేట్ అధికారులు అగ్నిప్రమాదం సంభవించిన స్టోర్ రూమ్‌లో విలువైన రికార్డులు ఏమీ లేవని స్పష్టం చేశారు. ఆ స్టోర్ రూమ్ వాడుకలోనే లేదన్నారు. అక్కడ పనికిరాని, వాడుకలో లేని ఫర్నిచర్, కుర్చీలు, టేబుళ్లు, కిటికీ ఫ్రేములు మాత్రమే ఉన్నాయని, అవే కాలిపోయాయని తెలియజేశారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ప్రమాదం సంభవించే అవకాశం కూడా లేదన్నారు. ఆ స్టోర్ రూమ్‌కు విద్యుత్ సౌకర్యం లేదన్నారు. చుట్టు పక్కల నుంచి నిప్పు రవ్వలు వచ్చి అక్కడ పడి ఉండవచ్చని అగ్నిమాపక సిబ్బంది భావిస్తున్నారు.

## బాబు డైరెక్షన్‌లో సిబిఐ నడుస్తుందా?
## సిబిఐలో చంద్రబాబు అనుచరులు ఉంటే వెంటనే వెల్లడించాలి
## - మాజీ మంత్రి పేర్నినాని



**విజయవాడ,ఫిబ్రవరి11,ప్రభాతవార్తప్రతినిధి:** సీబీఐలో చంద్రబాబు నాయుడు అనుచరులు ఉంటే వెంటనే వెల్లడించాలని ఏపీ మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య(నాని) కోరారు.వివేకానందరెడ్డి హత్య కేసులో సీబిఐకి ఎంపీ అవినాష్‌రెడ్డి వాంగూ మ్ములమిచ్చాడంటూ చంద్రబాబు చెప్పడం అనుమానాలకు తావిస్తోందన్నారు.ఆ విభాగంలో చంద్రబాబు మనుషులు ఉన్నారా? ఆయన సంచాలకత్వంలో సీబీఐ నడుస్తుందా! చెప్పాలన్నారు.వివేకానందరెడ్డి హత్య జరిగినప్పుడు చంద్రబాబే అధికారంలో ఉన్నారన్నారు.ఆయన ఎందుకు చార్జిషీటు వేయలేదని, అప్పుడు మీరేం చేసారని ప్రశ్నించారు.వివేకానందరెడ్డి భార్య,కుమార్తె, అల్లుడిని ఎందుకు విచారించలేదు.ఊళ్ళో ఉన్న కుటుంబాన్ని ఎందుకు విచారించలేదు.అప్పుడ వివేకానందరెడ్డి కుమార్తె చెప్పిన విషయాలపై విచారణ జరపలేదని ప్రశ్నించారు.వైకాంగ్రెస్‌పార్టీ ప్రధాన కార్యాలయంలో శనివారం నాని మీడియాతో మాట్లాడుతూ ఎన్టీఆర్ మరణంపైన,కోడెల శివప్రసాద్ ఆత్మహత్యపైన,ఎన్టీఆర్ కుమార్తె ఆత్మహత్యపైన చంద్రబాబు ఎందుకు పుస్తకాలు వేయలేదన్నారు.అచ్చెన్ననాయుడి శరీరం ఉందిగాని బుద్ధిలేదన్నారు.విషపురాతలతో చంద్రబాబు ఒక పుస్తకం అచ్చు వేయించాడని,దానిపై తన పేరుకుడా వేసుకోలేని పిరికి సన్యాసి చంద్రబాబు అన్నారు.పుస్తకంపై ఎక్కడా టీడీపీ పేరులేదు,ఇవన్ని అసత్యపు రాతలు కాబట్టే పేరు వేసుకునే ధైర్యంలేదన్నారు.చంద్రబాబు కుయుక్తులు,కుట్రలు చేసినా ,ఏ ప్రయత్నాలు చేసినా సీఎం జగన్ ఏం చేయలేరన్నావు. రాజకీయాల కోసం మహిళలను బజారున పడేసిన దురా మ్మర్గత చంద్రబాబుదన్నారు.ఇళ్ళలో ఉన్న మహిళల పోటోలు పుస్తకంలో అచ్చువేస్తారా!చంద్రబాబు లాంటి నీచ సంస్కృతి కలిగిన వ్యక్తి రాజకీయాల్లో ఎక్కడ లేడన్నారు.

## బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన కంటి వెలుగు
### ఇప్పటి వరకు 33,60,301 మందికి నేత్ర పరీక్షలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** కుల వృత్తి దర్జీపై ఆధారపడి జీవనం గడిపే మేరోళ్ల మురళిది నల్లగొండ పట్టణం సమీపంలోని భాస్కర్లబావి గ్రామం. కుట్టపనిపై వచ్చే ఆదాయంతో జీవనం గడిపే మురళికి చూపు సరిగా కనపబడేది కాదు. దీంతో చూపు సమస్య ఉండటం వల్ల రోజులకు కేవలం రెండు, మూడు గంటలు మాత్రమే పనిచేసేవాడు. అరకొర ఆదాయం ఉండడం చేత కుటుంబ నిర్వహణ కూడా అతీకష్టంగా ఉండేది. సమీపంలోని నల్లగొండ పట్టణానికి వెళ్లి నేత్ర వైద్యుడికి చూపించుకునే స్తోమత కూడా లేదు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించి అమలు చేస్తున్న కంటి వెలుగు కార్యక్రమం మురళికి ఎడారిలో ఒయాసిస్‌లా కనిపించింది. తమ గ్రామంలోనే ఏర్పాటు చేసిన కంటి వెలుగు వైద్య శిబిరానికి వెళ్లి పరీక్ష చేసుకోగా ముందుగా 2.5 పాయింట్ రీడింగ్ గ్లాసులు అక్కడికక్కడే అందజేశారు. ఈ అద్దాలతో తనకు స్పష్టంగా కనిపిసోతనందని ఈ కంటి వెలుగు కార్యక్రమం తనలాంటి ఎంతోన మంది నిరుపేద జీవితాల్లో వెలుగులు నింపిందని ఇంతమంచి కార్యక్రమం నిర్వహిస్తున్న సీఎం కేసీఆర్‌కు మురళి కృతజ్ఞతలు తెలిపారు. కంటి వెలుగు ద్వారా లబ్ధి పొందిన సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి గ్రామానికి చెందిన డి చంద్రకళ అనే మహిళ మాటల్లో.. కండులన మసక మసకగా కనిపిస్తుంతడే.. పొలం పని చేసేటప్పుడు కష్టమైతుండే.. ఆసుపత్రిలో చూపిద్దామంటే పైసలు లేకపాయే.. నా బతుకు గింతే అనుకున్న .. కేసీఆర్ సార్ పెట్టిన కంటి వెలుగుతో నా కండ్ల సూపు సక్కగైంది. నాతోపాటు ఎంతో మంది పేదల జీవితాలకు కంటి వెలుగు సూపును ప్రసాదించింది. కంటి వెలుగు శిబిరాలలో నాణ్యమైన వైద్య సేవలు అందడంతోపాటు అక్కడికక్కడే కంటి అద్దాలు ఇస్తుండటంతో జోగులాంబ గద్వాల్ జిల్లాలో కంటి వెలుగు క్యాంపులకు పెద్ద ఎత్తున గ్రామీణులు హాజరవుతున్నారు. వైద్యపరంగా తీవ్ర నిర్లక్ష్యం చూపిన మారుమూల గ్రామాల వద్దకే అత్యాధునిక పరికరాలతో, అనుభవజ్ఞులైన నేత్ర వైద్యులతో నిర్వహించే కంటి వెలుగు క్యాంపులకు పెద్ద ఎత్తున తరలి వచ్చి నేత్ర సంబంధిత వ్యాధులకు తగువైద్య సలహాలు తీసుకోవడం, కంటి అద్దాలు పొందడం, అవసరం ఉన్న వారికి రెఫరల్ గ్లాసులు పొందడం జరుగుతుంది. ఈ విధంగా రాష్ట్రంలోని మొత్తం 33 జిల్లాల్లోనూ కంటి వెలుగు కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది. ఈ రెండు విడత కంటి వెలుగు కార్యక్రమాల్లోనూ రికార్డు స్థాయిలో కంటి పరీక్షలు నిర్వహించి ప్రపంచ రికార్డు సాధించగలమని వైద్య, ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు అంటున్నారు.

# తెలుగు నాట క్రియాశీలకంగా పని చేస్తున్న 'అరసం'
## అఖిల భారత అభ్యుదయ రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి సుఖదేవ్‌సింగ్ సిర్సా



**తెనాలి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** సమాజంలోని అసమానతలను సామ్రాజ్యవాద విష సంస్కృత్కులను తనదైన భావజాలంతో ప్రశ్నిస్తూ ప్రజల్లో చైతాన్యన్ని నింపుతూ తెలుగు నాట క్రీయాశీకంగా పని చేస్తున్న సాహిత్య సంస్థ అరసం 19వ రాష్ట్ర సభలు తెనాలిలో జరుపుకోవడం అభినందనీయమని అఃల భారత అభ్యుదయ రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ సుఖదేవ్‌సింగ్ సిర్సా అన్నారు. గుంటూరు జిల్లా తెనాలిలో (అరసం) అభ్యుదయ రచయితల సంఘం 19వ రాష్ట్ర మహాసభలు, 80వ వార్షికోత్సవ వేడుకలు శనివారం తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో ఆహ్లాదభరిత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. తొలుత అరసం రాష్ట్ర గౌరవాధ్యక్షురాలు పి.సంజీవమ్మ అరసం పతాకావిష్కరణ చేశారు. ప్రొఫెసర్ గుజ్జర్లమూడి కృపాచారి, ప్రముఖ చిత్రకారులు ఎన్.వి.రామశాస్త్రి చిత్రించిన రచయితల చాయాచిత్ర ప్రదర్శన, పుస్తక ప్రదర్శలను ప్రారంభించారు. అనంతరం నేతి పరమేశ్వరశర్మ సాహిత్య వేదికపై జరిగిన ప్రారంభ సభకు మహాసభల ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి చెరుకుమల్లి సింగారావు స్వాగతం పలుకగా అరసం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ రాచపాళం చంద్రశేఖర్‌రెడ్డి అధ్యక్షత వహించిన సభలో సుఖదేవ్‌సింగ్ సిర్సా ప్రారంభోపన్యాసం చేశారు. సుప్రసిద్ధ అభ్యుదయ కవి డాక్టర్ కత్తి పద్మరావు తమ కీలక ఉపన్యాసంలో కారల్‌మార్క్స్ యొక్క మౌళిక సిద్ధాంతాలను ముందుకు తీసుకువెళ్ళడంలో అరసం 80వసంతాలు పూర్తి చేసుకోవడం గొప్ప విషయమని, దీని వెనుక ఎంతో విలువైన త్యాగాలు ఇమిడి ఉన్నాయన్నారు. తెలుగునాట తొలి అభ్యుదయ కవి వేమనగా అభివర్ణించారు. నాటి నుంచి నేటి వరకు అభ్యుదయ రచయితల సంఘం అభ్యున్నతి కోసం జరిగిన భావ సంఘర్షలను వివరించారు. దళిత బహుజనుల్లో వందల వేల వేమనలు తమ రచనల ద్వారా అభ్యుదయ సాహిత్యానికి వన్నెతెచ్చారని అన్నారు. ఆర్థిక విప్లవం, సామాజిక విప్లవం, సాహిత్యం విప్లవం, ప్రాధాన్యతలను వివరించారు. కులభూతాన్ని నిర్మూలించే క్రమంలో అభ్యుదయ సాహిత్యం ఒరవడిని గుర్తు చేశారు. అంబేద్కర్, పూలే ఆలోచనలు, ఆశయాలను అరసం మరింత ముందుకు తీసుకువెళ్ళాల్సిన అవసరాన్ని వివరించారు. మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షులు డాక్టర్ సాయిమాధవ్ బుర్రా స్వాగతోపన్యాసంలో ఆది నుండి అభ్యుదయ రచయితల సంఘం ప్రజల పక్షాన ప్రశ్నించడం ద్వారా తన ఉనికిని చాటుకుంటుందన్నారు. నేడు ఎదురవుతున్న అనేక సమస్యల పరిష్కారానికి అరసం సాహిత్య అవసరం ఎంతైనా ఉందని ఆ దిశగా అభ్యుదయ సాహిత్యం పోరాట పటిమతో ముందుకు వెళ్ళాల్సిన ఆవశ్యకతను వివరించారు. ఇదే సభలో నేతి పరమేశ్వరశర్మ స్మారక సంచిక క్రాంతిశర్మ కళాప్రస్థానం సంచికను ఆవిష్కరించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి అరసం గౌరవాధ్యక్షులు డాక్టర్ పి.సంజీవమ్మ, అఃలభారత కార్యదర్శి వినీత్‌తివారి, అరసం జాతీయ సమితి కార్యవర్గ సభ్యులు డాక్టర్ రాపోలు సుదర్శన్, అరసం ప్రధాన కార్యదర్శి వల్లూరి శివప్రసాద్, గని తదితర ప్రముఖులు భోజన విరామ సమయం వరకు జరిగిన సభలో ప్రసంగించారు. అనంతరం తెలుగు సాహిత్యం దశ,దిశ అనే అంశంపై జిఎస్ చలం ముత్తేవి రవీంద్రనాథ్, ప్రొఫెసర్ మేడిపల్లి రవికుమార్, ప్రొఫెసర్ కె.శ్రీదేవి, కలం ప్రహ్లాదలు తమదైన భావజాలంతో ప్రసంగించారు. ప్రొఫెసర్ ఎన్.ఈశ్వర్‌రెడ్డి అధ్యక్షతన తెలుగునాట=తెలుగుబాష గమనం,గమ్యం అనే అంశంపై జరిగిన సదస్సులో దివికుమార్, సత్యాజీ, సాకం నాగరాజు, యువశ్రీ మురళి, వక్తలుగా వ్యవహరించారు. అనంతరం విద్యార్థులకు అరసం నిర్వహించిన సాహిత్య, క్విజ్, వ్యాసరచన పోటీల విజేతలకు కనపర్తి బెన్‌హర్ ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు. సంపాదకులు చెరుకుమల్లి సింగారావు అమరావతి మిర్రర్ సంచిక ఆవిష్కరణలో జి.ఓబులేసు సంచికను ఆవిష్కరించగా పి.సంజీవమ్మ, క్రోసూరు రవికుమార్, వి.వి.ఆచార్యులు, శిఖా అకాష్ తదితరులు సంచిక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. తొలిరోజు కార్యక్రమంలో చివరిగా అభ్యుదయ కళాకారులు పలు జానపద గీతాలను ఆలపించారు. వివిధ ప్రాంతాల అభ్యుదయ కళాకారులు, అభుద్యయ సాహిత్య అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మీ నివాసాలు ఎకరాల్లో.. పేదల నివాసానికి సెంటు భూమా?
## - సిఎం జగన్‌ను ప్రశ్నించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ


శనివారం టిడ్కో గృహాల వద్ద మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ

**చిలకలూరిపేట (పల్నాడుజిల్లా), ఫిబ్రవరి11,ప్రభాతవార్త:** సిఎం జగన్ నివాసాలు ఎకరాలలో పేదల నివాసానికి సెంటు భూమా అని ముఖ్యమంత్రిని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ ప్రశ్నించారు. శనివారం 52 ఎకరాలలో టిడ్కో గృహలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న కాలనీలను ఓట్ల కాలనీలుగా మారుస్తున్నారని విమర్శించారు. స్వంతింటి కల నెరవేరుస్తానని చెప్పి టిడ్కో గృహ లబ్దిదారులకు ఒక్క రూపాయితో రిజిస్ట్రేషన్లు చేయిస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి మాటతప్పి, మడెం తిప్పి మహిళలను దారుణంగా వంచించారని రామకృష్ణ అన్నారు. గత ప్రభుత్వ హయంలో నిర్మించిన టిడ్కో గృహలను 4 సంవత్సరాలుగా వారికి ఇవ్వకుండా, అరకొరగా మాత్రమే టిడ్కో ఇళ్లను లబ్దిదారులకు అందచేస్తున్నారని ఆరోపించారు. ఇచ్చిన ఇళ్లకు కూడా సరైన మౌళిక వసతులు కల్పించలేదని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి జగన తాడేపల్లి, హైదరాబాద్, బెంగుళూరులో ఎకరాల ప్రాంగణంలో ఇళ్లు నిర్మించుకొని పేదలకు ఇచ్చిన సెంటు భూమి, ఇళ్లను కూడా వారికి ఇవ్వకపోవటం దారుణమన్నారు. జగనన్న కాలనీలలో పెరిగిన నిర్మాణ వ్యయంతో ప్రభుత్వం అందిస్తున్న 1.80లక్షలకు కనీసం పునాదులు కూడా పూర్తికావన్నారు. అదికారులు, పార్టీ ఎంఎల్ఎలు చెపుతున్నా ముఖ్యమంత్రి వారి వ్యాటలు పట్టించుకోకపోవటం వల్లనే ఆ కాలనీలు నిర్మాణాలు ఆగి పోయాయని అన్నారు. గృహ నిర్మాణం కోసం 5లక్షలు ప్రభుత్వం కేటాయించాలన్నారు. పట్టణ ప్రాంతాలలో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాలో 3 సెంట్లు ఇచ్చి పేద ప్రజలు కూడా గౌరవంగా ఇళ్ల నిర్మించుకునే విధంగా ప్రభుత్వం చొరవచూపాలని డిమా ండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి ఎ మారుతి వరప్రసాద్, చిలకలూరిపేట ఏరియా కార్యదర్శి నాగబైరు సుబ్బాయమ్మ, వినుకొండ ఏరియా కార్యదర్శి బి శ్రీనివాసరావు, ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ సుభాని, రైతుసంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తాళ్లూరి బాబూరావు, రాము, ఏఐటియూసి ఏరియా అధ్యక్షులు పేలూరి రామారావు, సిపిఐ నాయకులు చెరుకుపల్లి నిర్మల, కందిమళ్ల వెంకటేశ్వర్లు, చౌటుపల్లి నాగేశ్వరరావు, సృజన్, శివలీల, లలితకుమారి, బొంతా భగత్‌సింగ్, నాయుడు శివకుమార్, పోటు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


హోంమంత్రి తానేటి వనితను కలిసిన ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను, జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్‌సిపి యువనేత సామినేని వెంకటకృష్ణప్రసాదు

## చిల్లకల్లు పోలీస్‌స్టేషన్ నిర్మాణానికి స్థలం ఏర్పాటుచేయాలి
### హోం మంత్రి వనితను కోరిన ప్రభుత్వవిప్ ఉదయభాను

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మం డల కేంద్రమైన చిల్లకల్లులో ప్రధాన రహదారిపక్కనగల పోలీస్‌స్టేషన్ రోడ్డు విస్తరణలో కొంత భాగం పోతున్నందున పోలీస్‌స్టేషన్ నిర్మాణానికి స్థలం ఏర్పాటుచెయ్యాలని ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను, జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్‌సిపి యువనేత సామినేని వెంకటకృష్ణప్రసాదు ఏపి రాష్ట్ర హోమ్‌మంత్రి తానేటి వనితను కలుసుకుని కోరారు. తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గంలోని హోంమంత్రి కార్యాలయంలో శనివారం కలుసుకున్నారు. రోడ్డు విస్తరణకు మార్గం సుగమంచేస్తూ ఎంపిడిఓ కార్యాలయ సమీపంలోని ప్రభుత్వస్థలంలో నూతన పోలీస్‌స్టేషన్‌ను ఏర్పాటుచేసేందుకు స్థలం కేటాయింపజేయాలని కోరారు. ఇందుకు మంత్రి వనిత సానుకూలంగా స్పందించారని విప్ ఉదయభాను తెలిపారు.

## దమ్ముంటే నాపై కేసులు పెట్టండి
### తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి సవాల్ విసిరిన మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి



**అనంతపురం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త బ్యూరో** టిడిపి నేత తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి మరోసారి తొడకొట్టారు. ప్రత్యర్థులపై పరుష పదజాలంతో విరుచుకుపడుతూ మీసం మెలేశారు. దమ్ముంటే నాపై కేసులు పెట్టండి అంటూ ఛాలెంజ్ విసిరారు. శనివారం అనంతపురంలో తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో జెసి ప్రభాకర్‌రెడ్డి ఆవేశంతో మాట్లాడుతూ9.. ఇటీవల తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి జెసి ప్రభాకర్‌రెడ్డిపై హాట్ కామెంట్స్ చేసిన విషయం తెలిసిందే. అన్ని కేసులు ఉన్న వ్యక్తిని ఎందుకు అరెస్టు చేయలేదంటూ ఎమ్మెల్యే పెద్దారెడ్డి ప్రశ్నించారు. జెసిని లోపల వేయకుంటే ఎస్పీ కార్యాలయం ముందు ధర్నా చేస్తానని ఎమ్మెల్యే హెచ్చరించారు. తాజాగా బిఎస్-3 వాహనాల కొనుగోలులో జరిగిన అక్రమాలను మరోసారి పెద్దారెడ్డి తెరపైకి తెచ్చారు. నకిలీ ఇన్సురెన్స్ డాక్యుమెంట్లు అంశంపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై విలేకర్ల సమావేశంలో జెసి ఒక్కసారిగా ఫైర్ అయ్యారు. ఇప్పటికే వాహనాల అక్రమ రిజిస్ట్రేషన్‌కి సంబంధించిన విషయంలో 156 రోజులు కడప సెంట్రల్ జైలులో ఉండి బాధపడ్డారు. అని అదే అంశంపై పెద్దారెడ్డి మరోమారు కేసులు పెట్టాలని డిమాండ్ చేయడాన్ని ఆయన ప్రశ్నించారు. ఎమ్మెల్యే పెద్దారెడ్డిపైనా వ్యక్తిగత దూషణలకు దిగారు. దమ్ముంటే తనపై మరోసారి నకిలీ ఇన్సురెన్స్ విషయంలో కేసు నమోదు చేయాలని ఛాలెంజ్ చేశారు. పెద్దారెడ్డి మాటలు విని అధికారులు ఎవరు ఇలాంటి పనులు చేయరని తెలిపారు. ఏదైనా వాహనం రిజిస్ట్రేషన్ చేయాలంటే చట్ట ప్రకారం ఉండాల్సిన డాక్యుమెంట్లు అన్ని ఉండాలి అని జెసి చెప్పారు. గతంలోనే ఈ విషయంపై కేసులు నమోదయ్యాయి. నకిలీ పత్రాలతో ఏ విధంగా రిజిస్ట్రేషన్ చేశారు. మళ్లీ నకిలీ భీమాపై కేసు పెట్టాలని ఎమ్మెల్యే చెప్పడం అవివేకం అని జెసి ప్రభాకర్‌రెడ్డి చెప్పారు. మేము కొనుగోలు చేసిన సమయంలో 63 వాహనాలను అశోక్ లైలాండ్ అమ్మకాలు సాగించింది. స్కాప్ అన్నప్పుడు విడిభాగాలు అమ్మాలి, మా వద్ద ఫుల్ వాహనానికి జిఎస్‌టి కట్టించుకున్నాను. ఇటీవల 22 వేల కార్లు హిమాచల్ ప్రదేశ్‌లో పట్టుకున్నారు. దేశంలో ఒక్క ప్రభాకర్‌రెడ్డి మినహా ఎవరిపైనా కేసులు పెట్టలేదు అని ప్రభాకర్‌రెడ్డి ఆక్రోశం వ్యక్తం చేశారు.

# జిల్లా పరీక్షల కమిటీలను నియమించిన ఇంటర్ బోర్డు

హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్తః తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 15 నుంచి ప్రారంభం కానున్న ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలకు జిల్లా పరీక్షల కమిటీలను నియమిస్తూ ఇంటర్ బోర్డు కార్యదర్శి ఆదేశాలు జారీ చేశారు. ఇందుకు సంబంధించిన కమిటీల కన్వీనర్లను, సభ్యులను బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్ శనివారం ప్రకటించారు. ఇప్పుడు నియమించిన కమిటీలు వార్షిక పరీక్షలతోపాటు.. మే, జూన్‌లో నిర్వహించే అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల వరకు కొనసాగుతాయని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. జిల్లా పరీక్షల కమిటీలు థియరీ పరీక్షలతోపాటు ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణను కొనసారని ఉత్తర్వులో పేర్కొన్నారు. జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి, నోడల్ ఆఫీసర్లు డెక్‌లకు కన్వీనర్లుగా కొనసాగుతారు. జిల్లాల్లోని సీనియర్ ప్రిన్సిపాల్, సీనియర్ లెక్చరర్ కమిటీ సభ్యులుగా కొనసాగుతారు. ఇంటర్ బోర్డ నియమించిన జిలాలన పరీక్షల కమిటీల కన్వీనర్లు, సభ్యులు నేటి(ఆదివారం) నుంచే జిల్లా హెడ్‌క్వార్టర్‌లో అందుబాటులో ఉండాలని ఆదేశాల్లో పేర్కొన్నారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో ఎక్కువ పరీక్షా కేంద్రాలు ఉన్న నేపథ్యంలో 5 మందితో కమిటీలను ఏర్పాటు చేయగా.. మిగిలిన జిల్లాల్లో కొన్నింటిలో ముగ్గురితో.. మరికొన్నింటిలో ఇద్దరితో కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ నెల 15న ప్రారంభం కానున్న ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా 2201 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు ఇంటర్ బోర్డు పరీక్షల నియంత్రణ అధికారి జయప్రదబాయి తెలిపారు. ఏ కాలేజీ యాజ మాన్యం కూడా విద్యార్థులకు హాల్ టికెట్లను ఇవ్వకుండా ఇబ్బంది పెట్టొద్దన్నారు. విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసుకొనేలా అన్ని సౌకర్యాలను కాలేజీల యాజ మాన్యాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా 2,62,153 మంది జనరల్ విద్యార్థులు, 93,298 మంది ఒకేషనల్ విద్యార్థులు ప్రాక్టికల్ పరీక్షలకు హాజరు కానున్నారు. జనరల్ విద్యార్థుల కోసం 1709 కేంద్రాలను ఏర్పాటు చేయగా.. ఒకేషనల్ విద్యార్థుల కోసం 492 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం సెషన్ పరీక్షలు 9 గంటల నుంచి 12 గంటల వరకు.. మధ్యాహ్న సెషన్ పరీక్షలు 2 గంటలనుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగనున్నాయి. ఈ నెల 15న ప్రారంభమయ్యే ప్రాక్టికల్ పరీక్షలు మార్చి 5 వరకు కొనసాగే అవకాశం ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.



# శాసనమండలి డిప్యూటీ చైర్మన్ అభ్యర్థిగా బండ ప్రకాష్ నామినేషన్ నేడు ఎన్నిక

**హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ ఎన్నికకు నోటిఫికేషన్ జారీచేసిన నేపథ్యంలో శనివారం బీఆర్ఎస్ తరఫున ఎమ్మెల్సీ బండ ప్రకాష్ నామినేషన్‌ను దాఖలు చేశారు. శాసన మండలి డిప్యూటీ చైర్మన్ ఎన్నికకు సంబంధించి ఈ నెల 9న నోటిఫికేషన్ జారీ చేసిన సంగతి తెలిసిందే. మండలి డిప్యూటీ చైర్మన్‌గా బండ ప్రకాష్ పేరును బీఆర్ఎస్‌అధినేత, సీఎం కేసీఆర్ శనివారం ఉదయం ప్రకటించగా, అనంతరం ఆయన నామినేషన్‌పత్రాలను శాసనసభకార్యదర్శికి అందజేశారు. నేడు(ఆదివారం) ఉదయం శాసనమండలి సమావేశాలు ప్రారంభం కాగానే డిప్యూటీ చైర్మన్‌ను ఎన్నుకుంటారు. డిప్యూటీ చైర్మన్ ఎన్నిక ముగిసిన అనంతరం సభ కొనసాగనుంది. తెలంగాణ శాసనమండలిలో బీఆర్ఎస్‌కు పూర్తి మెజారిటీ ఉన్న నేపథ్యంలో డిప్యూటీ చైర్మన్‌గా బండ ప్రకాష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యే అవకాశం స్పష్టంగా కనిపిస్తుంది. డిప్యూటీ చైర్మన్ ఎన్నిక అనంతరం ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చించనున్నారు.

# రేపు అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ బిఎడ్ స్పాట్ అడ్మిషన్లు

## ఉదయం 10 నుంచి 11 గంటల లోపు రిపోర్ట్ చేయాలి

**హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో బీఎడ్(స్పెషల్ ఎడ్యుకేషన్)లోని హెచ్ఐ కేటగిరీలో మిగిలిన సీట్లకోసం రేపు(సోమవారం) స్పాట్ అడ్మిషన్లను చేపడుతున్నట్టు యూనివర్సిటీ అధికారులు ప్రకటించారు. స్పాట్ అడ్మిషన్ల కోసం సోమవారం ఉదయం 10నుంచి 11గంటలలోపు రిపోర్ట్ చేసిన వారికి మాత్రమే అవకాశం ఇవ్వనున్నట్టు అధికారులు స్పష్టంచేశారు. విశ్వవిద్యాలయంలోని పరిపాలన భవనంలో స్పాట్ అడ్మిషన్స్ కౌన్సెలింగ్‌ను నిర్వహించనున్నారు. ఆసక్తిగల అభ్య ర్థులు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని అధికారులు సూచించారు. యూనివర్సిటీ నిర్వహించిన ఎంట్రన్స్ పరీక్షను రాసి అందులో ర్యాంక్ పొందిన అభ్యర్థులు స్పాట్ అడ్మిషన్లకు హాజరు కావల్సి ఉంటుం దని అధికారులు తెలిపారు. సీట్ల ఖాళీలు, ఇతర వివరాలకు యూనివర్సిటీ అధికారిక వెబ్‌సైట్‌లో చూడాలని కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న విద్యార్థి సేవల విభాగం ఇంఛార్జ్ డైరక్టర్ డాక్టర్ ఎల్వికే రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# 14న కొండగట్టు రానున్న సిఎం కెసిఆర్

## హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ భాస్కర్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఈనెల 14న జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టుకు రానున్నట్లు సమాచారం. ఇటీవల కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానం అభివృద్ధికి రూ.100 కోట్లు కేటాయించిన విషయం తెలిసిందే. శనివారం సాయంత్రం కొడిమ్యాల మండలం నాచుపల్లి జేఎన్టీయూ కళాశాలలో హెలిప్యాడ్‌ను జగిత్యాల ఎస్పీ భాస్కర్ పరిశీలించారు. ఆదివారం కొండగట్టుకు ప్రముఖ ఆర్కిటెక్ ఆనంద్ సాయి రానున్నారు. కొండగట్టు అభివృద్ధికి ఆనందసాయి మాస్టర్ ప్లాన్ రూపొందించడానికి వస్తున్నట్లు సమాచారం.

# ఆన్‌లైన్ పదోన్నతుల్లో నాట్ విల్లింగ్ ఆప్షన్ సౌకర్యం కల్పించాలి

## పండిట్స్, పిఇటిలకు పదోన్నతులు ఇవ్వాలి

## 5571 పిఎస్‌హెచ్‌ఎం పోస్టులను మంజూరు చేయాలి

## ఎస్‌టియూ టిఎస్ రాష్ట్ర కార్యవర్గం తీర్మానం

**హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం కొనసాగుతున్న ఉపాధ్యాయుల పదోన్నతుల్లో నాట్ విల్లింగ్ ఆప్షన్‌ను కల్పించాలని ఎస్‌టీయూ టీఎస్ డిమాండ్ చేసింది. ఉపాధ్యాయ పదోన్నతుల్లో నాట్ విల్లింగ్ ఇచ్చేందుకు అవకాశం కల్పించి సీనియారిటీ ప్రాతిపదికన తర్వాతి వారికి పదోన్నతి కల్పించాలని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి సదానందం గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం పర్వతరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం సంఘం రాష్ట్ర కార్యాలయంలో కార్యవర్గ సమావేశం సదానందం అధ్యక్షతన జరిగింది. పదోన్నతులతో అన్ని జీహెచ్‌ఎం ఖాళీలను భర్తీ చేయాలని సమావేశంలో తీర్మానం చేసినట్టు తెలిపారు. జీహెచ్‌ఎంలుగా పదోన్నతులు పొందిన స్కూల్ అసిస్టెంట్స్ ఖాళీలను పూర్తిస్థాయిలో నిండేవిధంగా దతుపరి స్కూల్ అసిస్టెంట్ ప్రమోషన్లకు చూపించాలన్నారు. న్యాయపరమైన చిక్కులను తొలగించ పండిత, పీఈటీల అప్‌గ్రేడేషన్ ప్రక్రియను ఈ పదోన్నతులతోనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 5571 పీఎస్‌హెచ్‌ఎం పోస్టులను మంజూరు చేసి పదోన్నతులతో భర్తీ చేయాలని రాష్ట్ర కార్యవర్గం తీర్మానం చేసిందని తెలిపారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎస్‌టీయూ సీనియర్ నాయకులు బి భుజంగరావును గెలిపించేలా ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని తీర్మానించినట్టు సదానందం గౌడ్ తెలిపారు. ఎంప్లాయీస్ హెల్త్‌స్కీం కంట్రీబ్యూషన్ విషయంలో రూపొందించే మార్గదర్శకాల్లో సీపీఎస్ ఉద్యోగులు వారి డిపెండెంట్స్‌కు పదవీ విరమణ, మరణానంతరం హెల్త్‌స్కీం అమలును వర్తింప చేయాలని డిమాండ్ చేశారు.

# కెటిపిఎస్ ఏడోదశ కోల్‌ప్లాంట్‌లో ప్రమాదం

## ఎఇతో పాటు మరో ఇద్దరు ఆర్టిజన్లకు తీవ్ర గాయాలు

## మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలింపు

## టిఎస్‌జెన్కో యాజమాన్యంతో మాట్లాడిన ఎంపీ నామా నాగేశ్వరరావు

**పాల్వంచ, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** పాల్వంచ కేటీపీఎస్ ఏడో దశ కోల్ ప్లాంట్‌లోని ఎల్‌టీ మాడ్యూల్‌లో శనివారం ప్రమాదం సంభవించింది. ఆ సమయంలో అక్కడ విధులు నిర్వహిస్తున్న ఏఈ విజయ్, ఇదనదరు ఆర్టిజన్లు వరదరాజులు, మల్లికార్జున్‌లకు తీవ్ర గాయాలయ్యాయి. ఎల్‌టీ మాడ్యూల్‌ను తీయడానికి ప్రయత్నించే క్రమంలో ఏఈ, ఇద్దరు ఆర్టీజన్లు ప్రమాదానికి గురయ్యారు. అనుకోకుండా మంటలు రావడంతో ముఖాలకు, చేతులకు, శరీరంపై తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న కేటీపీఎస్ యాజమాన్యం హుటాహుటిన తొలుత కేటీపీఎస్ ఆస్పత్రిలో ప్రథమ చికిత్స చేయించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించారు. ఇదే విషయాన్ని సీఈ పాలకుర్తి వెంకటేశ్వరరావు మీడియాకు వివరించారు. కోల్‌ప్లాంట్ మాడ్యూల్ ఎదురుగా ఉండి ఓపెన్ చేయడంతో ప్రమాదం చోటు చేసుకుందని, మెరుగైన వైదనయం కోసం హైదరాబాద్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.

కోల్‌ప్లాంట్‌లోని ఎలక్ట్రికల్ సిబ్బంది ఆధ్వర్యంలో బ్రేకర్ వద్ద మరమ్మతులు చేస్తుండగా ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో అక్కడ పనిచేస్తున్న ఏఈ



చికిత్స పొందుతున్న ఆర్టిజన్ వరదరాజులు, మల్లికార్జున్, ఎఇ విజయ్

సహా మరో ఇద్దరు ఆర్టీజన్లు ప్రమాదానికి గురైనట్లు తెలిపారు. అయితే ఈ ఘటన గురించి తెలుసుకున్న ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు కేటీపీఎస్ ప్రమాదం విషయాన్ని జెన్కో సీఎండీ దేవులపల్లి ప్రభాకర్‌రావు, డైరెక్టర్లతో ఫోన్‌లో మాట్లాడారు. బాధితులకు మెరుగైన చికిత్స అందించాలని సూచించారు.

# శ్రీచైతన్య నాలెడ్జ్ హాబ్- కోచింగ్ కేంద్రాలు ప్రారంభం

## ఐఐటీ, నీట్ శిక్షణలో విప్లవాత్మకంగా.. ఆఫ్టర్-స్కూల్ కోచింగ్ కోసం ఏర్పాటు

**హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** శ్రీచైతన్య భారత విద్యారంగంలో ఒక విప్లవం. గత 38 ఏళ్లగా క్వాలిటీ ఎడ్యుకేషన్‌కి కేరాఫ్ అడ్రస్‌గా మారి ఫలితాల్లో ప్రభంజనం సృష్టిస్తోన్న ఒక నమ్మకం. నర్సరీ నుంచి ఐఐటీ, నీట్, ఐఏఎస్.. శిక్షణ వరకు విద్యార్థుల సక్సెస్‌కి ఏది అవసరమో అది అందిస్తూ వారి లక్ష్యా లను దిగ్విజయంగా సాధింపచేస్తున్న ఒక సంచలనం. ఈ విజయ ప్రస్థానంలో మైలు రాయిగా ఇప్పుడు శ్రీచైతన్య మరో ముందడుగు వేసింది. ఆఫ్టర్-స్కూల్ కోచింగ్ సెంటర్స్‌గా శ్రీచైతన్య అడ్వాంటేజ్‌ని అందిస్తూ విద్యార్థుల అకడమిక్ లక్ష్యాలను నేరవేర్చడమే ధ్యేయంగా.. శ్రీచైతన్య విద్యాసంస్థల అకడమిక్ డైరక్టర్ ఇన్ఫినిటీ లెర్న్ కో-ఫౌండర్ సుష్మ బొప్పన శనివా రం నాలెడ్జ్ హాబ్- కోచింగ్ సెంటర్స్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ తాము ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన ఈ నాలెడ్జ్ హబ్ కోచింగ్ సెంటర్స్ ద్వారా ప్రతి ఒక్క విద్యార్థి అత్యుత్తంగా రాణించి తమ కలలను సాకారం చేసుకోవచ్చనీ, అందుకు అవసరమైన పూర్తిస్థాయి శిక్షణా సౌకర్యాలు ఈ అన్ని కోచింగ్ సెంటర్స్‌లో అందిస్తున్నామని తెలిపారు. ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధ, బెస్ట్ అకడమిక్ కరిక్యులమ్, బెస్ట్ ఫ్యాకల్టీ, బెస్ట్ ప్రొగ్రామ్స్‌తో రిజల్ట్ ఓరియంటెడ్‌గా కోచింగ్ ఉంటుందని వివరించారు. ప్రత్యేకంగా సబ్జెక్టులను బోధించడం, స్టడీ స్కిల్స్ వర్క్‌షాప్స్, టెస్ట్ ప్రిపరేషన్ క్లాసులతోపాటు వివిధ రకాల ప్రోగ్రాముల ద్వారా విద్యార్థుల్లోని పూర్తి సామర్థ్యాలను వెలికితీసి వారిని ప్రతిభావంతులుగా మార్చడంలో అనుభవజ్ఞులైన అధ్యాపకులచే శిక్షణ అందించడం జరుగుతుందని.. తద్వారా వారి లక్ష్యాలు సాధించడానికి ఈ కోచింగ్ సెంటర్స్ మంచి అవకాశాలనీ తెలియజేశారు. తొలి విడతగా 5 రాష్ట్రాలు .. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్రలో 11 బ్రాంచీలను ప్రారంభించినట్టు .. భవిష్యత్‌లో దేశవ్యాప్తంగా ఉన్న అన్ని పట్టణాల్లోనూ విస్తరిస్తామని తెలిపారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సవాళ్లను అర్థం చేసుకొని వారు విజయం సాధించడానికి ఇంటరాక్టివ్ బోర్డ్స్, కంప్యూటర్స్ మరియు ఆన్‌లైన్ లెర్నింగ్‌కి అవసరమైన మెటీరియల్ వంటి ఆధునిక సాంకేతికత మరియు వనరులతో నాలెడ్జ్ హబ్ కోచింగ్ సెంటర్స్‌ని తీర్చిదిద్దుతామని సీఈవో శేషగిరిరాజు తెలిపారు. శ్రీచైతన్య విద్యా సంస్థల అధినేత డాక్టర్ బీఎస్ రావు మాట్లాడుతూ ఐఐటీ, నీట్‌లకు కేరాఫ్ అడ్రస్‌గా మారిన శ్రీచైతన్య అడ్వాంటేజ్‌ని అందరు విద్యార్థులకు అందించడం ఎంతో శుభ పరిణామమని ,అందుకు డైరక్టర్లను, అధ్యాపక, అధ్యాకేతర సిబ్బందిని ఆయన అభినందించారు.




# తెలంగాణ వైద్యారోగ్య శాఖ పనితీరు వండర్‌ఫుల్

## కెసిఆర్,హారీశ్‌రావులకు అభినందనలు: అక్బరుద్దీన్ ఒవైసి



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి11:** వైద్య ఆరోగ్య శాఖ పద్దు సందర్భంగా శనివారం శాసనసభలో మాట్లాడిన ఎంఐఎం పక్ష నాయకులు అక్బరుద్దీన్ ఓవైసి తెలంగాణ వైద్యా ఆరోగ్య శాఖపై ప్రశంసల వర్షం కురిపించారు. సిఎం కెసిఆర్ తీసుకున్న గొప్ప నిర్ణయాలు,వైద్యా ఆరోగ్యశాఖ మంత్రి హారీశ్‌రావు చేస్తున్న కృషిని కొనియాడారు. వైద్య రంగంలో దేశంలోనే తెలంగాణ మూడో స్థానలో నిలవడం తెలంగాణ వైద్యారోగ్య శాఖ పనితీరుకు నిదర్శనమని తెలిపారు. జిహెచ్ఎంసీ ఆరోగ్యాన్ని బస్తీ దవాఖానలు పరిరక్షిస్తున్నాయని బస్తీ దవాఖనాలు వండర్‌ఫుల్‌గా వర్క్ చేస్తున్నాయన్నారు. పట్టణ పేదలకు ఎంతో మంచి సేవలు అందిస్తున్నాయని, సిఎం కెసిఆర్ ప్రారంభించిన గొప్ప చొరవ అని,దీన్ని ఇలాగే కొనసాగించాలని తెలిపారు. 2014 నుంచి ఇప్పటి వరకు పోల్చితే ఎంఎంఆర్ 92 నుంచి 43కి తగ్గిందని, జాతీయ సగటు-97, రాష్ట్రంలో ఐఎంఆర్ 39 నుంచి 24,దేశ సగటు 28 అని తెలిపారు. రాష్ట్రంలో అండర్ 5 మోర్టాలిటీ-41 నుంచి 23,దేశ సగటు 32 అని, రాష్ట్రంలో నియోనాటల్ మోర్టాలిటీ రేట్ 25 నుంచి 15కు తగ్గిందని, దేశంలో 20గా ఉందని తెలిపారు. రాష్ట్రంలో ఫుల్ ఇమ్యునైజేషన్ 68శాతంనుంచి 100 శాతానికి చేరిందన్నారు. దేశంలో 79శాతం ఉందన్నారు. రాష్ట్రంలో ఇనిస్టిట్యూషనల్ డెలివరీలు 91 నుంచి 97శాతం ఉండగా, దేశంలో 79శాతం ఉందని తెలిపారు. కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ సర్వే ద్వారా వచ్చిన ఈ ఇండికేటర్స్ వృద్ధి చూస్తే,దేశ ఆరోగ్య రంగంతో పోల్చితే తెలంగాణ ఎన్నో రెట్లు బాగుందని అక్బరుద్దీన్ ఓవైసి అన్నారు. ఈ సందర్భంగా సిఎం కెసిఆర్‌కు,ఎనర్జిటిక్ మంత్రి హారీశ్‌రా వుకు శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ఫైనాన్స్ అండ్ వైద్యా రోగ్యశాఖ మంత్రి హారీశ్‌రావు 24/7 ప్రజలకు అందుబాటులో ఉంటూ, అద్భుతంగా పని చేస్తారని, వైద్యారోగ్య శాఖ మంచి పనితీరు కనబర్చడంలో హారీశ్‌రావు కృషి ఎంతో ఉందని అభినందనలు,శుభాకాంక్షలు తెలిపారు.

# ఆరునెలల్లో పోడుపట్టాల హామీ ఏమైంది?: షర్మిళ

## అసెంబ్లీ వేదికగా ఆదివాసీలకు అవమానం

## ఒకప్పుడు డొక్కుస్కూటర్..ఇప్పుడు విమానాలు కొనేస్థాయికి..

## 3700కి.మీ.మైలురాయి దాటిన ప్రజాప్రస్థానం పాదయాత్ర



**నర్మెటతరిగొప్పుల, ఫిబ్రవరి11 ప్రభాతవార్త :** అసెంబ్లీ వేదికగా ఆదివాసీలకు అవమానం జరిగిందని, గిరిజనులను కబ్జాకోరులు, దురాక్రమణ దారులు అని సీఎం ఎలా అంటారని, ఆరునెలల్లో పోడుపట్టాలు అని హామీ ఇచ్చిన సన్నాసి ఎవడు అని వైఎస్ షర్మిళ ప్రశ్నించారు. జనగామ నియోజకవర్గంలో కొనసాగుతున్న ప్రజాప్రస్థానం పాదయాత్ర శనివారం 233వ రోజుకు చేరుకుంది. జనగామ జిల్లా నర్మెట మండలంలోని మరియపురం, తరిగొప్పుల, పోతారం మీదుగా సాగనున్న పాదయాత్రలో వైఎస్ఆర్ టీపీ చీఫ్ షర్మిల మాట్లాడుతూ కేసీఆర్ వెన్నుపోటు దారుడని, ఆయనను మించిన మోసగాడు ఎవరూలేరని ఆరోపించారు. హామీ ఇచ్చి మోసం చేయడం కేసీఆర్‌కు అలవాటేనన్నారు. బంగారు తెలంగాణ అని చెప్పి ఎనిమిదేళ్లయినా ఒక్క ఎకరాకు పోడుపట్టా ఇవ్వలేదని ఆరోపించారు. 2018లో ఇచ్చిన హామీని ఇంకా నెరవేర్చలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. 2019అసెంబ్లీలో ఆదివాసి బిడ్డల జన్మహక్కు అని అన్నారు. ఆరునెలల్లో ఇస్తామని నాలుగు ఏళ్లు దాటినా పట్టాలు ఇవ్వలేదని ఆరోపించారు. ధరణి పథకం పెట్టి తెలంగాణలో మీ కుటుంబం లక్షల ఎకరాలు దురాక్రమణ చేసిందని ఆరోపించారు. పోడు భూములు గిరిజనుల ఆస్తులని, వారికి భేషరతుగా పట్టాలివ్వాల్సిందేనని డిమాండ్ చేశారు.

**రికార్డు దిశగా ప్రజాప్రస్థానం పాదయాత్ర:** 3700కి.మీ.మైలురాయి దాటిన ప్రజాప్రస్థానం పాదయాత్ర సరికొత్త రికార్డు దిశగా కదులుతుంది. ఈసందర్భంగా తరిగొప్పుల మండలకేంద్రంలో వైఎస్ఆర్ విగ్రహాన్ని షర్మిల ఆవిష్కరించారు. అనంతరం షర్మిల మాట్లాడుతు 3700కిలోమీటర్లు నడిచింది నేనే అయినా నడిపించింది మీ అభిమానం అన్నారు. వైఎస్ఆర్‌కి మరణం లేదని మీ అభిమానం చూస్తుంటే అర్థమవుతుందన్నారు.

# ప్రజా సమస్యలపై పోరాటమే సిపిఐ ప్రధాన అజెండా

## జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి




శనివారం సిద్దిపేటలో మీడియాతో మాట్లాడుతున్న సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** ప్రజల కోసం పని చేయడం..ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయడమే సీపీఐ ప్రధాన ఎజెండా అని అ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో శనివారం నిర్వహించిన నియోజకవర్గ స్థాయి జనరల్ బాడీ సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. గ్రామ గ్రామన ప్రజలకు వద్దకు వెళ్లి పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన 8యేండ్ల నుంచి సామాన్య ప్రజల జీవన స్థితిగతులు అధ్వాన్నంగా మార యన్నారు. బిజెపి ప్రభుత్వం బడా పెట్టుబడి దారులకు ఊడిగం చేస్తూ దేశ సంపదంతా వారికి కట్టబెడుతుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ఒక్కొక్కటిగా అమ్మేస్తూ దేశాన్నే అమ్మేస్థితికి చేరుకుందన్నారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ తదితరులు మాట్లాడారు. సమావేశంలో సీపీఐ, ఏఐటీయూసి నాయకులు కిష్టపురం లక్ష్మణ్, శంకర్, జేరిపోతుల జనార్దన్, సుధాకర్, హరిఫ్, యాదగిరి, కళావతి, రాజయ్య, చంద్రం, మల్లేశం, నరేష్, ప్రవీణ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

**ధరణితో రైతులకు ప్రజలకు తప్పని తిప్పలు:** రాష్ట్ర ప్రభుత్వం తీసుకవచ్చిన ధరణి పోర్టల్‌తో రైతులకు ప్రజలకు తిప్పలు తప్పడం లేదని ధరణిలో ఉన్న లోసుగలపై చర్చించడానికి అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేయాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాట వెంకటరెడ్డి కోరారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా కార్యదర్శి మంద పవన్‌తో కలిసి అయన మాట్లాడారు. ధరణి పోర్టల్ సమస్యలను పరిష్కరించడంతో పాటు సర్వేనంబర్ల వారిగా సమగ్ర భూ సర్వే చేయాలన్నారు. అదాని గ్రూప్ పైన సమగ్ర విచారణ జరిపించాలన్నారు. పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలను కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విస్మరిస్తుందన్నారు. గత పాలకులు 70 యేండ్ల పాలనలో 56 లక్షల కోట్ల అప్పులు చేస్తే మోడీ సర్కారు రూ. 100 లక్షల కోట్లకుపైగా అప్పులు చేసిందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పేదలకు తీరని అన్యాయం చేస్తూ దుర్మార్గమైన పాలన సాగిస్తుందన్నారు. ప్రశ్నించే గొంతులను నొక్కివేస్తుందన్నారు. ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించడంతో పాటు ఇళ్లు నిర్మించుకోవడానికి రూ.5 లక్షల రుణం ఇవ్వాలన్నారు. వ్యవసాయ రంగానికి 24 గంటలు విద్యుత్ సరఫరా చేసి రైతులను అదుకోవాలన్నారు.

# టిఎస్ సెట్-2022కి 50,257 దరఖాస్తులు

## మార్చి 13 నుంచి 15 వరకు పరీక్షలు

## 29 సబ్జెక్టుల్లో పరీక్షల నిర్వహణ: మెంబర్ సెక్రటరీ మురళీకృష్ణ

**హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్(సెట్)-2022కి అత్యధికంగా 50,257 దరఖాస్తులు వచ్చాయి. అసిస్టెంట్ ప్రొఫెసర్స్, లెక్చ రర్స్‌గా అర్హత సాధించడం కోసం నిర్వహించే టీఎస్ సెట్-2022కి గతంలో నిర్వహించిన సెట్-2019కంటే ఎక్కువ దరఖాస్తులు వచ్చినట్టు సెట్ మెంబర్ సెక్రటరీ సీనియర్ ప్రొఫెసర్ సీ మురళీకృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మొతనం 29 సబ్జెక్టుల కోసం సెట్‌ను నిర్వహిస్తునట్టు తెలిపారు. సెట్-2022ని మార్చి 13, 14, 15 తేదిల్లో కంప్యూటర్ బేస్డ్ టెస్ట్(సీబీటీ) రూపంలో నిర్వహించనున్నట్టు తెలిపారు. సెట్-2022కి 50,257 దర ఖాస్తులు రాగా సెట్-2019కి 43,669 దరఖాస్తులు వచ్చినట్టు తెలిపారు. ఎక్కువ దరఖాస్తులు తెలుగుకు 7078 వచ్చినట్టు తెలిపారు. ఆ తరువాత లైఫ్ సైన్సెస్‌కి 6782, ఇంగ్లీష్‌కి 5143, గణితంకు 4317, కెమికల్ సైన్స్‌కి 4122, ఫిజికల్ సైన్స్‌కి 3086 దరఖాస్తులు వచ్చినట్టు తెలిపారు. తక్కువ దరఖాస్తుల ఫిలాసఫీకి 53 రాగా, లింగ్విస్టిక్స్‌కి 60, జీయోగ్రఫీకి 65,సంస్కృతంకి 114, జర్నలిజం అండ్‌మాస్ కమ్యూనికేషన్‌కి 121,ఎన్విరాన్ మెంటల్ సైన్స్‌కి 155 దరఖాస్తులు వచ్చినట్టు మెంబర్ సెక్రటరీ తెలిపారు. టీఎస్ సెట్-2022 పరీక్ష కోసం తెలంగాణలోని పాత 10ఉమ్మడి జిల్లా కేంద్రాల్లోనూ అలాగే ఏపీలోని 4 జిల్లా కేంద్రాల్లోనూపరీక్షను నిర్వహించనున్నట్టు తెలిపారు. విద్యార్థులకు నేడు(ఆది వారం), రేపు(సోమవారం)ఎడిట్ ఆప్షన్ సౌకర్యం కల్పించినట్టు చెప్పారు. మార్చి 1 నుంచి అభ్యర్థులు తమ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు.

# అసెంబ్లీ మీడియా పాయింట్

## రాజ్యాంగంపై గౌరవం లేని వ్యక్తులు నోరు అదుపులో పెట్టుకోవాలి

### బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు సుంకే రవిశంకర్, ఆరూరి రమేష్, దుర్గం చిన్నయ్య

**హైదరాబాద్, ఫిబ్రవరి 11,ప్రభాతవార్త:** తెలంగాణ సచివాలయం, ప్రగతిభవనాలను కూల్చి వేస్తామని జాతీయ పార్టీకి చెందిన ఇద్దరు రాష్ట్ర అధ్యక్షులు రాజ్యాంగాన్ని గౌరవం లేకుండా మాట్లాడుతున్నారని బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు మండిపడ్డారు. శనివారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్యేలు సుంకే రవిశంకర్, ఆరూరి రమేష్, దుర్గం చిన్నయ్యలు మాట్లా డారు. దేశంలో ఎక్కడ లేనివిధంగా తెలంగాణ సచివాలయాన్ని నిర్మించి దానికి బిఆర్ అంబేద్కర్ పేరు పెట్టుకుంటే బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కూల్చివేస్తామని అనడం సిగ్గుచేటు అన్నారు. అంబేద్కర్కు దేశంలో గౌరవం లేకుండా మాట్లాడుతున్నారని ఆరోపించారు. మరోవైపు రేవంత్‌రెడ్డి ప్రగతిభవన్ పేల్చివేస్తామని సైకో మాదిరిగా మాట్లాడుతున్నాడని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఇద్దరు నోరు అదుపులోకి పెట్టుకోవాలని హెచ్చరించారు. రాజకీయ లబ్ది, టివిల్లో కవరేజీల కోసం ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆరోపించారు. నూతన సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టుకుంటే బండి సంజయ్ ఓర్వలేక పోతున్నారని విమర్శించారు. అంబేద్కర్‌ను అవ మానపరుస్తున్న సంజయ్ దళిత సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బండి సంజయ్, రేవంత్‌రెడ్డికి మతి భ్రమించిందని,ఇద్దరినీ ఎర్రగడ్డలో జాయిన్ చేయాలని అన్నారు.

# ప్రజల అభీష్టం మేరకు నిర్ణయం హర్షణీయం

## కొల్లాపూర్ ఎమ్మెల్యే హర్షవర్థన్‌రెడ్డి, అచ్చంపేట్ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

**హైదరాబాద్, ఫిబ్రవరి 11,ప్రభాతవార్త:** కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని బోయలపల్లి తాళ్ల నర్సింహపల్లి రెండు గ్రామపంచాయితీలను కొనసాగిస్తూ నిర్ణయం తీసుకోవడం పట్ల కొల్లాపూర్ ఎమ్మెల్యే హర్షవర్థన్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. 2011లో ఉన్నవిధంగానే ప్రజల అభీష్టం మేరకు గ్రామపంచాయితీలుగా కొనసాగిస్తూ నిర్ణయం తీసుకున్నందుకు సిఎం కెసిఆర్‌కు, మంత్రి కెటిఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. అలాగే అచ్చంపేట మున్సిపాలిటీ నుంచి ఎనిమిది గ్రామాలను వేరుచేసి ప్రజల కోరిక మేరకు గ్రామపంచాయితీలుగా కొనసాగిస్తూ నిర్ణయం తీసు కోవడం పట్ల ఎమ్మెల్యే గువ్వల బాలరాజు హర్షం వ్యక్తం చేశారు. ప్రజాభీష్టం మేరకు నడుస్తున్న ప్రభుత్వం కాబట్టే ప్రజలు ఈ ప్రభుత్వానికి బ్రహ్మరథం పడుతున్నారన్నారు.

# సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

## సింగరేణి డైరెక్టర్ (ఇఅండ్ఎం) డి.సత్యనారాయణ



సోలార్‌ప్లాంట్‌పై అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న సింగరేణి డైరెక్టర్ సత్యనారాయణ

**నస్పూర్, ప్రభాతవార్త:** చెన్నూర్ పట్టణంలోని చెన్నూర్-2 ఇంక్లైన్ గని ఆవరణలో నిర్మిస్తున్న 11 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సింగరేణి డైరెక్టర్ (ఈఅండ్ఎం) డి.సత్యనారాయణ అన్నారు. శనివారం శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ కార్యాలయంలో జనరల్ మేనేజర్, ఏరియా అధికారులతో సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సింగరేణి డైరెక్టర్ మాట్లాడుతూ సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణ పనులను ఏడాది మే నెలలోగా పూర్తి చేసి విద్యుత్ ఉత్పత్తి చేయాలని, సోలార్ పవర్ ప్లాంట్ నుండి కిష్టాపూర్ సబ్‌స్టేషన్ వరకు విద్యుత్ లైన్ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ రమేష్, డిజియం (సివిల్) శివ రావు, ఎస్టేట్స్ ఆఫీసర్ వరలక్ష్మీ, ఎస్ఈ (ఏరియా వర్క్‌షాప్) సతీష్ చక్రవర్తి, ఐటి సీనియర్ ప్రోగ్రామర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కరోనా తాజా కేసులు-5

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి11:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు బాగా తగ్గాయి. శనివారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 5 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,546 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 3521 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,84,42,518 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,400మంది కోలుకోగా (99.51శాతం) గురువారం నలుగురు కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 25కు చేరింది. శనివారం జిహెచ్ఎంసి పరిధిలో 3 పాజిటీవ్ కేసు నమోదు అయింది.



వైద్య పరీక్షలు చేయించుకుంటున్న డైరెక్టర్ బలరాం నాయక్

# మల్టీస్పెషాలిటీ వైద్యసేవలకు సింగరేణి శ్రీకారం

## ఉద్యోగులకు, ప్రభావిత గ్రామాల్లో శిబిరాలు: డైరెక్టర్ బలరాం

**రామగిరి,ఫిబ్రవరి11,ప్రభాతవార్త:** ఖర్చుకు వెనకాడుగు వేయకుండా సింగరేణి సంస్థ మల్టీ స్పెషాలిటీ వైద్యసేవలకు శ్రీకారం చుట్టి సంస్థలోని ఉద్యోగులతో పాటు సింగరేణి ప్రాజెక్టు ప్రభావిత గ్రామాల్లో ప్రత్యేక శిబిరాలతో సేవలు చేయడంకు శ్రీకారం చుట్టిందని సంస్థ ఫైనాన్స్, పా, డైరెక్టర్ నేనావత్ బలరాం నాయక్ శనివారం పేర్కొన్నారు. వివరాల్లోకి వెళ్ళితే శనివారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లోని ఉద్యోగుల, అధికారుల, అవుట్‌సోర్సింగ్ సిబ్బంది కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మల్టీ స్పెషాలిటీ వైద్య శిబిరాన్ని పరిశిలించిన ఆయన ముందుగా వైద్య పరీక్షలను చేయించుకున్నారు. ఈసందర్భంగా సింగరేణి భవన్ సింగరేణి ప్రాంతానికి దూరంగా ఉండటం వల్ల ఇక్కడి ఉద్యోగులకు సౌకర్యం కోసం ఇటువంటి ప్రత్యేక శిబిరాలను గతంలో అనేకసార్లు ఏర్పాటు చేశామన్నారు. ఇకపై కూడా అవసరమైన క్యాంపులు నిర్వహించడంకు చర్యలుతీసుకోవడం జరుగుతుందన్నారు. అదే విధంగా ఈశిబిరంలో ఉద్యోగులు, అధికారులు, అవుట్‌సోర్సింగ్ సిబ్బంది ఉచిత క్యాంపును సద్వినియోగం చేసుకున్నారు. ఈక్రమంలో వివిధ పరీక్షల అనంతరం అవసరమైన వారికి సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలకు వైద్యనిపుణులు సిఫార్సు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులున్నారు.

# 'భోళాశంకర్' సెట్‌లో 'దర్శకేంద్రుడు' సందడి

మెగాస్టార్ చిరంజీవి, స్టైలిష్ మేకర్ మెహర్ రమేష్‌ల మెగా మాసివ్ యాక్షన్‌ఎంటర్‌టైనర్ 'భోళాశంకర్'.. షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.. ప్రస్తుతం హైదరాబాద్‌లో వేసిన మాసీవ్ కోల్‌కతా సెట్‌లో ఈసినిమా పాట చిత్రీకరణ జరుగుతోంది.. చిరంజీవి, కీర్తిసురేష్, మరికొందరు నటీనటులు,200 మంది డ్యాన్సర్లు పాల్గొంటున్నారు.. ఈపాట చిత్రీకరణ భారీఎత్తు సాగుతోంది.. ఈపాటకు శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ అందిస్తున్నారు. మహతి స్వరసాగర్ సంగీతం అందిస్తున్నారు. లెజెండరీ ఫిల్మ్ మేకర్ కె.రాఘవేంద్రరావు ఈసినిమా సెట్‌ను సందర్శించి టీమ్‌తో సరదాగా గడిపారు. మెగాస్టార్ చిరంజీవి బ్లాక్‌బస్టర్ 'చూడాలని వుంది'లోని సూపర్‌హిట్ సాంగ్‌ను చిత్రీకరించినపుడు కోల్‌కతా సెట్‌ను సందర్శించిన జ్ఞాపకాలను ఆయన గుర్తుచేసుకున్నారు. కోల్‌కతా బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న భోళా శంకర్ చాలా పెద్ద బ్లాక్‌బస్టర్ అవుతుందని టీంకు బెస్ట్ విషెస్ తెలిపార. కాగా 'వాల్తేరు వీరయ్య' విజయంపై మెగాస్టార్‌ను అభినందించటానికి భోళాశంకర్ సెట్‌కు కె.రాఘవేంద్రరావు విచ్చేశారు.. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం చిత్రీకరిస్తున్న పాట రామ్మ చిలకమ్మ.. లాగా చార్ట్‌బస్టర్ అవుతుందన్నారు. అంతేకాకుండా చూడాలని వుంది.. లాంటి బ్లాక్ బస్టర్ అవుతుందన్నారు. కాగా ఈచిత్రంలో తమన్నా హీరోయిన్‌గా నటిస్తోంది .కీర్తిసురేష్ చిరంజీవి సోదరిగా నటిస్తోంది.. క్రియేటివ్ కమర్షియల్స్‌తో కలిసి అనిల్ సుంకర ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. మహతి స్వరసాగర్ సంగీతం అందిస్తున్నారు.



కిశోర్ గరికపాటి ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. రఘుబాబు, రావు రమేష్, మురళీశర్మ, రవిశంకర్, వెన్నెల కిశోర్,తులసి, ప్రగతి, శ్రీముఖి, బిత్తిరి సత్తి,సత్య, గెటప్ శ్రీను రష్మీగౌతమ్, ఉత్తేజ్, ప్రభాస్‌శీను నటిస్తున్నారు.

## మాస్టర్ బ్లాస్టర్‌లో మెగాపవర్ స్టార్

క్రికెట్ మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్, మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ తాజాగా ఓ సందర్భంలో కలిశారు. ఆవివరాలిలా ఉన్నాయి. దాదాపు పదేళ్ల విరామం తర్వాత, దేశంలోనే తొలిసారిగా ఇక్కడ మోటార్ స్పోర్ట్స్ ఈవెంట్‌ను నిర్వహిస్తున్న సంగతి విదితమే. ఫార్ములా ఈ వరల్డ్ చాంపియన్‌షిప్ మొత్తం 16 రేసుల్లో భాగం గా రేస్-4 కోసం హైదరా ద్‌లోని హుస్సేన్ సాగర్



ప్రాంతాన్ని తీర్చిదిద్దారు. ఇందులో మొత్తం పలు దేశాలకు చెందిన 11టీంలు , 22 మంది డ్రైవర్స్ పాల్గన బోతున్నరు. ఈ గ్రాండ్ రేసింగ్ ఈవెంట్ కోసం హైదరాబాద్‌వాసులు ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు.. కాగా పలు వురు ప్రముఖులు కూడ హాజరయ్యారు. ఇందులో భాగంగా టాలీవుడ్ మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్, టీమిండియా క్రికెట్ మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్‌తో కలిసి ఈ వెంట్‌ను ఎంజాయ్ చేస్తున్న ఫొటోలు ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## 'వినరో భాగ్యము విష్ణు కథ' రిలీజ్ డేట్

మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో జీఎ2 పిక్చర్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న చిత్రం వినరో భాగ్యము విష్ణు కథ.. బన్నీవాసు నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. యంగ్ హీరో కిరణ్ అబ్బవరం హీరోగా నటిస్తుననఆనరు. ఈసినిమాలో కశ్మీర పర్దేశి హీరోయిన్‌గా నటిస్తోంది. తాజాగా ఈచిత్రం సెన్సార్ పూర్తిచేసుకుని క్లీన్ యుబైఎ సర్టిఫికెట్ అందుకుంది.. ప్రపంచ వ్యాప్తంగా ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 18న విడుదల చేస్తున్నారు.. ఈసందర్భంగా నిర్మాతలు మాట్లాడారు.. ఇప్పటి వరకు కిరణ్ చేసింది తక్కువ చిత్రాలే అయినా తను సెలక్టివ్‌గా కథలను ఎంచుకుంటూఇపుడు బిజీ ఆర్టిస్టుగా మారిపోయాడని అన్నారు. ఆయన నటించిన ఈచిత్రం విషయానికొస్తే. తిరుమల తిరుపతి నేపథ్యంలో తెరకెక్కుతోందన్నారు.. ఈసినిమాతో మురళి కిశోర్ అబ్బురు దర్శకుడిగా పరిచయం అవుతున్నారని అననఆనరు. చైతన్ భరద్వాజ్ సంగీత దర్శకత్వంలో ఈ చిత్రంలోని పాటలన్నీ అద్భుతంగా వచ్చాయన్నారు. ఫ్యామిలీ అంతా కలిసి కూర్చొని చూసేవిధంగా తెరకెక్కించదన్నారు. ఈనెల 18న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్టు తెలిపారు. ప్రేక్షకులందరూ ఈచిత్రాన్ని ఆదరించి, ఆశీర్వదించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.




## పట్టాభి కుటుంబానికి నమ్రత పరామర్శ

సూపర్‌స్టార్ మహేష్‌బాబు పర్సనల్ మేకప్ మాన్ పట్టాభితో మొదటి నుంచి మంచి అనుబంధం కలిగి ఉన్నారు. కాగా పట్టాభి తండ్రి అనారోగ్య కారణాలతో ఆకస్మికంగా మృతిచెందారు. కాగా, హైదరాబాద్‌లోనే ఉన్న మహేష్‌బాబు సతీమణి నమ్రత పట్టాభి తండ్రి మృతి విషయం తెలుసుకుని వెంటనే వారికి ఇంటికి వెళ్లి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. దీనికి సంబందించిన ఫొటో లు వైరల్ అయ్యాయి.




## బిచ్చగాడు-2 పుటేజ్ వీడియో



విజయ్ ఆంటోనీని స్టార్‌హీరోగా మార్చిన చిత్రం 'బిచ్చగాడు'.. ఈసినిమాకు సీక్వెల్‌గా బిచ్చగాడు-2 రూపొందుతోంది. ఈచిత్రాన్ని విజయ్ అంటోనీ ఫిల్మ్ కార్పొరేషన్ బ్యానర్‌పై ఫాతిమా విజయ్ అంటోనీ నిర్మిస్తున్నారు. ఈచిత్రంతో దర్శకుడిగా మారుతున్నారు. ఆయన దర్శకత్వంతో పాటు సంగీతం కూడ అందిస్తూ ఎడిటింగ్ బాధ్యతలు వహిస్తుండటం విశేషం.. ఈచిత్రంతో కావ్య థాపర్ హీరోయిన్‌గా నటిస్తోంది.. గతంలో విడుదలైన ఈసినిమా నుంచి మొదటి నాలుగు నిముషాల పుటేజ్‌ను రిలీజ్ చేశారు. ఈ వీడియోచూస్తుంటే బ్రెయిన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ అనే డిఫరెంట్ కాన్సెప్ట్‌తో ఈ మూవీ రానుందని తెలుస్తోంది.. ఈ వీడియో అందరినీ ఆకట్టుకుంది... సినిమా ఎలా ఉండబోతోంది అనే ఇంట్రెస్ట్ క్రియేట్ చేసింది. బిచ్చగాడు-2 చిత్రాన్ని ఈ ఏడాది సమ్మర్‌లో విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు. దేవ్ గిల్, హరీష్ పెరడి,జాన్‌విజయ్, రాధా రవి, మన్సూర్ ఆలీఖాన్,వైజీ, మహేంద్రన్,రాజా కృష్ణమూర్తి ఇతర పాత్రల్లో నటిస్తున్నారు.

## అజిత్ 'తువీవు' ఓఎస్టీ రిలీజ్

తలా అజిత్ కుమార్ హీరోగా తెరకెకికన తాజా యాక్షన్ థ్రిల్లర్ మూవీ 'తునీవు'.. తెలుగులో 'తెగింపు' టైటిల్‌తో రిలీజ్ అయిన ఈమూవీ నుంచి సక్సెస్ అందుకుంది. హెచ్ వినోద్ తెరకెక్కించారు. ఈ మూవీని జీ స్టూడియోస్‌తోకలిసి బాలీవుడ్ ప్రొడ్యూసర్ బోనీకపూర్ గ్రాండ్‌గా నిర్మించారు.. ఈ మూవీ ఇప్పటికే ప్రముఖ ఓటిటి మాధ్యమం నెట్‌ఫ్లిక్స్‌లోకూడ రిలీజ్ అయి బుల్లితెర ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది.. కాగా ఈ మూవీలో సాంగ్స్‌తో పాటు బ్యాగ్రౌండ్ స్కోర్‌కు మంచి స్పందన లభించింది. జీబ్రాన్ సంగీతం అందించిన ఈ మూవీ ఒరిజినల్ సౌండ్ ట్రాక్ (ఓఎస్టి)ను శనివారం సాయంత్రం అధికారికంగా రిలీజ్ చేశారు.. ప్రస్తుతం దీనికి ఫ్యాన్స్‌నుంచి మంచి స్పందన అందుతోంది.. మంజువారియర్, సముద్రఖని, అజయ్, వీర, జిఎం సుందర్ తదితరులు కీలకపాత్రల్లో నటించారు.





## 'కాంతారా-2' బాలీవుడ్ బ్యూటీ!

రిషబ్‌శెట్టి హీరోగా కన్నడ రంగం నుంచి గతేడాది వచ్చిన పాన్‌ఇండియా స్థాయిలో ప్రేక్షకుల ముందుకు వచ్చిన చిత్రం 'కాంతారా'.. కన్నడ సహా తెలుగు హిందీ భాషల్లో అద్భుత మైన విజయం సొంతం చేసుకుంది. ఈచిత్రానికి పార్ట్2నుకూడ రిషబ్, చిత్ర నిర్మాణ సంస్థ హోంబలే ఫిల్మ్స్ కూడ కన్ఫర్మ్ చేశారు. ఈచిత్రానికి సంబంధించి మరో ఆసక్తికరమైన అప్‌డేట్ బయటకు వచ్చింది. ఈచిత్రంలో ప్రముఖ బాలీవుడ్‌బ్యూటీ ఊర్వశి రౌతేలా కూడ నటిస్తున్నారని కన్ఫర్మ్ అయ్యింది. ఈమేరకు ఆమె తన ఇన్‌స్టా వేదికగా నటుడు రిషబ్‌శెట్టితోకలిసి ఉన్న ఫొటోను జతచేసి కాంతారా-2 పై పోస్ట్ చేశారు. అయితే ఈచిత్రంలో ఆమె నటిస్తుందో లేదో.. లేదా రిషబ్‌ను కలిసి నందుకు ఫొటో పోస్ట్‌చేసిందో తెలియాలంటే కొద్దిరోజులు వెయిట్ చేయాల్సిందే మరి.



## 'కళాతపస్వి' కంఠాభరణం 50యేళ్ల 'కాలం మారింది'



1972 కాలంలోనే దళిత సంక్షేమ ఆశయంగా ఆబాలగోపాలాన్ని అలరించిన చిత్రం 'కాలం మారింది'. మమత ప్రొడక్షన్స్ బ్యానర్‌లో ఒక విశిష్టగత చిత్రంగా రూపొందింది.. అన్ని తరాల కు ఒక ఆదర్శంగా నిలిచిపోయింది.. కాగా ఫాల్కే అవార్డు గ్రహీత దివంగత కె.విశ్వనాథ్ దర్శక త్వంలో ఈచిత్రం తెరకెక్కింది.. ఈచిత్రానికి జాతీయ, రాష్ట్రస్థాయిల్లో ఎన్నో అవార్డులు కూడ దక్కాయి.. ఈ చిత్రం ఇప్పటికి 50 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా అతిత్వరలో హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో విజయోత్సవాలు జరుపుకోవటానికి భారీ సన్నాహాలు చేస్తున్నట్టు చిత్ర నిర్మాత,సీనియర్ జర్నలిస్టు వాశిరాజు ప్రకాశం తెలిపారు.. దళిత సంక్షేమ శ్రేయోభిలాషులు, ఇంకా రాష్ట్ర ప్రభుత్వ అధికార వర్గాలకు ఆహ్వానం అందిస్తున్నట్టు తెలిపారు. ఈచిత్రం 1972లో విడులైందని, ఇప్పటికి 50 సంవత్సరాలు గడిచినా ఇప్పటికీ మరపురాని జ్ఞాపకాలు ఉన్నాయని ఆనందం వ్యక్తం చేశారు.. ఈ మేరకు ఆయన మాట్లాడారు 'కాలం మారింది' చిత్రానికి ఆర్థిక పరంగా తానే నిర్మాత అయినా ఈచిత్రాన్ని ఒక అందమైన రూపంగా అడుగడుగునా అద్భుత కృషితో దాదాసాహెబ్ ఫాల్కేఅవార్డు గ్రహీత దివంగత కె.విశ్వనాథ్ తీర్చిదిద్దారన్నారు. చిరస్థాయిగానిలిచే కిరటీ ధారణ చేయటం నిర్మాతగా నా మనస్సు, గుండె తలుపులు కట్టి నిత్యమూ చెప్పే నిజం అన్నారు. అందుకే ఈ సందర్భంగా దివంగత విశ్వనాథ్‌గారికి కృతజ్ఞతలు చెప్పుకుంటున్నానని అన్నారు. ఇక హీరో హీరోయిన్లు శోభన్‌బాబు, శారద తమ సొంత చిత్రంగా సహకరించారన్నారు.

## ప్రేక్షకులను థియేటర్లకు రప్పించే చిత్రమిది: కార్తికేయ

యువహీరో కార్తికేయ, డీజే టిల్లు సినిమా ఫేం నేహాశెట్టి జంటగా నటించిన చిత్రం బెదురులంక 2012... లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై ప్రొడక్షన్ నెంబర్ 3గా నిర్మాత రవీంద్ర బెనర్జీ ముప్పానేని నిర్మిస్తున్నారు. సి.యువరాజ్ చిత్ర సమర్పకులు. క్లాక్స్ దర్శకత్వం వహిస్తున్నారు.. తాజాగా విజయ్ దేవరకొండ సోషల్‌మీడియాలో సినిమా టీజర్‌నువిడుదల చేశారు. అనంతరం మీడియాతో యూనిట్ మాట్లాడింది.. హీరో కార్తికేయ మాట్లాడుతూ దర్శకుడు క్లాక్స్



తెలుసునని, ఆర్‌ఎక్స్ 100 డైరెక్టర్ అజయ్ భూపతి కూడ రిఫర్ చేయటంతో అతని కథ విన్నానని అన్నారు. స్క్రిప్టు విన్నాక ఇలాంటి కథ కోసమే వెయిట్ చేస్తున్నానని అన్పించిందన్నారు. వెంటనే ఇందులో పార్ట్ కావాలని భావించానని అన్నారు. ప్రేక్షకులను థియేటర్లకు రప్పించే చిత్రం అని అన్నారు. ఈ కారణంతోనే ఈసినిమాను చేసినట్టు తెలిపారు. ఈచిత్రం బ్లాక్‌బస్టర్ హిట్ అవుతుందన్నారు. ప్రతి సన్నివేశంలో ప్రతి క్యారెక్టర్ హీరో, ప్రతి సీన్ ఇంట్రెస్టింగ్‌గా ఉంటుం దన్నారు. కామెడీ, ఎమోషన్స్, ఫైట్స్, డ్యాన్స్ అన్నీ కథలో నుంచి వస్తాయన్నారు. చాలా బాగుంటుందన్నారు. నిర్మాతకు థాంక్స్ అన్నారు. కార్యక్రమంలో దర్శక, రచయిత, నటుడు బివిఎస్ రవి, నేహాశెట్టి, నిర్మాత బెన్నీ ముప్పానేని, చిత్ర దర్శకుడు క్లాక్స్ ప్రసంగించారు. ఎగ్జిక్యూటివ్ నిర్మాత దుర్గారావు, నటీనటులు రాజేశ్వరి, అనితా రాగ్, దివ్య నార్ని, కిట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## 'కోనసీమ థగ్స్' ఫస్ట్‌సింగిల్‌కు అనూహ్య స్పందన

పాన్‌ఇండియా స్థాయిలో ఇంటెన్స్ రా యాక్షన్ ఫిల్మ్‌గా ప్రముఖ డ్యాన్స్ మాస్టర్ బృందా గోపాల్ దర్శకత్వంలో తెరకెక్కుతున్నచిత్రం థగ్స్.. తెలుగులో కోనసీమ థగ్స్ పేరుతో విడుదల అవుతున్నఈ చిత్రాన్ని భారీ చిత్రాల నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ శిబు తమీన్స్ కుమార్తె రియా షీబు హెచ్‌ఆర్ పిక్చర్స్ బ్యానర్‌పై సమర్పిస్తూ జీయోస్టూడియోస్‌తో కలిసి నిర్మిస్తున్నారు. తమీన్స్ కుమారుడు హ్రిదు హరూన్ హీరోగా పరిచయం అవుతుండగా, సింహ, ఆర్‌కె సురేష్, మునిష్యంత్,



శరత్ అప్పనీ, అనస్వర రాజన్ ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు. థగ్స్ చిత్రానికి సంబంధించి విడుదల చేసిన క్యారెక్టర్స్ వీడియో, ట్రైలర్ ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది.. కోనసీమ బ్యాక్‌డ్రాప్‌లో జరిగే ఈచిత్రం ఆద్యంతం ప్రేక్షకులకు గ్రిప్పింగ్ ఎక్స్‌పీరియనన ఇచ్చేలా తెరకెక్కించారు దర్శకురాలు బృంద. హ్రిదు, హరూన్, శేషపాత్రలో మొదటి చిత్రంతోనే ఆడియెన్స్‌ను ఆకట్టుకునే నటన కనబరుస్తున్నారు.. ఈచిత్రానికి సంబంధించిన మొదటాఇ వీడియో సాంగ్‌ను యూనిట్‌విడుదల చేసింది.. అమ్మవారు కాళికా రూపంలో ఊరేగింపుగా వచ్చే సన్నివేశం బ్యాక్‌డ్రాప్‌లో ఈ పటను రోమంచితంగా చిత్రీకరించారు. ఈచిత్రాన్ని తెలుగు, తమిళ, కన్నడ, హిందీ భాషల్లో ఫిబ్రవరిలోనే భారీస్థాయిలో విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు.

## గ్రామీణ నేపథ్యంలో 'శాసనం'

శ్రీలిఖిత మూవీ మేకర్స్ పతాకంపై శ్రీను ముదిరాజ్ దర్శకత్వంలో నిర్మితమవుతున్న మూడో చిత్రం 'శాసనం'. పాటల రికార్డింగ్ కార్యక్రమంతో ప్రారంభమైంది.. అభినయ శ్రీనివాస్ రాసిన ..నింగి నేల సింగిడి జతతా..' అంటూ సాగే గీతాన్ని నందన్‌రాజ్ బొబ్బిలి సంగీత దర్శకత్వంలో తొలి పాటగా రికార్డు చేశారు. ఈచిత్రానికి శ్రీమతి మంజుల ముదిరాజ్ సమర్పకురాలిగా వ్యవహరిస్తున్నారు.. భారీ తారాగణంతో పాటు నూతన నటీనటుల ఎంపిక కూడ జరుగుతుంది.. వచ్చేనెల్లో షూటింగ్ ప్రారంభించి మూడు షెడ్యూల్స్‌లో షూటింగ్ పూర్తిచేస్తామని దర్శకురాలు శ్రీన ముదిరాజ్ తెలిపారు. శాసనం చిత్రం గ్రామీణ నేపథ్యంలో సాగే యాక్షన్,ప్రేమకథా చిత్రంగా ఉంటుందన్నారు.



# గ్రీన్ టీతో దంతరక్షణ




సమస్యల్లో పాచి ఒకటి. అది పళ్ల పుచ్చి పోవడానికి కారణమవుతుంది. గ్రీన్ టీ తీసుకోవడం వల్ల దీని బారి నుంచి బయట పడొచ్చు. గ్రీన్ టీలో 'ఎపిగల్లోకాటెజిన్ గాలెట్ ఉంటుంది. ఇది పన్ను పుచ్చిపోవడానికి కారణమయ్యే బ్యాక్టీరియాతో విపరీతంగా పోరాడుతుంది. కొన్నికొన్నిసార్లు మనం తీసుకునే ఫుడ్‌లోని చిన్నచిన్న తునకలు పళ్లలో ఇరుక్కుని, బ్యాక్టీరియాగా మారి దంత క్షయానికి కారణమవుతుంది. ఈ విషయంలోనూ గ్రీన్ టీ సాయపడుతుంది. బ్యాక్టీరియాను తగ్గించడంలో గ్రీన్‌టీ మచి రోల్ పోసిస్తుందన్న విషయం పలు అధ్యయనాల్లో రుజువైంది. నోటికి సంబంధించిన సమస్య గొంతు వెనక భాగానికి కూడా పాకుతుంది. అక్కడ బ్యాక్టీరియా పెరిగి నోటి దుర్వాసనకు కారణమవుతుంది. ఆ ప్రదేశాన్ని టూత్ బ్రెష్‌తో కూడా క్లీన్ చేయలేం. దాంతో ఒకసారి అక్కడ బ్యాక్టీరియా చేరాక, దుర్వాసనను దూరం చేయడం కష్టమైన పని దీనికి కూడాగ్రీన్ టీ ఉపయోగపడుతుంది. గ్రీన్ టీలోని పాలీ ఫెనాల్స్ ఈ బ్యాక్టీరియాను అడ్డుకోవడంలో సాయపడుతుంది. ❑

# పిల్లల మెదడుకు పదును



**పిల్లలకు బిల్డింగ్ బ్లాక్స్** ఓ సరదా వ్యాపకం. వాటిని వాళ్ల ముందు వేస్తే బ్లాక్స్‌ని రకరకాల ఆకృతుల్లో పేరుస్తూ గంటలు గంటలు వాటితోనే ఆడుతుంటారు. అయితే మెదడుకు పదును పెట్టే ఆ ఆటని ఇంట్లో మాత్రమే ఆడుకోగలరు చిన్నారులు. అదే బస్సులోనో, స్కూల్లో ఖాళీ టైమ్‌లోనే కూడా ఆడుకోవాలనుకునే పిల్లలకి ఈ బిల్డింగ్ బ్లాక్స్ పెన్సిల్ బాక్సును ఇస్తే సరి. అది చూడ్డానికి పెన్సిల్ బాక్సులాగా ఉంటుంది. అందులో పెన్సిళ్లు, పెన్నులు విడివిడిగా పెట్టుకోవచ్చు. దానిమూత పైభాగంలో బొడిపెలు ఉంటాయి. వాటిమీద గుచ్చడానికి రకరకాల రంగుల్లో ఉన్న బ్లాక్స్ కూడా ఈ బాక్సుతోనే వస్తాయి. ఆ బొడిపెల్లో ఈ బ్లాక్స్‌ను గుచ్చుతూ నచ్చిన డిజైన్‌ని చేసుకోవచ్చు. కావాలంటే ఆ డిజైన్‌ను అలాగే ఉంచేసుకోవచ్చు కూడా. చిన్నారులకు ఎంతో ఆసక్తికరంగా ఉండే ఈ పెన్సిల్ బాక్సులు పలు రంగుల్లో దొరుకుతున్నాయి. ❑



# తనలాంటి ఎంతోమందికి స్ఫూర్తిప్రదాత..



ప్రతి పుట్టుకకూ ఓ పరమార్థం ఉన్నట్టే.. ప్రాణాపాయ పరిస్థితుల్లో మళ్లీ బతికి బట్ట కట్టడం వెనుకా ఓ బలమైన కారణం ఉంటుందం టోంది హరియాణాలోని ఫరీదాబాద్‌కు చెందిన కిరణ్ కనోజియా. ప్రమాదవశాత్తూ ఎడమ మోకాలి కింది భాగాన్ని కోల్పోయిన ఆమె.. ఒక దశలో తీవ్ర మానసిక వేదనకు లోనైంది. దీనికి తోడు సమాజం నుండి నిరుత్సాహపూరిత మాటల్ని భరించింది. అయినా ఇవేవీ తన కలకు అడ్డుపడకూడదని బలంగా నిర్ణయించుకుంది. ఇక ఈ అమ్మాయి ఎట్టి పరిస్థితుల్లోనూ నడవలేదనుకున్న తన కాలికి బ్లేడ్‌తో కూడిన పెట్టుడు కాలిని అమర్చుకొని పరుగుపెట్టడం ప్రారం భించింది. ఆ పరుగు కిలోమీటర్లు, మైళ్లు దాటు కొని.. ఇప్పుడు దేశంలోనే తొలి మహిళా బ్లేడ్ రన్నర్‌గా ఆమెకు గుర్తింపు సంపాదించి పెట్టింది. విధికి ఎదురీది. తన తలరాతను తానే రాసుకున్న కిరణ్. ఇప్పుడు తనలాంటి ఎంతోమందికి స్ఫూర్తిప్రదాత..

కష్టాలే మనలో సంకల్ప బలాన్ని పెంచుతాయంటారు. నా చిన్నతనమూ ఇందుకు మినహాయింపు కాదు మేం ముగ్గురం తోబుట్టువులం. అమ్మానాన్నలు చదువుకోకపోయినా మమ్మల్ని ఉన్నత చదువులు చదివించాలని ఆరాటపడ్డారు. అందుకు తగ్గట్లుగానే కష్టపడి చదివి ఇంటర్మీడియట్ పూర్తిచేశాను. ఆ తర్వాత స్కాలర్‌షిప్ సహాయంతో బిటెక్ పూర్తిచేసి.. క్యాంపస్ సెలక్షన్స్‌లో హైదరాబాద్ ఇన్ఫోసిస్‌లో ఉద్యోగానికి ఎంపికయ్యా. ఆరు నెలలు తిరిగే సరికి ఆఫర్ లెటర్ అందుకున్నా.

**ఆరు నెలలు ఆస్పత్రి బెడ్ పైనే...** మంచి ఉద్యోగం, తల్లిదండ్రుల కలను నెరవేర్చానన్న ఆనందం. నన్ను ఉక్కిరిబిక్కిరి చేశాయి. ఈ సంతోషాన్ని డిసెంబరు 25న నా పుట్టిన రోజున అమ్మానాన్నలతో పంచుకోవాలని ముందు రోజు ఫరీదాబాద్ బయల్దేరా. రైలు దిగడానికి తలుపు దగ్గర నిల్చున్నా. అదే సమయంలో ఇద్దరు దుండగులు నా చేతిలో ఉన్న బ్యాగ్ లాక్కొని పారిపోయారు. దాంతో ప్రమాదవశాత్తూ కదిలే రైల్లోంచి కింద పడిపోయా. రైలు బోగీలు నా ఎడమ కాలి పైనుంచి వెళ్లిపోయాయి. మరుసటి రోజు కళ్లు తెరిచి చూసే సరికి ఆస్పత్రి బెడ్‌పై ఉన్నా. అప్పటికే వైద్యులు నా కాలికి సర్జరీ చేసి మోకాలి వరకు తొలగించారు. ఇకపై నేను నడవలేనని డాక్టర్లు చెప్పే మాటలు విని మానసికంగా కుంగిపోయా. 'ఒంటి కాలితో ఎలా ఉద్యోగానికి వెళ్లాలి?', నా కుటుంబానికి ఎలా అండగా నిలవాలి?' ఇలా ఎన్నో ప్రశ్నలు నన్ను వేధించేవి. ఈ ప్రతికూల తల మధ్యే కోలుకొని ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ కావడానికి ఆరు నెలలు పట్టింది. దీనికి తోడు ఈ సమాజం నన్ను చేతకాని దానిలా చూసింది. 'ఒక కాలు పోగొట్టుకుంది. అలాంటిది ఈ అమ్మాయి తన కాళ్లపై తాను ఎలా నిలబడగలదు?! అన్నట్లుగా మాట్లాడుకునే వారు. ఈ సమయంలోనే నాన్న నాకు అండగా నిలిచారు. నాట్యమయూరి సుధాచంద్రన్ జీవిత కథను నాకు వివరించి నాలో స్ఫూర్తి నింపారు.

**ఆత్మ విశ్వాసమే అడుగులేయించింది....** ఇలా నాన్న అండతో ప్రోస్థటిక్ కాలిని అమర్చుకున్న నేను.. నిదానంగా ఒక్కో అడుగు వేయడం ప్రారంభించా. ఇక నన్ను కుంగదీసే మానసిక ఆలోచనల్ని కట్టిపెట్టడానికి నా స్నేహితురాలి సలహా మేరకు హైదరాబాద్‌లోని 'దక్షిణ్ రీహ్యాబిలిటేషన్ సెంటర్'లో చేరాను. అక్కడే నా జీవితానికి అర్థం, పరమార్థం దొరికినట్లయింది. ఇకపై మును పటిలా నడవలేనేమో అనుకున్న నేను.. ఎలాగైనా పరిగెత్తాలని నిర్ణయించుకున్నా. ఇందుకు ఓ ప్రోస్థటిక్ డాక్టర్ సహకారం తోడైంది. నాలోని ఆత్మస్థైర్యాన్ని గుర్తించిన ఆయన.. ప్రోస్థటిక్ కాలికి బదులు బ్లేడ్ ప్రోస్థటిక్ కాలిని నాకోసం ప్రత్యేకంగా తయారు చేయించారు. ఇలా పెట్టుడు కాలితో నడక ప్రారంభించిన నేను క్రమంగా పరిగెత్తడం నేర్చుకున్నా. ఈ ఆత్మవిశ్వాసంతోనే మారథాన్‌లలో పాల్గొనడం మొదలుపెట్టా. 2014లో హైదరాబాద్ ఎయిర్‌టెల్ మరథాన్‌లో పాల్గొని తొలి మెడల్ అందుకున్నా. దాంతో నాలో ఆత్మవిశ్వాసం రెట్టింపైంది. ఒకప్పుడు కనీసం అడుగే వేయలేనని నన్ను కించపరిచిన ఈ సమాజం. ఇప్పుడు నన్ను ప్రశంసిస్తుంటే గర్వంగా అనిపిస్తోంది. దేశంలోనే తొలి మహిళా బ్లేడ్ రన్నర్‌గా గుర్తింపు పొందిన నాకు. ఢిల్లీ, ముంబయిల్లో జరిగే మారథాన్లను ప్రారంభించేందుకు ఆహ్వానాలూ అందుతున్నాయి.



**ఆ సంతృప్తి చాలు !........** ఇప్పుడు నేను పరిగెత్తడమే కాదు.. సైక్లింగ్, స్విమ్మింగ్.. వంటివీ అలవోకగా చేసేయగలను. మరోవైను వృత్తికీ సమప్రాధాన్యమిస్తూ ముందుకు సాగుతున్నా. నీతి ఆయోగ్, యూఎన్ ఇండియా నుంచి 2017లో ఉమన్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా అవార్డునూ అందుకున్నా. నా జీవిత లక్ష్యం ఒక్కటే. నాలా శారీరక వైకల్యాలున్న వారిలో స్ఫూర్తి నింపడం! ఈ క్రమంలో స్కూళ్లు, కళాశాలలకు వెళ్లి స్ఫూర్తిదాయక ప్రసంగాలివ్వడంతో పాటు ఇలాంటి వారికి కౌన్సెలింగ్ కూడా ఇస్తున్నా. అంత పెద్ద ప్రమాదం నుంచి బయటపడి పునర్జన్మ ఎత్తానంటే.. నేను చేయాల్సింది ఇంకా ఎంతో ఉందనిపించేది. ఈ క్రమంలో ఇలా నలుగురిలో స్ఫూర్తి నింపుతూ ముందుకు సాగడం సంతృప్తికరంగా అనిపిస్తోంది. మరోవైపు పెళ్లి చేసుకొని ఇద్దరు పిల్లల తల్లిగా అమ్మతనాన్నీ ఆస్వాదిస్తున్నా. ❑

### చెలీ చిట్కా

కొబ్బరిచిప్ప నుంచి కొబ్బరి సులభంగా రావాలంటే.. చిప్పని కాసేపు గ్యాస్ మంటపై అన్నివైపులా దోరగా కాల్చి చూడండి.

# వెరైటీగా వేపుళ్లు

వేపుళ్లు బాగానే ఉంటాయి కానీ.. ఎప్పుడూ ఒకేలా నూనెలో వేయించు కుని తినాలంటేనే విసుగు. అందుకే. ఆ వేపుడు కూరల్నే కాస్త మార్చి ఇలాంటి రుచుల్లో చేసి చూస్తే ఎలా ఉంటుందంటారూ..

## బీన్స్‌పై

**కావలసినవి :** బీన్స్: పావుకేజీ, కందిపప్పు: అరకప్పు, సెనగపప్పు, పావుకప్పు, ఎండుమిర్చి: అయిదు, నూనె: పావుకప్పు, ఆవాలు: చెంచా, మినపప్పు: చెంచా, కరివేపాకు రెబ్బలు: రెండు, జీలకర్ర: చెంచా, కొబ్బరి తురుము: పావుకప్పు, పసుపు: పావుచెంచా, ఉప్పు : తగినంత.

**తయారీ విధానం :** రెండు గంటల ముందుగా కందిపప్పు, సెనగపప్పును నానబెట్టుకోవాలి. ఆ తరు వాత ఈ రెండు పప్పు లూ, ఎండు మిర్చి, జీలకర్ర, కొబ్బరి తురుము, తగినంత ఉప్పు మిక్సీలో వేసుకుని మెత్తగా గ్రైండ్ చేసుకుని పెట్టుకోవాలి. సౌటమీద కడాయి పెట్టి రంఎదు చెంచాల నూనె వేసి అందులో రుబ్బిపెట్టుకున్న మిశ్రమాన్ని వేసి పొడిపొడిగా అయ్యేవరకూ వేయించుకుని తీసుకోవాలి. ఇప్పుడు మరో కడాయిని స్టౌమీద పెట్టి మిగిలిన నూనె వేసి ఆవాలు, మినపప్పు, కరివేపాకు వేయించి సన్నగా తరిగిన బీన్స్ వేసి ఓసారి కలిపి కాసిని నీళ్లు చల్లి మూత పెట్టాలి. బీన్స్ మగ్గుతున్నప్పుడు పసుపు, కొద్దిగా ఉప్పు వేసి కలపాలి. అయిదు నిమిషాలయ్యాక చేసిపెట్టుకున్న పప్పు మిశ్రమాన్ని ఇందులో వేసి కలిపి కూ పొడిపొడిగా అవుతున్నప్పుడు దింపేయాలి.



## ఆలూ మసాలా పై..

**కావలసినవి :** ఉడికించిన బంగాళాదుంపలు : మూడు, నూనె: పావుకప్పు, జీలకర్ర: చెంచా, మినపప్పు: అరచెంచా, సెనగపప్పు: అరచెంచా, ఉప్పు, తగినంత, కారం: అరచెంచా, కరివేపాకు రెబ్బలు : రెండు, ఆవాలు: అరచెంచా, పసుపు పావు చెంచా.

**మసాలాకోసం :** దనియాలు-జీలకర్ర సొంపు- వాము-గసగసాలు: చెంచా చొప్పున, ఆవాలు-మిరియాలు: అరచెంచా చొప్పున, దాల్చినచెక్క, చిన్నముక్క, యాలకులు: మూడు, ఎండుమిర్చి : నాలుగు



**తయారీ విధానం :** ముందుగా మసాలాకోసం పెట్టుకున్న పదార్థాలను బాణలిలో నూనెలేకుండా వేయించుకుని పొడి చేసుకోవాలి. స్టౌమీద కడాయి పెట్టి నూనె వేసి జీలకర్ర, మినపప్పు, సెనగపప్పు, ఆవాలు, కరివేపాకు వేయించుకుని బంగాళాదుంప ముక్కల్ని వేసి కలపాల. అవి వేగుతున్నప్పుడు తగినంత ఉప్పు, పసుపు, కారం వేసి మరోసారి కలపాలి. తరువాత ఇందులో చేసిపెట్టుకున్న మసాలాపొడిని మూడు చెంచాలు వేసి కలిపి.. కూరముక్కలకు ఆ మిశ్రమం పట్టిందనుకున్నాక దింపేయాలి.

## దొండకాయ పొడికూర

**కావలసినవి :** దొండకాయలు : పావుకేజి, పచ్చిమిరి : ఒకటి, కరివేపాకు రెబ్బలు: రెండు, ఆవాలు : అరచెంచా, జీలకర్ర : చెంచా, సెనగపప్పు: చెంచా, మినపప్పు: చెంచా, నూనె: రెండు టేబుల్‌స్పూన్లు, వెల్లుల్లి రెబ్బలు: రెండు, పసుపు: పావుచెంచా, ఉప్పు: తగినంత, కారం: అరచెంచా,



**పొడికోసం :** సెనగపప్పు మినప్పప్పు- ఎండుకొబ్బరిపొడి- నువ్వులు: ముప్పావు చెంచా చొప్పున, ఎండుమిర్చి: రెండు, వెల్లుల్లి రెబ్బలు : జీలకర్ర: చెంచా.

**తయారీ విధానం :** దొండకాయల్ని శుభ్రంగా కడిగి.. సన్నని ముక్కల్లా కోసి పట్టుకోవాలి. ఇపుడమసాలాకోసంపెట్టుకున్న పదార్థాలను దోరగా వేయించుకుని ఆ తరువాత పొడి చేసుకోవాలి. స్టౌమీద కడాయిని పెట్టినూనె వేసి.. ఆవాలు, జీలకర్ర, మినపప్పు, సెనగపప్పు, పచ్చిమిర్చి తరుగు, కరివేపాకు, వెల్లుల్లి వేయించుకుని దొండకాయ ముక్కలు వేసి బాగా కలిపి మూత పెట్టాలి. అయి నిమిషాలయ్యాక తగినంత ఉప్పు, పసుపు వేసి కలపాలి. దొండకాయ ముక్కలు మెత్తగా మగ్గాక చేసి పెట్టుకున్న మసాలాను మూడు చెంచాలు, ఎండుకొబ్బరిపొడి, కారం వేసిబాగా కలిపి స్టౌవ్ కట్టేయాలి.

## బెండకాయ వేపుడు

**కావలసినవి :** బెండకాయలు: అరకేజీ, సెనగపిండి : మూడు టేబుల్ స్పూన్లు, బియ్యంపిండి: రెండు టేబుల్ స్పూన్లు, కారం: ఒకటిన్నర చెంచా, పసుపు: పావుచెంచా, ఉప్పు: తగినంత, నూనె: వేయించేందుకు సరిపడా, పల్లీలు: పావుకప్పు, ఎండుకొబ్బరిపొడి: పావుకప్పు, కరిపేపాకు రెబ్బలు : రెండు




**తయారీ విధానం :** బెండకాయల్ని కాస్త పెద్ద ముక్కల్లా కోసి పెట్టుకోవాలి. ఈ ముక్కలపైన సెనగపిండి, బియ్యప్పిండి, అరచెంచా కారం, పసుపు, తగినంత ఉప్పు, చాలా కొద్దిగా నీళ్ల చల్లి.. ముక్కలకు పిండి పట్టేలా కలుపుకోవాలి. ఈ ముక్కల్ని కాగుతున్న నూనెలో కొద్దికొద్దిగా వేసుకుంటూ ఎర్రగా వేయించుకుని తీసుకోవాలి. అదే నూనెలో పల్లీలూ, కరివేపాకునూ విడివిడిగా వేయించుకుని తీసుకోవాలి. ఇప్పుడు బెండకాయ ముక్కలపై పల్లీలు, కరివేపాకు, మరికొంచెం ఉప్పు, మిగిలిన కారం, ఎండుకొబ్బరి పొడి వేసుకుని అన్నింటినీ కలిపితే సరి. ❑

# తోటపనితో ఆరోగ్యం



**తోటపని** చేయడం వల్ల శారీరక ఆరోగ్యంతోబాటే మానసిక సమస్యలూ తగ్గుతాయి అన్నది తెలిసిందే. అంతేకాదు, తోటపని చేయడంవల్ల మన రూపాన్ని మనం ప్రేమించడం కూడా పెరుగుతుందని చెబుతున్నారు. ఆంగ్లియా రస్కిన్ విశ్వవి ద్యాలయ నిపుణులు. నా ముక్కు బాగోలేదు. చేతులు లావుగా ఉన్నాయి. అనుకుంటూ బాధపడే వాళ్లు రోజు కాసేపు మొక్కల్లో పనిచేయడం వల్ల ఆ లోపాల్ని మరిచిపోవడమే కాదు, ఆత్మవిశ్వాసం పెరుగుతుంది అని చెబుతున్నారు. ఇందుకోసం వీళ్లు సుమారు 84మంది ఉద్యానవన ప్రేమికుల్నీ 81మంది తోటపని చేయనివాళ్లనీ ఎంపిక చేసి ప్రశ్నించారట. రెండో విభాగం వాళ్లతో పోలిస్తే మొదటి వర్గం వాళ్లు ఎక్కువ ఆత్మవిశ్వాసంతో కనిపించారట. వీళ్లకి తమ రూపంపట్ల ఎలాంటి ఫిర్యాదులూ లేవట. దీన్నిబట్టి ప్రకృతికి దగ్గరా ఉండేవాళ్లు చుట్టూ ఉన్న చెట్టునీపుట్టనీ ప్రేమించినట్లే తమ రూపాన్నీ అంతే ప్రేమిస్తారని చెబుతున్నారు. కాబట్టి నగర జీవితాన్ని గడిపేవాళ్లు తమకున్న కొద్ది స్థలంలోనే మొక్కలు పెంచుకోవడం వల్ల మానసిక సమస్యలూ లేకుండా ఆనందంగా జీవిస్తారట. ❑



### అంతర్వాణి

# ప్రార్థనే బలమైన ఆయుధం

'యెహోవా, నేను నీతోనే మనవి చేయుచున్నాను ఉదయమున నా ప్రార్థన నిన్ను ఎదుర్కొనును' (కీర్తన 88:13). 'ఉదయమున నీ కృపతో మమ్మును తృప్తిపరచుము. అప్పుడు మేము మా దినములన్నియు ఉత్సహించి సంతోషించెదము' (కీర్తన 90:14). ఉదయపు ప్రార్థన ఎంతో శ్రేష్టమైనదని మనకు తెలుసు. మన దైనందిక పనులకు వెళ్లేముందు ప్రభువు సన్నిధిలో గడపడం మంచిది. దినమంతా మనకు ఏం సంభవిస్తుందో తెలియదు. ఎలాంటి శోధనల గుండా మనం వెళ్తామో తెలియదు. దేనినైనా ఎదుర్కొనే సామర్థ్యం అయితే మనకు లేదు. మనం నిస్సహాయులమే. ఈ భావన ఎవరికైతే అధికంగా ఉంటుందో తప్పనిసరిగా దేవుడితో గడుపుతారు. ఆధునికయుగంలో టెక్నాలజీ చాలా వేగంగా వృద్ధిచెందుతుంది. ప్రత్యేకించి సెల్‌ఫోన్లు మనచేతుల్లోకి వచ్చాక మన జీవనవిధానమే మారిపోయింది. పిల్లలు, యువత చాలా ప్రమాదకరమైన స్థితిలో జీవిస్తున్నారు. వారిచుట్టూ ఆకర్షించే టెక్నాలజీ, మత్తుపదార్థాల ప్రభావం, పాశ్చాత్యసంస్కృతి వారిని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. వారి గురించి మనం నిత్యం కన్నీటితో ప్రార్థించాల్సి ఉంది. అందుకే యిర్మీయా మనల్ని హెచ్చరిస్తున్నారు. 'నీవు లేచి రేయి మొదటి జామున మొఱ్ఱపెట్టుము. నీళ్ల కుమ్మరించునట్లు ప్రభువు సన్నిధిని నీ హృదయమును కుమ్మరించుము. నీ పసిపిల్లల ప్రాణముకొరకు నీ చేతులను ఆయన తట్టు ఎత్తుము. ప్రతి వీధిమొగను ఆకలిగొని వారు మూర్ఛిల్లుచున్నారు' (విలాప 2:19). పిల్లలు కావాలని వేడుకుంటాం. కానీ పిల్లల్ని ఏవిధంగా పెంచాలో తగిన జ్ఞానం దయచేయుమని కొందరే ప్రార్థిస్తారు. మన కుటుంబం దైవికంగా నిలబడాలన్నా, మన పిల్లలు దేవుడి కోసం నమ్మకంగా జీవించాలన్నా జ్ఞానం అవసరం. ఆ జ్ఞానం దేవుడు మనకు అనుగ్రహించాలని వేడుకోవాలి. నైట్‌డ్యూటీ చేసేవారు ఉదయానే నిద్రలేచి ప్రార్థించడం కష్టమే. అయితే ప్రార్థన అనేది తప్పనిసరిగా చేసుకోవాలి. ప్రార్థన ఒక్కటే మనల్ని దేవుడికి దగ్గరగా చేరుస్తుంది. ఈ ఆయుధానికి మించిన ఆయుధం మరొకటి లేదు. కాబట్టి సమయం దొరికిన కొద్ది ప్రార్థనకు అధిక ప్రాధాన్యతనిస్తూ ముందుకుసాగిపోదాం.



-పి.వాణిపుష్ప

# తులసితో అందం, ఆరోగ్యం



తులసి ఆకుల వల్ల కలిగే ప్రయోజనాల గురించి మనం వింటూనే ఉంటాం.. అటు అందానికి, ఇటు ఆరోగ్యానికి ఈ ఆకులు ఎంతగానో ఉపయోగపడతాయి. ఈ క్రమంలో ప్రత్యేకించి జుట్టు, దంత సంరక్షణకు వీటిని ఎలా వాడాలో చూద్దాం..

**దంత సంరక్షణకు..** ఎండిన తులసి ఆకులను పొడి చేసి గాలి చొరబడని డబ్బాలో పెట్టుకోవాలి. రోజూ రాత్రి పడుకునే ముందు ఈ పొడిని నీళ్లతో కలిపి పళ్లపై పది నిమిషాలు రుద్దాలి. క్రమం తప్పకుండా ఇలా చేయడం దంత సంరక్షణకు సహకరిస్తుంది.



**కేశాల ఆరోగ్యానికి...** తులసి చర్మం, దంతాలకే కాదు. కేశ సౌందర్యానికి, ఆరోగ్యానికి కూడా ఉపయోగకరమే. తలలో చుండ్రు, దురద, చిన్న చిన్న దురుపులు రావడం వంటి సమస్యలతో కొంతమంది బాధపడుతుంటారు. ఇటువంటి వారికి తులసి నూనె చక్కడి పరిష్కార మార్గం. దీనికోసం తులసి ఆకులను పొడి చేసి (సుమారు పది స్పూన్ల పొడి), ఆ పొడిని ఒక డబ్బా కొబ్బరి నూనెతో కలిపి వేడి చేయాలి. నూనె వేడెక్కడం మొదలయ్యాక అందులో కొన్ని మెంతులు వేయాలి. మెం తులు నూనెలో ఉడికిన తరు వాత స్టవ్ ఆపేసి నూనెను చల్లార్చాలి. పొడిగా ఉన్న సీసాలో ఈ నూనెను భద్ర పరచుకొని వారానికి రెండుసార్లు దీంతో మర్దనా చేసుకొని గంట తరువాత తలస్నానం చేస్తే సమస్య సులభంగా పరిష్కారమవుతుంది. మెంతులు, తులసి కలిసి ఉండడం వల్ల శిరోజాలు ఆరోగ్యవంతంగా కూడా తయారవుతాయి.

**వీటికి సైతం...**
- రోజూ కొన్ని తులసి ఆకులను నమలడం వల్ల జలుబు వంటి సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు.
- తులసి ఆకులు, గుడ్డు తెల్లసొన కలిపి పేస్ట్‌లా తయారుచేసి 20 నిమిషాలు ముఖానికి పట్టించి కడిగేయాలి. వారానికి ఒకసారి ఇలా చేస్తే చర్మం బిగుతుగా మారి ముఖం కాంతిని సంతరించుకుంటుంది.
- తులసి రసాన్ని తాగడం వల్ల చర్మానికి, శిరోజాలకు, పళ్లకు చాలా మంచిది. అలాగే శరీరంలో వ్యాధినిరోధక శక్తి కూడా పెరుగుతుంది. ❑




# తొలిటెస్టులో ఇన్నింగ్స్ తేడాతో భారత్ ఘనవిజయం

**నాగ్‌పూర్:** బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో భాగంగా నాగ్‌పూర్ వేదికగా జరిగిన తొలిటెస్టులోభారత్ జట్టు ఇన్నింగ్స్ తేడాతో శనివారం ఘనవిజయం సాధించింది. కేవలం మూడు రోజుల్లోనే ముగిసిన ఈ టెస్టులో ఆల్‌రౌండర్‌ప్రదర్శన చూపించిన టీమిండియా ఇన్నింగ్స్ 132 పరుగుల తేడాతో విజయం సాధించింది. దాంతోనాలుగు టెస్టుల సిరీస్‌లో 1:0తో భారత్ జట్టు ఆధిక్యంలో నిలవగా రెండో టెస్టు మ్యాచ్ శుక్రవారం నుంచి ఢిల్లీ వేదికగా జరుగుతుంది. అంటే 17వ తేదీ ఢిల్లీలో షురూచేస్తారు. మూడురోజుల క్రితం ప్రారంభం అయిన ఈ టెస్టుమ్యాచ్‌లో టాస్‌గెలిచి మొదట బ్యాటింగ్‌చేసిన ఆస్ట్రేలియా టీమ్ 177 పరుగులకే కుప్పకూలిపోయింది. ఆ జట్టులో లబుషేన్ 49మాత్రమే

### 132 పరుగులతేడాతో ఆసీస్ ఓటమి

చెప్పుకోదగ్గ స్కోరుచేసాడు. భారత బౌలర్లలో జడేజా ఐదు వికెట్లు అశ్విన్ మూడు వికెట్లు తీసారు. అనంతరం మొదటి ఇన్నింగ్స్ ఆడిన టీమిండియా శుక్రవారం చివరిసెషన్‌లో 400 పరుగులకు ఆలౌట్ అయింది. దాంతో 223 పరుగుల తొలిఇన్నింగ్స్ ఆధిక్యం టీమిండియా లభించింది. ఇక శనివారం రెండోసెషన్‌లో 223 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్ ఆడిన ఆస్ట్రేలియా టీమ్ వరుసగా వికెట్లు నష్టపోయి 91 పరుగులకే ఆలౌట్ అయింది. భారత స్పిన్నర్లు రవిచంద్రన్ అశ్విన్ 5/37, రవీంద్రజడేజా 2/34 దెబ్బకి రెండో ఓవర్‌నుంచే వరుసగా వికెట్లు కోల్పోయింది. ఆసీస్ జట్టు కనీస పోటీని కూడా ఇవ్వలేకపోయింది. ఓపెనర్లు ఉస్మాన్ ఖవాజా ఐదు, డేవిడ్ వార్నర్ పదవి, మార్కస్ లబుషేన్ 17, మాట్ రెన్షా రెండు, పీటర్ హ్యాండ్స్‌కబ్ ఆరు, అలెక్స్ క్యారీ పది, పాట్‌కమిన్స్ ఒకటి, టాడ్‌మర్ఫీ రెండు చొప్పున పరుగులుచేసి వరుసగా పెవిలియన్‌కు క్యూకట్టారు. 2008లో చివరిగా నాగ్‌పూర్‌లో టెస్టు మ్యాచ్ ఆడినాస్ట్రేలియా అప్పట్లో 172 పరుగులతేడాతో భారత్‌చేతిలో ఓటమి పాలయింది. మళ్లీ 15 ఏళ్ల తర్వాత అక్కడ ఆడినా కంగారూల్లో ఏమాత్రం మార్పురాలేదు. ఈ సారి ఏకంగా ఇన్నింగ్స్ తేడాతో చిత్తయ్యారు. 2004నుంచి భారత గడ్డపై ఆసీస్‌టీమ్ ఒక్కసారి కూడా టెస్టు సిరీస్ గెలవలేదు.

## పెర్ఫార్మెన్స్‌కంటే ఫేవరిజంతోనే రాహుల్ ఎంపిక

### టీమిండియా మేనేజ్‌మెంట్‌ను తప్పుపట్టిన వెంకటేశ్‌ప్రసాద్

**ముంబయి:** భారత సీనియర్ ఓపెనర్ కెఎల్‌రాహుల్‌ని తొలిటెస్టులో ఆడించడంపై వివాదం రాజుకుంది. ఆసీస్‌తో జరిగిన ఈమ్యాచ్ శనివారంముగిసింది. ఓపెనర్‌గా రాహుల్ ఆడినా 71 బంతులు ఎదుర్కొన్న రాహుల్ ఒక బౌండరీకొట్టి 20 పరుగులకే కొత్తబౌలర్ మర్ఫీకి సింపుల్ క్యాచ్ ఇచ్చి ఔట్ అయ్యాడు. భారత మాజీ క్రికెటర్ వెంకటేశ్‌ప్రసాద్ సోషల్‌మీడియాలో రాహుల్ ఎంపికపై వరుట్వీట్లు కుమ్మరించారు. రాహుల్ కొంతకాలంగా ఫామ్‌లో లేడని, టెస్టుల్లో ఘోరంగా విఫలం అవుతున్నాడని, బంగ్లాదేశ్‌తో గత ఏడాది చివరిలో జరిగిన టెస్టుసిరీస్‌లో రాహుల్‌చేసిన పరుగులు వరుసగా 22,23,10,2 మాత్రమేనని నాగ్‌పూర్‌టెస్టులో స్కోరుకూడా 20 మాత్రమేనన్నారు. ఫామ్‌లో లేని రాహుల్‌కి వరుస అవకాశాలు ఎలా ఇచ్చారని ప్రశ్నించిన వెంకటేశ్‌ప్రసాద్ ఆటతీరుకాకుండా కేవలం దురభిమానంతోనే జట్టులోకి తీసుకున్నారని ఏకిపారేసాడు. రాహుల్ ఆటతీరుపై తనకు నమ్మకంఉందని, అయితేనానాటికీ తీసికట్టుగా మారిందని, ఎనిమిదేళ్లనుంచి టీమ్‌లో ఉంటూ 46 టెస్టులు ఆడిన రాహుల్ సగటు కేవలం34 మాత్రమేనన్నాడు. ఆతడికివచ్చిన చాన్స్‌లు ఎవ్వరికీ లేవని, చాలామంది యువకులు ఫామ్‌లో ఉండికూడా ఛాన్స్‌లకోసం చూస్తున్నారని, శుభ్‌మన్‌గిల్ భీకరఫామ్‌లో ఉన్నాడని, సర్ఫరాజ్‌ఖాన్ ఫస్ట్‌క్లాస్‌క్రికెట్‌లో సెంచరీలుచేస్తున్నాడని రాహుల్‌కంటే వీరు అన్నివిధాలా అర్హులని వెంకటేశ్‌ప్రసాద్ చెప్పాడు.

## స్టీవ్‌స్మిత్‌పై నోరుపారేసుకున్న రోహిత్





**నాగ్‌పూర్:** ఆస్ట్రేలియా భారత్‌జట్లమధ్య జరిగినమొదటి టెస్టు సిరీస్‌లో కెప్టెన్ రోహిత్‌శర్మ మైదానంలోనే నోరుజారాడు. ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ స్టీవ్‌స్మిట్‌ని ఉద్దేశిస్తూ పాగల్ అంటూ తిట్టడం స్టంప్ మైక్‌లో రికార్డయింది. దాంతో రోహిత్‌ముందు ఉన్న రవీంద్రజడేజా నవ్వేస్తూకనిపించాడు. మ్యాచ్‌లో రెండోరోజు ఈసంఘటన జరిగింది. శనివారం వెలుగులోకి వచ్చింది. మ్యాచ్‌లో రెండోరోజు సెంచరీ నమోదుచేసిన రోహిత్‌శర్మ ఎక్కువసేపు క్రీజులో నిలిచాడు. దాంతో హిట్‌మ్యాన్ ఏకాగ్రతని దెబ్బతీసేందుకు స్టీవ్‌స్మిత్ ఉద్దేశ్యపూర్వకంగానే రోహిత్‌పైకి బంతిని త్రోచేసినట్లు కనిపించింది. చివరిక్షణంలో బంతి తనపైకి రావడాన్ని చూసిన రోహిత్‌శర్మ వేగంగా పక్కకి తప్పుకున్నాడు. అనంతరం జడేజాతో మాట్లాడుతూ ఏపాగల్‌హైథోడా అంటూ విసురుగా చెపుతూ కనిపించాడు. మ్యాచ్‌లోజడేజాకూడా 84 పరుగులుచేసాడు. స్టీవ్‌స్మిత్‌పై భారత క్రికెటర్లు కసురుకోవడం ఇదేమీ తొలిసారి కాదు. కోహ్లీ ఇప్పటికే మూడునాలుగు సందర్భాల్లో స్మిత్‌తో వాగ్వాదానికి దిగాడు. నాగ్‌పూర్ టెస్టులోనే రవీంద్రజడేజా బౌలింగ్ ఇబ్బందిపడిన స్టీవ్‌స్మిత్ పొగుడుతూనే సైగలుచేస్తూ వెటకారం చేసాడు. దాంతో జడేజా ఒస్టన్నింగ్ డెలివరీతో ఆతడిని క్లీన్‌బౌల్డ్‌చేసాడు. క్రీజులో భిన్నమైన పద్ధతితీసుకునే స్మిత్ బంతిని డిఫెన్స్ చేసిన తర్వాత బౌలర్‌ను చూస్తూవెటకారంగా బ్యాట్‌ని వెనక్కితీస్తుంటాడు.

## రోహిత్ మా ఓటమిని శాసించాడు: ఆసీస్ కెప్టెన్ పాట్ కమిన్స్



**నాగ్‌పూర్:** భారత స్పిన్నర్ల అద్భుత బౌలింగ్, రోహిత్‌శర్మ అసాధారణ ఇన్నింగ్స్ తమ ఓటమిని శాసించిందని ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్‌కమిన్స్ అన్నాడు. బ్యాటింగ్‌కు ప్రతికూలమైన వికెట్‌పై రోహిత్‌శర్మ అద్భుత సెంచరీతో తమను ఒత్తిడిలోకి నెట్టాడని తెలిపాడు. శనివారంముగిసిన టెస్ట్‌లోమిప్పిగా విఫలం అయిన ఆసీస్ ఇన్నింగ్స్ 132పరుగులతేడాతో భారత్‌చేతిలో చిత్తుగా ఓడింది. ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన కమిన్స్ తమ ఓటమికి గల కారణాన్ని వెల్లడించాడు. మొదటి ఇన్నింగ్స్‌లోమరో 100 పరుగులుచేసి ఉంటే ఫలితం మరోలా ఉండేదన్నాడు. ఇక భారత జట్టు అసాధారణ ప్రతిభ చూపించిందని ప్రశంసించాడు. గేమ్‌కొన్నిసార్లు వేగంగా సాగుతుందని, ఆటపోనూ ఆటగాళ్లుకూడా కొనసాగించాలని టర్నింగ్ వికెట్లపై భారత స్పిన్నర్లు ఎప్పుడూ రాణిస్తారనిఅన్నాడు. రోహిత్‌శర్మ తన క్లాస్ బ్యాటింగ్‌తో అదరగొట్టాడని, మ్యాచ్ ఆసాంతం వికెట్‌పై టర్న్ ఉన్నప్పటికీ బ్యాటింగ్‌చేయలేని పరిస్థితులు అయితే లేవని, తొలి ఇన్నింగ్స్‌లో మేం మరో 100 పరుగులుచేసి ఉంటే భారత్‌పై ఒత్తిడి ఉండేదని నిజానికి భారత్‌తో బోణీ అందుకోవడం చాలా కష్టమని పాట్‌కమ్మిన్స్ అన్నాడు.

## చిన్నప్పటినుంచే ఇలాంటిపిచ్‌లపై ఆడిపెరిగా: రోహిత్‌శర్మ



**నాగ్‌పూర్:** టర్నింగ్‌ట్రాక్స్‌పై ఆడటం తనకు అలవాటేనని చిన్నప్పటినుంచి ఇలాంటిపిచ్‌లపై ఆడుతూ పెరిగానని టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ అన్నాడు. ఆసీస్‌తో తొలిటెస్టులో టీమిండియా ఇన్నింగ్స్ 132 పరుగులతేడాతో గెలిచాక మీడియాతోమాట్లాడిన రోహిత్ జట్టుప్రదర్శనపై సంతోషం వ్యక్తంచేసాడు. ఈ మ్యాచ్‌లో సెంచరీచేసిన టీమ్ విజయంలో పాలుపంచుకోవడం ఆనందంగా ఉందన్నాడు. ఈ సెంచరీ తనకు ఎంతోప్రత్యేకమైనదన్నాడు. వరల్డ్‌టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్స్‌టేబుల్‌లో మెరుగ్గా ఉండాలంటే ఈసిరీస్‌లో బోణీ అందుకోవడం చాలా ముఖ్యమని ఈతరహా సిరీస్‌లు ఆడుతున్నప్పుడు ఆరంభం ఎంతముఖ్యమో నాకు తెలుసని వ్యక్తిగతప్రదర్శనతో జట్టు విజయంలో పాలు పంచుకోవడం సంతోషంగా ఉందన్నాడు. ముంబయి తరహా టర్నింగ్‌ట్రాక్స్‌పై ఆడుతూ పెరిగానని, ఈ వికెట్లపై రాణించాలంటే ఫుట్‌వర్క్‌ను ఉపయోగించి బౌలర్లను ఒత్తిడిలోకి నెట్టాలిస ఉంటుందని చెప్పాడు. ఆరంభంలోనే భారత పేసర్లు రెండు వికెట్లు తీయడంతో మంచి కదలికవచ్చిందని, మ్యాచ్ ఆసాంతం ఒత్తిడిలోపడిందని మా క్వాలిటీ స్పిన్నర్లను వారు ఆడలేకపోయారన్నాడు. మాబ్యాటర్లు మంచి రాణింపుతో 400 పరుగులుచేసారని, దాంతో స్పిన్నర్లు మరింత ఉత్సాహంగా బౌలింగ్‌చేసి విజయం తెచ్చారని రోహిత్ చెప్పాడు.

## జడేజాకు మ్యాచ్‌ఫీజులో 25%కోత



**నాగ్‌పూర్:** భారత సీనియర్ ఆల్‌రౌండర్ రవీంద్రజడేజాకు భారీ జరిమానా పడింది. ఆసీస్‌తో నాగ్‌పూర్‌లోజరిగిన తొలిటెస్టుమ్యాచ్‌లో పీల్డ్ అంపైరన అనుమతిలేకుండా జడేజా తన వేలికి క్రీమ్‌రాసుకుని నిబంధనలుబ్రేక్‌చేసినట్లు ఐసిసి ప్రకటించింది.మూడురోజుల్లోనే ముగిసిన ఈ టెస్టులో రవీంద్రజడేజా తొలి ఇన్నింగ్స్ ఐదు వికెట్లు, రెండో ఇన్నింగ్స్‌లో రెండు వికెట్లు తీసాడు. బ్యాటింగ్‌లోరనూ 185 బంతుల్లో తొమ్మిది ఫోర్లసాయంతో 70 పరుగులుచేసాడు. తొలి రోజు రవీంద్రజడేజా బౌలింగ్‌మధ్యలో ఓసారి తన ఎడమచేతి చూపుడువేలికి క్రీమ్‌రాసుకుంటూ కనిపించాడు. మహ్మద్‌సిరాజ్ తనచేతిపై ఆక్రీమ్‌ను రాసుకుని మైదానంలోకి రాగా జడేజా ఆక్రీమ్‌ని తీసుకుని వేలికి రాసుకుని అనంతరం బౌలింగ్‌చేసాడు. ఆ విడియో వైరల్ కావడంతో రవీంద్రజడేజా బాల్ ట్యాంపరింగ్‌కి పాల్పడ్డారంటూ ఆరోపణలు వచ్చాయి. అయితే అది పెయిన్ రిలీఫ్‌బామ్ అని టీమిండియా మేనేజ్‌మెంట్ స్వయంగా మ్యాచ్ రిఫరీకి వివరణ ఇచ్చింది. దాంతో వివాదంముగిసిందని భావించారు. అయితే ఫైనల్ మ్యాచ్‌ముగిసిన నిమిషాల్లోనే జడేజా మ్యాచ్‌ఫీజులో 25%కోత విధిస్తున్నట్లు ఐసిసిప్రకటించింది.మైదానంలో క్రీమ్‌రాసుకునే ముందు ఫీల్డ్ అంపైర్లనుంచి అనుమతి తీసుకోలేదని, కచ్చితంగా ఐసిసి నియమనిబంధనల్ని ఉల్లంఘించడమేనని ఐసిసి వెల్లడించింది.

## జిడిపిలో అదానీ అప్పు 1.2%నికి సమానం!



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:** అదానీ గ్రూప్ చెల్లించాల్సిన మొత్తం అప్పులు రూ.3.39 లక్షల కోట్లని నిక్కీ ఆసియా తెలిపింది. ఈ మొత్తం భారత ఆర్థిక వ్యవస్థలో కనీసం ఒకటి సమానమని పేర్కొంది. అదానీ గ్రూప్‌ల్లో ఏసిసి, అంబుజా సిమెంట్స్, న్యూఢిల్లీ టెలివిజన్‌తో సహా అదానీ 10 లిస్టెడ్ గ్రూప్ కంపెనీలున్నాయి. వీటన్నింటికి రూ.3.39 లక్షల కోట్ల అప్పు ఉన్నట్లు వివరించింది. 10 గ్రూప్ కంపెనీలు మొత్తం ఆస్తులలో 4.8 లక్షల కోట్ల రూపాయల కంటే ఎక్కువ ఆస్తులను కలిగి ఉన్నాయిన తెలిపింది. అయితే పెట్టుబడిదారులు బయటి అప్పుల గురించి ఆందో ళన చెందుతున్నారని గుర్తు చేసింది. అదానీ గ్రూప్‌లో ప్రైవేట్‌గా ఆధీనంలో ఉన్న అనేక కంపెనీలు ఉన్నాయి. అంటే దాని మొత్తం రుణభారం ఎక్కు వగా ఉండవచ్చని విశ్లేషించింది. అక్టోబరు చివరి నాటికి భారతదేశ జిడిపి రూ.273 లక్షల కోట్లుగా ఉందని అంతర్జాతీయ ద్రవ్యనిధి ప్రకటించింది. దీని ఆధారంగా అదానీగ్రూప్ భారత జిడిపిలో 1.2శాతం రుణం తీసుకున్నట్లు నిక్కీ ఆసియా తన నివేదికలో పేర్కొంది. హిండెన్‌బర్గ్ రీసెర్చ్ నివేదిక తర్వాత అదానీ స్టాక్‌ల్లో తీవ్ర ఒత్తిడి నెలకొంది. అదానీ గ్రూప్‌లోని ఏడు లిస్టెడ్ అదానీ గ్రూప్ కంపెనీలు తమ మార్కెట్ కేపిటలైజేషన్‌లో సగానికిపైగా నష్టపోయాయి. అదానీ తీసుకొచ్చిన రూ.20వేల కోట్ల ఫాలో ఆన్ పబ్లిక్ ఆఫర్‌ను కూడా ఉపసంహరించుకుంది. అయితే హిండెన్‌బెర్గ్ ఆరోపణలను అదానీ గ్రూప్ తోసిపుచ్చింది. ఈ సమయంలో అదానీ కంపెనీల్లో పెట్టుబడి పెట్టిన కంపెనీలు, అప్పులు ఇచ్చిన బ్యాంకులు ఒత్తిడులను ఎదుర్కొన్నాయి. ముఖ్యంగా ఎల్‌ఐసి స్టాక్ తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంది. ఆ తర్వాత ఎస్‌బిఐ, పంజాబ్ నేషనల్ బ్యాంకు, బ్యాంకు ఆఫ్ బరోడా స్టాక్ ఒత్తిడులను ఎదుర్కొన్నాయి. దీనిపై ఆర్‌బిఐ స్పందిస్తూ బ్యాంకింగ్ రంగం నిలకడగా ఉందని పేర్కొంది. ఇటీవల సిఎల్‌ఎస్‌ఏ నివేదిక ప్రకారం, భారతీయ బ్యాంకులు అదానీ గ్రూప్‌కు దాదాపు 80వేల కోట్ల రూపాయల రుణాన్ని ఇచ్చాయి. అదానీ గ్రూప్‌కు చెందిన 10 కంపెనీల సంయుక్త ఈక్విటీ నిష్పత్తి కేవలం 25శాతంగా ఉందని నిక్కీ ఆసియా పేర్కొంది. ప్రత్యేకించి అదానీ గ్రీన్ ఎనర్జీ ఈక్విటీ నిష్పత్తి కేవలం రెండు శాతం ఉందని నివేదించింది. ఈక్విటీ నిష్పత్తి ఒక కంపెనీ ఎంత రుణంపై ఆధారపడి ఉందో చూపిస్తుంది.

## దిగివస్తున్న పసిడి ధరలు



**ముంబై, ఫిబ్రవరి 11:** అంతర్జాతీయంగా ప్రతికూల పరిస్థితుల నేపథ్యంలో బంగారం, వెండి ధరలలో రోజురోజుకూ మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఈ యేడాది ప్రారంభం నుంచి విపరీతంగా పెరిగిన బంగారం ధరలతో ఇన్వెస్టర్లు బంగారం కొనుగోలుకు, మార్కెట్‌పై దృష్టిసారించారు. ఇక ఇదే సమయంలో బంగారం ధరలు తగ్గుతాయని సామాన్యులు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు. కాస్త బంగారం ధరలు తగ్గినా బిగ్ రిలీఫ్‌గా ఫీలవుతున్న సామాన్య, మధ్యతరగతి ప్రజలు తాజాగా మరోమారు బంగారం ధరలు తగ్గడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా మహిళలు హ్యాపీగా ఫీల్ అవుతున్నారు. శనివారం హైదరాబాద్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరలు రూ.52,400లుగా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 57,160 రూపాయలుగా ట్రేడవుతోంది. విజయవాడలో ప్రస్తుతం 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.57,160గా ఉండగా, 22 క్యారెట్ల ధర రూ.52,400లుగా ఉంది. అంతేకాకుండా విశాఖపట్నంలో 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర రూ.57,160గా ఉండగా, 22 క్యారెట్లు రూ.52,400లుగా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.57,310గా ఉండగా, 22 క్యారెట్ల ధర రూ.52,450గా ఉంది. ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.52,400లుగా ఉండగా, 24 క్యారెట్లు రూ.57,160గా ఉంది. బెంగళూరులో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.52,450గా ఉండగా, 24 క్యారెట్లు రూ.57,210గా ఉంది. చెన్నైలో 22క్యారెట్లు రూ.53,200లుగా ఉండగా, 24 క్యారెట్లు రూ.58,040గా ఉంది. బంగారం ధరలు తగ్గుదల సామాన్య, మధ్యతరగతి ప్రజలకు కాస్త ఊరటనిస్తుంది. గత కొంత కాలంగా కొనసాగుతున్న ధరల దూకుడు బంగారం ధరలకు రెండేళ్ల గరిష్టానికి తీసుకువెళ్లింది.

# వాణిజ్యం

## తగ్గిన విదేశీ కరెన్సీ నిల్వలు

**ముంబై, ఫిబ్రవరి 11:** భారత్ విదేశీ మారకద్రవ్య నిల్వలు మూడు వారాల అప్‌ట్రెండ్ తర్వాత మళ్లీ దిగువ ముఖంగా పయనించాయి. ఫిబ్రవరి 3వ తేదీతో ముగిసిన వారంలో విదేశీ నిల్వలు 1.49 బిలియన్ డాలర్ల తగ్గి, 575.267 బిలియన్ డాలర్లకు చేరాయి. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా తాజా గణాంకాలు ఈ విషయాన్ని వెల్లడించాయి. 2021 అక్టోబర్‌లో భారత్ విదేశీ నిల్వలు 645 బిలియన్ డాలర్ల రికార్డుస్థాయికి చేరాయి. అంతర్జా తీయ పరిణామాల నేపథ్యంలో రూపాయి విలువ పడిపోకుండా చూసే క్రమంలో రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా భారీగా డాలర్లు వ్యయం చేయడంతో గరిష్ట స్థాయి నుంచి 100 బిలియన్ డాలర్లకు పైగా పడిపోయాయి. అయితే ఫిబ్రవరి3కు ముందు వారానికి ముందు 21 రోజుల్లో పురోగతి బాటన పయనించాయి. విభాగాల వారీగా చూస్తే డాలర్ల రూపంలో పేర్కొనే విదేశీ కరెన్సీ అసెట్స్ ఫిబ్రవరి 3వ తేదీతో ముగిసిన వారంలో 1.3 బిలియన్ డాలర్లు తగ్గి, 508 బిలియన్ డాలర్లకు చేరాయి. పసిడి నిల్వలు 246 మిలియన్ డాలర్లు తగ్గి 43.781 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ వద్ద స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ 66 మిలియన్ డాలర్లు పెరిగి, 18.544 బిలియన్ డాలర్లకు చేరింది.ఐఎంఎఫ్ వద్ద భారత్ రిజర్వ్డు పరిస్థితి 9 మిలియన్ డాలర్లు పెరిగి, 5.247 బిలియన్ డాలర్లకు చేరింది.

## టారిఫ్‌లపై టెల్కోలతో ట్రాయ్ సంప్రదింపులు..




**ముంబై, ఫిబ్రవరి 11:** టారిఫ్‌లు పెంచేందుకు సిద్ధమవుతున్నట్లు వెల్లడించింది. ఒక్కసారిగా పెద్దఎత్తున రేట్లు పెంచితే వినియోగదారులు దూరమవుతారని, దశలవారీగా అమలు చేస్తే కస్టమర్లు కుదురుకుంటారనే ప్లాన్‌లో టెల్కోలు ఉన్నట్లు అభిప్రాయపడింది. అయితే ట్రాయ్ చేసిన ఈప్రతిపాదన పట్ల టెలికం కంపెనీలు విముఖత చూపిస్తున్నట్లు తెలిపింది. ఒక్కో వినియోగదారుడి నుంచి సమకూరుతున్న సరాసరి ఆదాయం పెంచుకోవాలని ప్రయత్నిస్తున్న తమ లక్ష్యాలు నెలవేరవని వాదిస్తున్నట్లు తెలిపింది. ఇన్ కమింగ్ లేదా అవుట్ గోయింగ్ ఏదైనా సర్వే నెట్‌వర్క్ వినియోగం తప్పనిసరి కాబట్టి, తక్కువ ధర ప్లాన్‌లు తీసుకొస్తే తమ వనరుల వినియోగం భారీగా పెరుగుతుందని ఓ కంపెనీ ప్రతినిధి చెప్పినట్లు కూడా వెల్లడించింది. దీనిపై నియంత్రణ మండలి అధికారికంగా ప్రతిపాదించలేదు కానీ ఆఫ్‌లైన్ సంప్రదింపులు ఇప్పటికే ప్రారంభమైనట్లు తెలుస్తోంది. ఒకవేళ ట్రాయ్ నిర్ణయం అమల్లోకి వస్తే, సామాన్యులపై రీఛార్జి భారత తగ్గుతుందనడంలో సందేహం లేదు.

మొబైల్ రీఛార్జి టారిఫ్‌లు సామాన్యుడికి మోయలేని భారంగా తయారవుతున్నాయి. ఇన్ కమింగ్ సేవలను పొందాలన్నా సుమారు రూ.100 వదిలించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. గతంలో పూర్తి ఉచితంగా పొందిన ఈ సేవలకు, ఇప్పుడు మాత్రం పెద్ద మొత్తంలో వెచ్చించాల్సి రావడం పట్ల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని గమనించిన టెలికం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) ఉపశమన చర్యలు ప్రారంభించిందని తెలిసింది. పేద మధ్యతరగతి వర్గాలు భరించలేని స్థాయికి మొబైల్ రీఛార్జి ధరలు పెరుగుతున్నాయని సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. సామాన్యులపై భారాన్ని తగ్గించే ఉద్దేశంతో ప్రత్యేకంగా ఇన్‌కమింగ్, ఎస్ఎంఎస్ సేవల వినియోగానికి తక్కువ ధరలో ప్యాక్‌లు అందించేందుకు ట్రాయ్ ప్రయత్నిస్తోంది. ప్రస్తుతం కనెక్టివిటీ అనేది ప్రతి ఒక్కరి జీవితాల్లో అతి ముఖ్యమైన భాగం కాగా, ధరల పెరుగుదల వల్ల ఉన్నత వర్గాలు మినహా ఇతరులకు ఈ సౌకర్యం అందుబాటులో ఉండడం లేదని ఆ సంస్థ భావిస్తోంది. ప్రస్తుతం మార్కెట్ పరిస్థితిని గమనిస్తే, ఎఆర్‌పియుని పెంచుకునే పనిలో టెల్కోలు ఉన్నాయి. ఎయిర్‌టెల్ ప్రాథమిక బేస్ ప్లాన్ గతంలో రూ.99 నుంచి మొదలయ్యేది కానీ ఇప్పుడు రూ.155కి పెంచినట్లు నివేదిక పేర్కొంది. కొన్ని సర్కిల్లలో ఈ ధరలు అమలు చేయగా, త్వరలోనే మిగిలిన వాటిలోనూ

## ఎయిర్ ఏసియాకు రూ.20 లక్షల ఫైన్!

**ముంబై, ఫిబ్రవరి 11:** ఎయిర్‌ఏసియా విమాన సంస్థకు భారత విమానయాన నియంత్రణ సంస్థ డిజిసిఎ రూ.20 లక్షల జరిమానా విధించింది. అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ నిబంధనల ప్రకారం విమానాన్ని నడిపే పైలట్‌కు సామర్థ్య పరీక్షలు నిర్వహించేటప్పుడు కొన్ని కచ్చితమైన చర్యలు పాటించాలి. వాటిని పాటించడంలో వైఫల్యం చెందినందుకు గానూ ఎయిర్ ఏసియా యాజమాన్యానికి డిజిసిఎ ఈ ఫైన్ విధించింది. డిజిసిఎ నిబంధనల మేరకు విధులు నిర్వహించడంలో అలసత్వం ప్రదర్శించిన ఎయిర్‌లైన్స్ ట్రైనింగ్ విభాగ అధిపతిని మూడునెలల పాటు తొలగించింది. అలాగే ఎనిమిది మంది సూపర్వైజర్లకు ఒక్కొక్కరికి రూ.3లక్షల చొప్పున జరిమానా విధించింది. ఈ మేరకు డిజిసిఎ సంబంధిత ఎయిర్‌ఏసియా మేనేజర్‌కు, శిక్షణ విభాగం అధిపతికి, పర్యవేక్షకులకు షోకాజ్ నోటీసులు జారీచేసింది. నిబంధనలు పాటించడంలో అలసత్వం ప్రదర్శించడంపై ఎందుకు చర్యలు తీసుకోకూడదో సంజాయిషి ఇవ్వాలని ఆదేశించింది. వారి నుంచి వివరణలు వచ్చిన అనంతరం వాటిని పరిశీలించి చర్యలు తీసుకుంటామని పేర్కొంది.

## కోటక్ మహీంద్రా బ్యాంకు చేతికి సొనాటా

**ముంబై, ఫిబ్రవరి 11:** సూక్ష్మ రుణాల సంస్థ సొనాటా ఫైనాన్స్‌ను రూ.537 కోట్లకు కొనుగోలు చేసినట్లు కోటక్ మహీంద్రా బ్యాంకు వెల్లడించింది. ఇది పూర్తి నగదు రూపంలోనే జరిగిందని సంస్థ వివరించింది. 2017లో బిఎస్ఎస్ మైక్రోఫైనాన్స్‌ను దక్కించుకున్న తర్వాత ఈ తరహా డీల్స్‌లో కోటక్ మహీంద్రా బ్యాంకుకి ఇదిరెండవది. దీనితో 9లక్షల మంది పైచిలుకు మహిళా కస్టమర్లు, 10రాష్ట్రాల్లో 502 శాఖలు లభిస్తాయని సంస్థ తెలిపింది. రెండు దశాబ్దాల క్రితం ఏర్పాటైన సొనాటా, నాన్‌బ్యాంకుఫైనాన్స్ కంపెనీ మైక్రోఫైనాన్స్(ఎన్‌బిఎఫ్‌సి ఎంఎఫ్‌ఐ)గా కార్యకలాపాలు సాగిస్తోంది. 2022 డిసెంబర్31 నాటికి సంస్థనిర్వహణలో రూ.1,903కోట్ల ఆస్తులున్నాయి.

## దూసుకెళ్లిన బి హెచ్ఇఎల్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:** ప్రస్తుత ఆర్థికసంవత్సరం మూడో త్రైమాసికంలో ప్రభుత్వ రంగ ఇంజినీరింగ్ దిగ్గజం బిహెచ్ఇఎల్ పటిష్ట ఫలితాలు సాధించింది. కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన అక్టోబర్-డిసెంబర్ మూడవ త్రైమాసికంలో నికర లాభం 56శాతానికిపైగా జంప్ చేసి రూ.42 కోట్లను అధిగమించింది. గతేడాది ఇదేకాలంలో రూ.27 కోట్లు మాత్రమే ఆర్జించింది. మొత్తం ఆదాయం మాత్రం రూ.5,220 కోట్ల నుంచి రూ.5,354 కోట్లకు స్వల్పంగా బలపడింది. పన్నుకు ముందు లాభం 60శాతం పెరిగి రూ.53 కోట్లకు చేరింది. విద్యుత్ విభాగం నుంచి ఆదాయం 7శాతం పెరిగి రూ.3,992 కోట్లను దాటింది. ఇండస్ట్రీ విభాగం టర్నోవర్ 21శాతం క్షీణించి 947 కోట్ల రూపాయలకు పరిమితమైంది. కంపెనీలో ప్రభుత్వానికి 63.17శాతం వాటా ఉంది.

## ఫ్లిప్‌కార్ట్, అమెజాన్‌లకు డిసిజిఐ షాక్!

**ముంబై, ఫిబ్రవరి 11:** డ్రగ్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియా (డిసిజిఐ) దేశవ్యాప్తంగా పని చేస్తున్న 20 ఈ-ఫార్మాకంపెనీలకు నోటీసు జారీచేసింది. డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ యాక్ట్, 1940ని ఉల్లంఘించినందుకు భారత ఔషధ నియంత్రణ సంస్థ ఈ కంపెనీలకు నోటీసులు జారీచేసింది. గత కొన్నేళ్లుగా ఆన్‌లైన్‌లో మందుల అమ్మకాలను కోర్టు చాలాసార్లు నిషేధించిందని డిసిజిఐ నోటీసులో పేర్కొంది. ఈ ఉల్లంఘనకు సంబంధించి వారిపై ఎందుకు చర్యలు తీసుకోకూడదని డిసిజిఐ తన నోటీసులో కోరింది. ఫార్మాకంపెనీలతో పాటు టాటా1ఎంజీ, ఫ్లిప్‌కార్ట్ హెల్త్ ప్లస్, అమెజాన్ వంటి 20 కంపెనీలకు డిసిజిఐ షోకాజ్ నోటీసులు జారీచేయడం విశేషం. ప్రస్తుతం ఈ నోటీసుపై ఏ కంపెనీ అధికారిక ప్రకటన చేయలేదు. చెల్లుబాటు అయ్యే డిసిజిఐ లైసెన్స్‌లేకుండా ఆన్‌లైన్‌లో మందులను విక్రయించడందాని నాణ్యతపై చాలా చెడు ప్రభావం చూపుతుందని డిజిసిఐ తన నోటీసులో పేర్కొంది. ఇలాంటిపరిస్థితుల్లో ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని డిసిజిఐ ఈ చర్య తీసుకున్నట్లు వివరించింది. ఆన్‌లైన్‌లో టాటా 1ఎంజి, ఫ్లిప్‌కార్ట్ హెల్త్‌ప్లస్, అమెజాన్ వంటి ఇ-కామర్స్ సంస్థలు ఔషధాలు విక్రయిస్తున్నాయి. కంపెనీలకు ఇచ్చిన నోటీసుల్లో రెండు రోజుల్లో సమాధానం చెప్పాలని డ్రగ్ కంట్రోలర్ తన నోటీసులో పేర్కొంది. ఈ సమయంలో డిజిసిఐకి ఇచ్చిన నోటీసులపై కంపెనీలు స్పందించకపోతే డిసిజిఐ చట్ట ప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉంది. కొద్ది రోజుల క్రితం డిసిజిఐ చెల్లుబాటు అయ్యే లైసెన్స్ లేకుండా మూడు ఇ-ఫార్మసీలు మందులను విక్రయిస్తున్నట్లు ఢిల్లీ హైకోర్టు గుర్తించింది. ఈ విషయంలో చర్య తీసుకోవాలని డ్రగ్ కంట్రోలర్‌ను ఆదేశించింది. దీంతో ఔషధాలు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విక్రయించే కంపెనీలు, సంస్థలపై డిసిజిఐ దృష్టిసారించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.